


'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 16

సంచిక: 184

ఆదివారం


24-9-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ప్రోస్టేట్ సమస్యల నివారణకు కొన్ని సూచనలు...

-11లో



గుండె రక్షణ కోసం...

-11లో

Arete
HOSPITALS

Mindful, beyond medicine.

Thoughtfully designed, with you in mind.

A typical trip to the hospital is full of hassles. That's why Arete Hospitals has designed every aspect of its facility with the patient journey in mind. We have RFID enabled check-ins, decentralised billing systems and pharmacies on each floor. We even have diagnostic facilities and consultation chambers within close access to each other. This makes your visits to Arete Hospitals convenient and less time-consuming.

We give our doctors the best, so that they can give you their best.

At Arete Hospitals, the finest minds leverage the latest technological advancements in medicine to give you the best possible treatment. What this means for the best doctors in the city, and for you, is specialised treatments, better infection control and quicker recovery periods.

Getting admitted can be heavy on you. That's why our patient rooms are full of light.

Studies have shown that an airy environment with natural light can elevate the state-of-mind and accelerate the rate of recovery. At Arete Hospitals we know the key to getting better is to feel better. That's why all our patient rooms come with a view.

State-of-the-art ICU with a special focus on state-of-the-mind.

The most underrated treatment to aid recovery is a good state-of-mind. That's why our ICUs have a calming ambience with natural light and provision for your loved ones to stay by your side. Needless to say, our healthcare professionals and infrastructure is beyond the best. However, in addition to curing you we will always pay special attention to caring for you.

Your recovery at Arete Hospitals will be sweet and savoury.

Good nutrition is critical to a healthy recovery. Who said it can't be delicious? That's why at Arete Hospitals, you can indulge in a fine dining experience, in the comfort of your hospital bed.

We even have a exclusive preventive care programme at Arete-Hub.

A tranquil haven where one can focus on their overall wellbeing and recovery.



Ultra sophisticated lobby
to keep you relaxed



Spacious 1000+ sq ft fully private ICUs



Aesthetically developed
1000+ sq ft sunlit private rooms

A health emergency is hard enough on you. The healthcare experience shouldn't be.
That's why we're mindful of every single detail, to provide you with the best medical care.

Call 040 69696969 | www.aretehospitals.com

Internal Medicine | Neuro Sciences | Gynaecology and Obstetrics | Orthopaedics | Renal Sciences | Preventive Health
Cardiac Sciences | Oncology | Critical Care | Gastrosciences | Pulmonology & Respiratory Diseases

Opposite Biodiversity Park, Gachibowli, Hyderabad


'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 184

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


SUNDAY Special ఆదివారం 24-9-2023



ఉవ్వెత్తున ఎగసిన 'ఆసియా' ఉత్సవం

- ఘనంగా ప్రారంభమైన 19వ ఆసియా క్రీడలు
- అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్న వేడుక
- నేటి నుంచి పతకాల వేట షురూ


ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్... డిజిటల్ టార్చ్ రిలే టెక్నాలజీ... టపాకాయలు లేకుండానే అందరి చుట్టూ బాణసంచా పేలినట్లుగా అనుభూతి... ఒక్కటేమిటి, ఇలా ప్రతీది అత్యుత్తమ స్థాయి సాంకేతిక నైపుణ్యంతో కూడిన ప్రదర్శన... గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో హాంగ్జౌలో ఆసియా క్రీడల ప్రారంభోత్సవం జరిగింది. - 12లో



ప్రజల భాషలో భారత చట్టాలు

చట్టాలు అందరికీ అర్థమయ్యేలా భారతీయ భాషల్లో రచించడానికి నిజాయితీగా కృషి చేస్తున్నట్టు ప్రధాని మోదీ చెప్పారు.

- వివరాలు 6లో



'జమిలి'పై అభిప్రాయాల సేకరణ

'ఒకే దేశం ఒకే ఎన్నికలు' సాధ్యాసాధ్యాలపై భేటీ అయిన కమిటీ.. దీనిపై అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది.

- వివరాలు 6లో



నిజ్జర్ హత్యపై ఆధారాలిచ్చాం

నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల ప్రమేయంపై ఉన్న ఆధారాలను భారత్‌కు చాలారోజుల క్రితమే అందచేసినట్టు ట్రూడో తెలిపారు.

- వివరాలు 6లో



'పీఓకే'ని ఖాళీ చేయండి

ఐరాస వేదికగా మరోసారి పాకిస్తాన్‌కు భారత్ ఘాటైన హెచ్చరికలు చేసింది. 'పీఓకే'ని ఖాళీ చేయాలని గట్టిగా చెప్పింది.

- వివరాలు 6లో

ప్రిలిమ్స్ మళ్లీ రద్దు

గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యం చూపిందన్న హైకోర్టు

- బయోమెట్రిక్ తీసుకోకపోవడం, ఓఎంఆర్ షీట్‌పై ఫొటో లేకపోవడం అక్రమాలకు ఆస్కారమిచ్చేదే..
- వెబ్‌నోట్, కౌంటర్‌లో అభ్యర్థుల సంఖ్య వేర్వేరుగా ఎలా ఉంటుంది?
- ఇది లక్షల మంది భవిష్యత్‌ను నిర్ణయించే పరీక్ష
- అనర్హుల కారణంగా మెరిట్ అభ్యర్థులు మెయిన్స్ అర్హత కోల్పోయే అవకాశం
- అందుకే ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నామన్న న్యాయమూర్తి
- అన్ని జాగ్రత్తలతో మళ్లీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టీకరణ
- దీనిపై వచ్చే వారం అప్పీలు చేస్తామని టీఎస్‌పీఎస్సీ వెల్లడి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దు చేసింది. అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ తీసుకోకపోవడం, ఫొటో లేకుండానే ఓఎంఆర్ షీట్లు ఇవ్వడం సరికాదని స్పష్టం చేసింది. అంతేకాదు పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను వేర్వేరుగా వెల్లడించడం టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందని పేర్కొంది. అభ్యర్థుల సంతకాలు మారినా ఇన్విజిలేటర్లు గమనించకపోవడాన్ని తప్పుబట్టింది. నోటిఫికేషన్‌లో ఇచ్చిన మార్గదర్శకాలను పాటించని కారణంగా ఒక్క మెరిట్ అభ్యర్థి అర్హత కోల్పోయినా న్యాయ సమ్మతం, సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. ఈ మేరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తున్నామని తీర్పు ఇచ్చింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని తిరిగి పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. మరోవైపు హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ తీర్పుపై వచ్చే వారం డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ చేయనున్నట్టు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది.

అక్రమాలకు తావిస్తోందంటూ..: జూన్ 11న జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ మిగతా 2వ పేజీలో ▶

డబ్బూ.. సమయం వృథా



గ్రూప్-1 పరీక్షకు మూడేళ్లుగా ప్రిపేర్ అవుతున్నాను. పుస్తకాలు, గది అద్దె, శిక్షణ కేంద్రాల్లో ఫీజు కలిపి రూ.2లక్షలకుపైగా ఖర్చయింది. ఇప్పటికే ఒకే ప్రిలిమ్స్‌ను రెండు సార్లు రాశాను. మూడోసారి పరీక్షకు సిద్ధమవడమంటే కష్టమే. మళ్లీ డబ్బులు ఖర్చు చేసే పరిస్థితి లేదు. పరీక్షను రెండుసార్లు రద్దు చేయడమంటే.. ప్రభుత్వం ఫెయిలైనట్టే లెక్క.

- బోడ నాగేశ్వరరావు, కొత్తగూడెం, గ్రూప్-1 అభ్యర్థి

గ్రూప్-1 అభ్యర్థుల్లో గుబులు!

- ఇంతకుముందే ఓసారి రద్దయిన ప్రిలిమ్స్... రెండోసారి నిర్వహించిన పరీక్షను రద్దు చేసిన హైకోర్టు
- అభ్యర్థులందరిలో తీవ్ర గందరగోళం

2లో

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: రేవంత్

ప్రభుత్వ అసమర్థతతోనే వాయిదా: కిషన్‌రెడ్డి

పేపర్లు లీక్ చేసి అమ్ముకున్నారు: ఆర్‌ఎస్పీ



కాంగ్రెస్‌లో 'సర్వే'ల పీటముడి!

అభ్యర్థుల ఎంపికకు ప్రాతిపదికపై నేతల మధ్య భిన్నాభిప్రాయాలు

- సర్వేలను మాత్రమే పరిగణనలోకి తీసుకునే అంశంపై స్క్రీనింగ్ కమిటీలో చర్చ
- కొత్త నేతల్లో కొందరి విషయంలోనే కమిటీలో ఏకాభిప్రాయం
- మిగతా చోట్ల పార్టీకి విధేయత ప్రాతిపదికనే టికెట్లు ఇవ్వాలనే వాదన
- సర్వేల డేటాను పునఃపరిశీలించేందుకు రేపు హైదరాబాద్‌కు ఠాక్రే
- ఆలస్యమైనా ఒకేసారి జంబో జాబితా విడుదల చేస్తామంటున్న ఏఐసీసీ వర్గాలు
- పారాచూట్లకు టికెట్ల ప్రతిపాదనపై సీనియర్ ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి
- ఢిల్లీలోనే ప్రదక్షిణలు చేస్తున్న ఆశావహులు.. వేముల వీరేశం చేరిక వాయిదా

సాక్షి, హైదరాబాద్/న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ టికెట్ల ఖరారు ప్రక్రియలో 'సర్వే'ల అంశంతో పీటముడి పడుతోంది. సర్వేల ప్రాతిపదికగానే టికెట్లు కేటాయిస్తామని ఏఐసీసీ, టీపీసీసీ నేతలు ముందునుంచీ చెప్తూనే ఉన్నా.. అలా చేస్తే ఇబ్బందికరమేనన్న వాదన పార్టీ నేతల్లో వినిపిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఢిల్లీలో జరిగిన స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో 60 స్థానాలపై ఏకాభిప్రాయం వచ్చిందని, ఆయా స్థానాల్లో ఒక్కో పేరునే కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ)కి పంపాలని నేతలు నిర్ణయించారు. మరో 30–35 సీట్లపై ఏకాభిప్రాయం రాలేదు. ఈ స్థానాల్లో సర్వేల్లో వెల్లడైన బలాబలాల ప్రకారమే అభ్యర్థులను ఖరారు చేయాలని కొందరు నేతలు ప్రతిపాదించగా.. ఈ ప్రతిపాదన సరికాదని మరికొందరు నేతలు పేర్కొంటున్నట్టు తెలిసింది. కొత్తగా వచ్చిన నాయకులను సర్వేల ఆధారంగా కొన్నిచోట్ల మాత్రమే ఖరారు చేయవచ్చని, మిగతా చోట్ల సర్వేలతోపాటు పార్టీకి విధేయత, ఇతర కోణాలనూ సరిచూసుకుని అభ్యర్థులను ఖరారు చేయాలని కోరినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో సర్వేలను పునఃపరిశీలించడంతోపాటు ఆశావహులతో మాట్లాడి, టికెట్లు ఇవ్వలేని నేతలను బుజ్జగించేందుకు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే ఈనెల 25న సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిసింది. ఆ భేటీ ముగిశాక ఈ నెల మిగతా 5వ పేజీలో ▶

మా కోటా మాకివ్వాల్సిందే

- కాంగ్రెస్ బీసీ నేతల డిమాండ్
- గళాన్ని వినిపించేందుకు నేడు గాంధీభవన్‌లో సమావేశం

5లో

న్యూస్‌రీల్

బెంగళూరు ఎకానమీ చైర్‌కార్ చార్జి రూ.1,600



కాచిగూడ–యశ్వంతపూర్ (బెంగళూరు) వందేభారత్ రైలు టికెట్ చార్జీలను ప్రకటించారు. కాచిగూడ నుంచి యశ్వంతపూర్ స్టేషన్‌కు ఎకానమీ చైర్ కార్‌లో క్యాటరింగ్ రుసుముతో కలిపి రూ.1,600గా నిర్ణయించారు.

- వివరాలు 14లో

బీసీల హక్కుల కోసం ఎందాకైనా..



చట్టసభల్లో బీసీలు, బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు బీసీ కులగణన చేపట్టాలనే డిమాండ్‌తో ఈ నెల 26న బీసీ సంఘాలు నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతు ప్రకటించారు.

- వివరాలు 5లో

మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నా...



తాను మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నానని... ఇటీవల వాటి జోలికి పోలేదని నవదీప్ పోలీసులకు తెలిపాడు. ఏడుగంటల పాటు అధికారులు అతడిని విచారించారు.

- వివరాలు 14లో

ప్రేక్షకుల్లేకుండానే మ్యాచ్



ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 29న పాకిస్తాన్–న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనున్న సన్నాహక మ్యాచ్‌కు ప్రేక్షకులకు అనుమతి లేదు. ఇరు జట్ల క్రీడాకారులతో పాటు బీసీసీఐ/ఐసీసీ అధికారులు తప్ప సాధారణ వీక్షకులకు ప్రవేశం లేదని అధికారులు చెప్పారు.

- వివరాలు 7లో

ఇదండీ సంగతి



ఆయన్నలా వదిలేసి మీరు జాగ్రత్తగా ఢిల్లీలో ఉండటం ఏం బాగోలేదన్సార్!

తెలీదు.. గుర్తులేదు

తొలిరోజు సీఐడీ సూటి ప్రశ్నలు.. సహకరించని చంద్రబాబు

- సమాధానాల దాటవేతకే ప్రాధాన్యం
- రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో బాబును విచారించిన సీఐడీ
- పత్రాల పరిశీలన నెపంతో చంద్రబాబు కాలహరణం... అయినా సంయమనంతో సిట్ బృందం విచారణ
- తొలిరోజు 30 శాతం ప్రశ్నావళే పూర్తి
- నేడూ కొనసాగనున్న విచారణ



రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబును విచారించి తిరిగి వెళ్తున్న సీఐడీ సిబ్బంది

సాక్షి, అమరావతి/రాజమహేంద్రవరం: టీడీపీ ప్రభుత్వంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్‌ఎస్‌డీసీ) కుంభకోణం కేసులో ప్రధాన ముద్దాయి చంద్రబాబును సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తొలిరోజు శనివారం విచారించారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన్ని రెండ్రోజుల సీఐడీ కస్టడీ విచారణకు న్యాయస్థానం అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో దర్యాప్తు అధికారి ధనుంజయ మిగతా 3వ పేజీలో ▶

అంతా కనికట్టు

- మఖలో పుట్టి పుబ్బలో మాయమైన డొల్ల కంపెనీల... కేవలం స్కిల్ స్కాం డబ్బులు తరలించడానికే ఏర్పాటు
- స్కిల్ ఒప్పందం కుదిరిన నాలుగు రోజుల్లోనే రూ.లక్ష మూల ధనంతో పీవీఎస్‌పీ–స్కిలర్ కంపెనీ ఏర్పాటు

10లో

1న పాలమూరు సభకు ప్రధాని మోదీ

ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

- 3న నిజామాబాద్‌లో రోడ్‌షో లేదా సభ
- ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోగానే అమిత్‌షా, నడ్డాల సభలు



సాక్షి, హైదరాబాద్: పాలమూరులో 'ఎన్నికల శంఖారావ సభ'తో రాష్ట్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారానికి ఆ పార్టీ అగ్రనేత, ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 1 మధ్యాహ్నం ఒంటిగంటకు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ ఐటీఐ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగసభతో మోదీ ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలోని అధికార బీఆర్‌ఎస్ పాలన సాగిస్తున్న తీరుపై మొట్ట మొదటిసారిగా మోదీ పూర్తిస్థాయి రాజకీయ ప్రసంగం చేయబోతున్నారని బీజేపీ నేతలు చెబుతున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో కాంగ్రెస్ పార్టీని, ఆ పార్టీ నాయకత్వాన్ని కూడా అదే స్థాయిలో ఎండగడతారని ఆ పార్టీ మిగతా 2వ పేజీలో ▶



ఎన్నికలకు సర్వం సిద్ధం

- షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు: సీఈఓ వికాస్‌రాజ్
- చివరి దశలో ఓటర్ల జాబితా రూపకల్పన... కొత్తగా 15 లక్షల మంది ఓటర్లకు జాబితాలో చోటు
- 3న రాష్ట్రానికి ఈసీఐ ఫుల్‌కమిషన్ రాక
- సీఈఓ కార్యాలయంలో ఎన్నికల కోసం మీడియా సెంటర్ ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు సర్వసన్నద్ధంగా ఉన్నామని, ఇందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వికాస్‌రాజ్ తెలిపారు. గత మే 23 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మరో వారంలో తుది జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈవీఎంలన్నింటికీ మిగతా 5వ పేజీలో ▶

క్లుప్తంగా...

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు


గ్రూప్–1 పరీక్షల రద్దుపై సీఎం కేసీఆర్‌కు రేవంత్ బహిరంగలేఖ



సాక్షి, హైదరాబాద్: గ్రూప్–1 పరీక్షలను రద్దు చేయాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గమని తెలిపారు. ఈ మేరకు శనివారం సీఎం కేసీఆర్‌కు ఆయన బహిరంగలేఖ రాశారు. 'మీ పాలనలో వ్యవస్థల విధ్వంస ప్రతిఫలమే ఈ దుస్థితి. మీ అన్యాయమైన, దుర్మార్గమైన పాలనకు విద్యార్థులు, నిరుద్యోగుల చేతిలో మీకు శిక్ష తప్పదు. తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి నిరుద్యోగ, విద్యార్థులకు అడుగడుగునా పరాభవమే ఎదురవుతోంది. ఇంటర్మీడియెట్ పేపర్ల మూల్యాంకనంలో తప్పులు, సింగరేణి, ఎంసెట్ పేపర్ల లీకేజీ, విద్యుత్ సంస్థల నియామక పరీక్షలు, పదో తరగతి పరీక్షలు, ఆ తర్వాత టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీతో మోసం పరాకాష్టకు చేరింది. ఏం జరిగినా మీరు పట్టించుకున్న పాపాన పోలేదు. లక్షలాది మంది యువత నిద్రాహారాలు మాని పరీక్షలకు సిద్ధమవుతున్నారన్న ఆలోచన మీకు ఏ కోశానా లేదు. అసలు పరీక్షలు రద్దు కాదు. మీ సర్కారును రద్దు చేస్తేనే ఉద్యోగాల భర్తీ పారదర్శకంగా జరుగుతుంది' అని ఆ లేఖలో రేవంత్ విమర్శించారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులందరినీ తొలగించాలి

కూనంనేని డిమాండ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం కారణంగానే రెండోసారి గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దు అయిందని, తక్షణమే టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులందరినీ తొలగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. పోటీ పరీక్షలు రాస్తున్న నిరుద్యోగుల విలువైన సమయం, డబ్బు వృథా అయిందని శనివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉపశమనం కోసం టీఎస్‌పీఎస్సీలో రిజిస్టరైన నిరుద్యోగులందరికీ అక్టోబర్ మాసం నుంచే రూ.3,016 నిరుద్యోగ భృతిని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరారు. మొదటిసారి పేపర్ లీకైనప్పటికీ నిస్సిగ్గుగా అదే బోర్డును కొనసాగించారని, రెండవసారి పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ నమోదు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడటం క్షమించరాని నేరమని వెల్లడించారు.

కమ్యూనిస్టులకు గౌరవం లేకుంటే ప్రజలకు లేనట్లే

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ



హుస్నాబాద్: కమ్యూనిస్టులకు గౌరవం లేకుంటే ప్రజలకు కూడా లేనట్లేనని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేస్తాయని తెలిపారు. బెల్లంపల్లి, మునుగోడు, వైరా, హుస్నాబాద్‌లో సీపీఐ పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, సీపీఐ పొత్తు విషయంలో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలని, ఈ అంశంపై జాతీయ నాయకత్వం చర్చలు జరుపుతోందని పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో సీపీఐ తప్పకుండా పోటీ చేస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును బీజేపీ ప్రచార అస్త్రంగా మార్చుకుంటోందని చాడ విమర్శించారు.

నిరుద్యోగులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రిలిమ్స్ రద్దుపై ప్రభుత్వం నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ విశ్వసనీయతపై పట్టింపు లేకుండా పరీక్షలు పెట్టిన ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు అని అన్నారు. శనివారం ఆమె ట్విట్టర్ వేదికగా 503 పోస్టులకు రెండు సార్లు జరిగిన పరీక్షలను రద్దు చేయడాన్ని తీవ్రంగా పరిగణించారు.

కాంగ్రెస్ ఎంపీలది బాధ్యతారాహిత్యం

సాక్షి, హైదరాబాద్: చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించే సమయంలో ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో లేకపోవడం బాధ్యతారాహిత్యమని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. వారు తెలంగాణలో మహిళల ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోయారని శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యానికి, నమ్మక ద్రోహానికి పాల్పడిన రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్‌రెడ్డి.. తెలంగాణ మహిళలకు క్షమాపణలు చెప్పేంతవరకు రాష్ట్రంలో అడుగు పెట్టనివ్వరాదని పేర్కొన్నారు.

గ్రూప్–1 అభ్యర్థుల్లో గుబులు!

ఇంతకుముందే ఓసారి రద్దయిన ప్రిలిమ్స్..

రెండోసారి నిర్వహించిన పరీక్షను రద్దు చేసిన హైకోర్టు

ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు 2.33లక్షలకుపైనే..

- ఇప్పుడు వారందరిలో తీవ్ర గందరగోళం
- ఏళ్ల సమయం, పుస్తకాలు, శిక్షణ ఖర్చు అంతా వృథా అంటూ ఆవేదన
- మళ్లీ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారోననే ఆందోళన



సాక్షి, హైదరాబాద్: గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష మరోసారి రద్దుకావడం కలకలం రేపుతోంది. ఇప్పటికే ఓసారి రద్దుకావడంతో రెండోసారి పరీక్ష రాయాల్సి వచ్చిందని, ఇప్పుడు మళ్లీ పరీక్ష రాయాలంటే ఎలాగని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లూ కష్టపడి చదివామని, వేలు, లక్షలు ఖర్చుపెట్టి శిక్షణ తీసుకున్నామని.. ఇప్పుడంతా వృథా అయినట్లే అని ఆవేదన చెందుతున్నారు. మళ్లీ ప్రిలిమ్స్ నిర్వహించినా అది ఎప్పుడు ఉంటుందో, అప్పటికి పరిస్థితి ఎలా ఉంటుందోనని వాపోతున్నారు.

లీకేజీతో ఓసారి.. నిర్లక్ష్యంతో మరోసారి

వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 503 గ్రూప్–1 ఉద్యోగాల భర్తీకి గతేడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ కాగా.. 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. టీఎస్‌పీఎస్సీ గతేడాది అక్టోబర్ 16న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించింది. 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసి మెయిన్స్ పరీక్ష తేదీలను కూడా ప్రకటించింది. కానీ టీఎస్‌పీఎస్సీ కార్యాలయం నుంచి ప్రశ్నపత్రాలు లీకైన వ్యవహారం బయటపడటంతో గ్రూప్–1 ప్రిలిమ్స్‌ను పరీక్షను రద్దు చేసింది. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు ఈ నిర్ణయంతో గందరగోళంలో పడ్డారు. ఆ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అందరికీ తిరిగి జూన్ 11న ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

అభ్యర్థులు ఆగమాగం

గతేడాది ఏప్రిల్‌లో గ్రూప్–1 నోటిఫికేషన్ రావడంతోనే లక్షలాది మంది అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమవడంపై దృష్టిపెట్టారు. చిన్నపాటి ఉద్యోగాలు చేస్తున్నవారు అది మానేసి, కొందరు దీర్ఘకాలిక సెలవులు పెట్టి పరీక్ష కోసం శిక్షణ తీసుకున్నారు. దీనికితోడు ఏళ్లుగా పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్నవారు మరింత ఫోకస్ పెట్టారు. పకడ్బందీగా చదువుకుని ప్రిలిమ్స్ పరీక్షలు రాశారు. కానీ లీకేజీ వ్యవహారంతో పరీక్ష రద్దుకావడంతో నిరుత్సాహానికి గురయ్యారు. అయితే టీఎస్‌పీఎస్సీ వేగంగా చర్యలు చేపట్టి, తిరిగి ప్రిలిమ్స్ నిర్వహించే తేదీని ప్రకటించడంతో.. అభ్యర్థులంతా ఎంతో ఆశతో రెండోసారి పరీక్ష కోసం సిద్ధమయ్యారు. అలా ఈ ఏడాది జూన్ 11న పరీక్ష రాశారు. ఫలితాల విడుదల, మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలో ఎంపిక జాబితా కోసం ఎదురుచూస్తున్న తరుణంలో.. తాజాగా హైకోర్టు తీర్పుతో దిక్కుతోచని స్థితి లో పడ్డారు. మూడోసారి పరీక్ష కోసం చదవాల్సి రావడమేంటన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మళ్లీ పరీక్ష రాయాలంటే భయంగా ఉంది



గ్రూప్–1 ఉద్యోగం సాధించాలని రెండేళ్లుగా సన్నద్ధమవుతున్నాను. ప్రిలిమ్స్ రద్దుతో సమయం, డబ్బు వృథా అయ్యాయి. మరోసారి పరీక్ష రాయాలంటేనే భయం వేస్తోంది. పరీక్ష నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకసారి లీకేజీ, మరోసారి నిర్వహణ లోపాలతో రద్దు చేశారు. మొదటిసారి ప్రశ్నపత్రంలో 5 ప్రశ్నలు, రెండోసారి 7 ప్రశ్నలు తొలగించారు. ఇంత నిర్లక్ష్యమైతే ఎలా?

– బి.అనిల్ కుమార్, హనుమకొండ

ఈ క్రమంలో రెండోసారి ప్రిలిమ్స్‌కు 3,09,323 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోగా.. 2,33,248 మంది పరీక్ష రాశారు. ఈసారి ప్రిలిమ్స్ నిర్వహణ లోపభూయిష్టంగా, అక్రమాలకు తావిచ్చేలా ఉందని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. రెండో ప్రిలిమ్స్‌నూ రద్దు చేయాలని సర్కారును ఆదేశించింది.

రద్దయితే వచ్చే ఏడాదే?

గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దు తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. ఒకవేళ రద్దు తీర్పును డివిజన్ బెంచ్ సమర్థిస్తే.. మూడోసారి ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాల్సి వస్తుంది. ఇదే జరిగితే ఇప్పట్లో ప్రిలిమ్స్ నిర్వహణ సాధ్యంకాకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిబంధనల ప్రకారం.. పరీక్ష కోసం కనీసం రెండు నెలల గడువు ఇస్తూ తేదీని ప్రకటించాల్సి ఉంటుంది. వచ్చే నెలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వస్తుందని ఎన్నికల సంఘం అధికారులు చెప్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వస్తే తర్వాత రెండు నెలల పాటు అధికార యంత్రాంగం ఎన్నికల పనిలోనే బిజీగా ఉంటుంది. ఈ క్రమంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య గ్రూప్–1 ప్రిలిమ్స్ నిర్వహించడం కష్టమనే అభిప్రాయం ఉంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత లోక్‌సభ ఎన్నికలూ జరగాల్సి ఉంది. ఈ క్రమంలో వచ్చే ఏడాది మే వరకు గ్రూప్–1 పరీక్షలు వాయిదాపడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రిలిమ్స్ మళ్లీ రద్దు

▶ మొదటి పేజీ తరువాయి

పరీక్ష సందర్భంగా అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదని, అది అక్రమాలకు తావిచ్చేలా ఉందంటూ అభ్యర్థులు బి.ప్రశాంత్, బండి ప్రశాంత్, జి.హరికృష్ణ హైకోర్టులో పిటిషన్ వేశారు. లోపాలపై చర్యలు తీసుకోవాలని జూన్ 13న టీఎస్‌పీఎస్సీకి వినతి పత్రం ఇచ్చినా ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. పరీక్షను రద్దు చేసిన మళ్లీ నిర్వహించేలా ప్రభుత్వాన్ని, టీఎస్‌పీఎస్సీని ఆదేశించాలని కోర్టును కోరారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గిరిధర్‌రావు వాదనలు వినిపించారు. ''బయోమెట్రిక్ తీసుకోని కారణంగా పలు తప్పిదాలకు చోటిచ్చినట్టు అయింది. హాల్‌టికెట్ నంబర్, ఫొటో లేకుండానే ఓఎంఆర్ షీట్లు ఇచ్చారు. ఓఎంఆర్ షీట్లను మార్చేందుకు ఇది అవకాశం ఇచ్చిందంటూ కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చినా చర్యలు తీసుకోలేదు. ఒకసారి లీక్ అయి మళ్లీ పరీక్ష నిర్వహిస్తున్న సమయంలో పకడ్బందీగా వ్యవహరించాల్సిన టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఓఎంఆర్ షీట్‌పై ఫొటో లేదు. 2022 అక్టోబర్‌లో ప్రిలిమ్స్ సందర్భంగా తీసుకున్న చర్యలు, సూచనలు తాజా పరీక్ష సందర్భంగా చేపట్టలేదు. ఓఎంఆర్ షీట్‌పై, హాల్‌టికెట్‌పై నందిని అనే అభ్యర్థిని సంతకం సరిపోలకున్నా పరీక్షకు అనుమతించారు. భరత్ అనే మరో అభ్యర్థి విషయంలోనూ ఇలాగే జరిగింది. ఇలాంటి లోపాల కారణంగా అభ్యర్థులు అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం ఇచ్చినట్లైంది. అందుకే పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించేలా ఆదేశించాలి'' అని కోర్టుకు విన్నవించారు.

ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే..

అభ్యర్థుల తరఫున జూన్ 21న న్యాయవాది బి.నర్సింగ్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి ఆగస్టు 3న తీర్పును రిజర్వు చేశారు. శనివారం వెలువరించారు. ''ప్రిలిమ్స్ అనేది స్క్రీనింగ్ టెస్ట్ మాత్రమేనని అనుకున్నా.. ఇందులో అర్హత పొందినవారే 1:50 నిష్పత్తిలో మెయిన్ పరీక్షలకు ఎంపికవుతారు. ఈ క్రమంలో టీఎస్‌పీఎస్సీ లోపాలు, అలసత్వం కారణంగా.. కొందరు మెరిట్ అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపిక కాకుండా పోయే అవకాశం ఉంది. లక్షల మంది భవిష్యత్‌ను నిర్ణయించే పరీక్ష ఇది. అందుకే ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా ఉండేందుకు జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాం. ఎలాంటి లోపాలు, అలసత్వం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని తిరిగి ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని స్పష్టం చేస్తున్నాం. బయోమెట్రిక్ తీసుకోకపోవడం, పరీక్షకు హాజరైన అభ్యర్థుల వివరాలను ధ్రువీకరించుకోకుండానే టీఎస్‌పీఎస్సీ కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. జూన్ 28న వెబ్‌నోట్‌లో పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను 2,33,506గా పేర్కొన్నారు. జూలై 12న దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో ఈ సంఖ్యను 2,33,248గా వెల్లడించారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమర్థనీయం కాదు. అభ్యర్థులు అక్రమాలకు పాల్పడినట్టు నేరుగా ఆధారాలు లేకున్నా.. అందుకు అవకాశమిచ్చేలా పరీక్ష నిర్వహణ సాగిందని స్పష్టమవుతోంది. టీఎస్‌పీఎస్సీ అలసత్వం కారణంగానే సంతకాలలో వ్యత్యాసమున్న వారూ పరీక్ష రాశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కొందరు అభ్యర్థుల సంతకాల ఆధారాలను కూడా అందజేశారు'' అని తీర్పులో పేర్కొన్నారు.

గ్రూప్–1 లీకేజీపై పెండింగ్‌లో పిటిషన్

ఇక గ్రూప్–1 ప్రిలిమ్స్ పేపర్ లీకేజీ దర్యాప్తును సీబీఐకి అప్పగించాలంటూ హైకోర్టులో దాఖలైన పిల్ ఇంకా పెండింగ్‌లో ఉంది. ఆ పిటిషన్‌లో గత నెల విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం.. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది కూడా..

పకడ్బందీగా నిర్వహించామంటూ..

టీఎస్‌పీఎస్సీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ''గ్రూప్–1 ప్రిలిమ్స్ నిర్వహణకు కమిషన్ అన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంది. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా ఏర్పాట్లు చేసింది. బయోమెట్రిక్ తీసుకోలేదన్న ఆరోపణ సరికాదు. ఆధార్, పాన్, ఎన్నికల కార్డు వంటి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులతో హాల్‌టికెట్లను సరిపోల్చాకే.. అభ్యర్థులను పరీక్ష రాసేందుకు ఇన్విజిలేటర్లు అనుమతించారు. ఒక అమ్మాయి సంతకంపై పిటిషనర్ లేవనెత్తిన అభ్యంతరం సరికాదు. పెళ్లికాక ముందు ఇంటిపేరుకు, పెళ్లి తర్వాత ఇంటి పేరు మారడంతో సంతకంలో తేడా వచ్చింది. పిటిషన్ వేసిన ముగ్గురు అభ్యర్థులు తప్ప ఎవరూ ప్రిలిమ్స్ రద్దు కోరలేదు. వీరి కోసం లక్షల మందిని ఇబ్బంది పెట్టడం సముచితం కాదు. ఈ పిటిషన్‌ను కొట్టివేయాలి. ప్రిలిమ్స్ ఫలితాలు వెల్లడించి, మెయిన్ నిర్వహించేలా టీఎస్‌పీఎస్సీకి అనుమతి ఇవ్వాలి'' అని విజ్ఞప్తి చేశారు.

పేపర్లు లీక్ చేసి రూ.వేల కోట్లకు అమ్ముకున్నారు!

సీఎం కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ ధ్వజం



సాక్షి, పెద్దపల్లి: టీఎస్‌పీ ఎస్సీ పరీక్ష పేపర్లు లీక్‌చేసి రూ.వేల కోట్లకు అమ్ముకున్న గజదొంగ కేసీఆర్ అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల పేరిట రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ శ్రేణులను కోరారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 11న టీఎస్‌పీఎస్సీ రెండోసారి నిర్వహించిన గ్రూప్–1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు టీఎస్‌పీ ఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పేపర్ల లీకేజీ సూత్రధారులు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఉన్నారని ఆరోపించారు. గ్రూప్–1 ప్రిలిమ్స్‌కు హాజరైన వారికంటే అదనంగా 270 ఓఎంఆర్ షీట్లు ఎలా వచ్చాయో ఆ సంస్థ చైర్మన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చైర్మన్ జనార్దన్‌రెడ్డి, సభ్యులను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య, కార్యదర్శి దేవునూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆకలితో చావద్దు.. ఆత్మహత్య చేసుకొని చావాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వివాదాస్పద వ్యాఖ్యలు
- పార్టీ కార్యకర్తల సమావేశంలో నోరుజారిన వైనం
- సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యలు వైరల్



బెల్లంపల్లి రూరల్: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇప్పటికే వివాదాలతో సతమతం అవుతుండగా మరోసారి నోరుజారి కొత్త వివాదంలో చిక్కుకున్నారు. రెండ్రోజుల క్రితం బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నయ్య మాట్లాడిన తీరు వివాదాస్పదమైంది. రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న క్రమంలో ''దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆకలితో చావద్దు.. ఆత్మహత్యలు చేసుకొని చావాలి. రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు'' అంటూ మాట్లాడారు. దీంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. చిన్నయ్య మాట్లాడిన తీరు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అయితే ఎమ్మెల్యే తొట్రుపాటుకు గురవడంతో ఆయన మాటల్లో తప్పు దొర్లిందని... రైతులు అపార్థం చేసుకోవద్దని బీఆర్ఎస్ శ్రేణులు కోరాయి.

1న పాలమూరు సభకు మోదీ

▶ మొదటి పేజీ తరువాయి

నాయకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే లోగానే మోదీ సహా హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బహిరంగ సభలతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించాలనే బిగ్‌ప్లాన్‌లో ఆ పార్టీ నిమగ్నమైంది.

10లోగానే అగ్రనేతల విస్తృత పర్యటనలు

అక్టోబర్ 3నే నిజామాబాద్‌కు మోదీ రానున్నట్టు పార్టీవర్గాల సమాచారం. ఈ సందర్భంగా అక్కడ రోడ్ షో లేదా బహిరంగసభ నిర్వహించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. నిజామాబాద్‌లో మోదీ పర్యటన తర్వాత...ఏయే తేదీల్లో, ఏయే ఉమ్మడి జిల్లాల్లో అమిత్ షా, నడ్డాల సభలు పెట్టాలి, ఎన్ని సభలు నిర్వహించాలనే దానిపై నాయకత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. మొత్తంగా వచ్చేనెల 10వ తేదీలోగా షెడ్యూల్ వెలువడేలోగానే, పది ఉమ్మడి జిల్లాలు, 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ముగ్గురు అగ్రనేతల సభలు ముగించనున్నట్టు పార్టీనాయకులు చెబుతున్నారు.

నేడు బీజేపీ మహిళల ర్యాలీ

సాక్షి, హైదరాబాద్: మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందిన నేపథ్యంలో... ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతగా ఆదివారం రాష్ట్ర బీజేపీకి చెందిన మహిళా నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు అసెంబ్లీ ఎదుటనున్న అమరవీరుల స్తూపం నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు నిర్వహించే ర్యాలీలో కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఇతర ఎంపీలు, ముఖ్యనేతలు, మహిళానేతలు పాల్గొంటారని తెలిపింది.

ప్రభుత్వ అసమర్థత వల్లే గ్రూప్–1 వాయిదా

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- మద్యం నోటిఫికేషన్‌పై ఉన్న శ్రద్ధ ఉద్యోగ నోటిఫికేషన్లపై లేదు: డీకే అరుణ
- కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది : ఈటల



సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో గ్రూప్–1 పరీక్షలు మళ్లీ వాయిదా పడటంపై బీజేపీ ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష మరోసారి రద్దయిందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ వేర్వేరు ప్రకటనల్లో ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ అసమర్థ ప్రజాపాలన, సరైన నిర్ణయాలు తీసుకోవడంలో వైఫల్యం కారణంగానే.. వరుసగా రెండోసారి రాష్ట్రంలో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలు వాయిదా పడ్డాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 4 లక్షల మంది యువతలో నైరాశ్యం నింపేలా కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన శనివారం ఢిల్లీ నుంచి ప్రకటన విడుదల చేశారు. ఇటీవలే జరిగిన పేపర్ లీక్ ఘటన, తదనంతర పరిణామాల నేపథ్యంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం కాస్త జాగ్రత్తగా వ్యవహరిస్తుందనుకుంటే.. మళ్లీ అదే అసమర్థత, అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్–1 పరీక్షల నిర్వహణ విషయంలో సర్కారు నిర్లక్ష్యాన్ని కొందరు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో.. పరీక్షలను రద్దుచేయడం మినహా న్యాయస్థానం ముందు వేరే అవకాశమే లేకుండా పోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తుకు భద్రత, భరోసా కల్పించలేని కేసీఆర్ ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతిక అర్హత లేదని విమర్శించారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలి: అరుణ డిమాండ్

టీఎస్‌పీఎస్‌సీని వెంటనే ప్రక్షాళన చేయాలని, చైర్మన్ ఈ ఘటనకు బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. గ్రూప్ –1 పరీక్షలు రాసిన అభ్యర్థులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందజేయాలన్నారు. కేసీఆర్ సర్కార్‌కు మద్యం నోటిఫికేషన్‌పై ఉన్న శ్రద్ధ, ఉద్యోగ నోటిఫికేషన్ పై లేదని విమర్శించారు.

ప్రభుత్వానికి సిగ్గుండాలి: ఈటల ధ్వజం

కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టి లాంటిదని, ఈ ప్రభుత్వానికి సిగ్గుండాలని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో పైసలు, మద్యం పంచుడు ఇవన్నీ కాదని, ఇప్పటికైనా సీఎం కేసీఆర్ మేల్కొని పాలనపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

రాజకీయాలను దిగజార్చిన కేసీఆర్

బీఆర్ఎస్‌లో సోమన్న చేరికతో అది స్పష్టమైంది: ఈటల



కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

చుంచుపల్లి: ఎన్ని అడ్డదారులైనా తొక్కి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు సీఎం కేసీఆర్ రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. శనివారం ఆయన కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి గెలిచిన వారిని ప్రలోభాలకు గురిచేసి తమ వైపు తిప్పుకునే సంస్కృతి బీఆర్ఎస్‌లో కొనసాగుతోందని, ప్రలోభాలకు లొంగకపోతే బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. 'ఎవడిపాలైందిరో తెలంగాణ' అనే పాటతో రాష్ట్ర ప్రజలను ఆలోచింపజేసిన సోమన్న.. గతంలో ఈ ప్రభుత్వంతో కొట్లాడారని, అలాంటి వ్యక్తి నేడు గులాబీ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యాడని, నాయకులను, ప్రజాగాయకులను ఎలా లొంగదీసుకుంటున్నారో దీన్ని బట్టే అర్థం అవుతోందని ఈటల వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వ హయాంలో వివిధ నోటిఫికేషన్లకు సంబంధించి 17 పేపర్లు లీక్ అయ్యాయని, ఫలితంగా ఎంతో మంది నిరుద్యోగుల జీవితాలు ఆగమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కేసీఆర్ కుటుంబంలో ఐదు పదవులు ఉన్నాయని, అవి కూడా అత్యంత కీలకమైన శాఖలని గుర్తుచేశారు. కాగా, బీజేపీకి సంబంధించి అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చురుగ్గా సాగుతోందని, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో దరఖాస్తుల పరిశీలన జరుగుతోందని ఆయన చెప్పారు.

గ్రూప్–1 అభ్యర్థులకు రూ.లక్ష పరిహారం చెల్లించాలి

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్



సాక్షి, హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ గ్రూప్ – 1 పరీక్షల నిర్వహణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందుకే మరోమారు పరీక్షలను కోర్టు రద్దు చేసిందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధులు రియాజ్, హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రూప్–1 పరీక్ష రాసిన ప్రతి అభ్యర్థికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని గతంలోనే హైకోర్టు చెప్పినా ప్రభుత్వం మొండివైఖరితో పాత బోర్డుతోనే పరీక్షలు నిర్వహించిందని విమర్శించారు. గ్రూప్ – 1 పరీక్షల్లో బయోమెట్రిక్ విధానం లేకుండా గందరగోళం సృష్టించారని, పరీక్ష రాసిన వారికంటే అదనంగా 248 ఓఎంఆర్ షీట్లు వచ్చాయని, ఇదే విషయాన్ని కోర్టుకు వెల్లడించామని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, తక్షణమే బోర్డును రద్దు చేయాలని వెంకట్ డిమాండ్ చేశారు.

టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంతోనే గ్రూప్–1 రద్దు


సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



సాక్షి, హైదరాబాద్: గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దుకు టీఎస్సీపీఎస్సీ, ప్రభుత్వ నిర్లక్ష్యమేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. జరిగిన నష్టానికి వారే నైతిక బాధ్యత వహించాలని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తక్షణమే దీనిస్థానంలో సమర్థవంతమైన బోర్డును ఏర్పాటు చేసి నిరుద్యోగులకు విశ్వాసం కలిగేలా, పారదర్శకంగా జరిగిలే చర్యలు తీసుకోవాలని కోరారు.

టికెట్ దక్కని సిట్టింగ్‌లకు 'పవర్' కట్

- పార్టీ యంత్రాంగంపై అధికారిక అభ్యర్థులదే అజమాయిషీ
- ప్రభుత్వ యంత్రాంగంపైనా పట్టు తప్పించిన పార్టీ అధినేత
- పార్టీలో కొనసాగుతున్నా టికెట్ దక్కని ఎమ్మెల్యేలకు కేసీఆర్ చెక్



సాక్షి, హైదరాబాద్: ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించి నెల రోజులు కావస్తోంది. మరో నాలుగు నియోజకవర్గాలు జనగామ, నర్సాపూర్, గోషామహల్, నాంపల్లిలో అభ్యర్థుల ఎంపికను వాయిదా వేశారు. మల్కాజిగిరి స్థానం నుంచి టికెట్ ఇచ్చినా సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పార్టీకి రాజీనామా చేయడంతో కొత్త అభ్యర్థి ఎంపికపై కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో టికెట్లు దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేల అధికారాలకు కత్తెర వేస్తూ, ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం దక్కించుకున్న పార్టీ అభ్యర్థులను బలోపేతం చేసే దిశగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పావులు కదుపుతున్నారు. టికెట్ దక్కని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ ఇప్పటికే పార్టీకి దూరమయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు (ఆసిఫాబాద్), రాథోడ్ బాపూరావు (బోథ్), భేతి సుభాష్‌రెడ్డి (ఉప్పల్), తాటికొండ రాజయ్య (స్టేషన్ ఘన్‌పూర్), రాములు నాయక్ (వైరా), చెన్నమనేని రమేశ్ బాబు (వేములవాడ), గంప గోవర్ధన్ (కామారెడ్డి) టికెట్ దక్కకున్నా పార్టీలోనే కొనసాగుతున్నారు. వారి రాజకీయ భవిష్యత్తుకు కేసీఆర్ భరోసా ఇవ్వడంతో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తామని ప్రకటనలు చేశారు. కామారెడ్డిలో స్వయంగా సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండటంతో గంప గోవర్ధన్ పార్టీ కేడర్‌ను సమన్వయం చేస్తున్నారు.

అధికారాలకు కత్తెర

సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరిస్తూ ఇతరులకు అవకాశం ఇచ్చిన నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల పనితీరును సీఎం కె.చంద్రశేఖర్‌రావు మదింపు చేశారు. ఓ వైపు సిట్టింగ్ ఎమ్మెల్యే, మరోవైపు పార్టీ అభ్యర్థి ఇద్దరూ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తుండటంతో పార్టీ కేడర్ అయోమయానికి గురవు తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేతో ఇన్నాళ్లూ కలిసి పనిచేసిన నేతలు పార్టీ అభ్యర్థుల వెంట తిరిగేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఈ పరిస్థితి పార్టీకి నష్టం చేస్తుందనే అంచనాకు వచ్చిన సీఎం కేసీఆర్ పార్టీ అధికారిక అభ్యర్థితో కలిసి పనిచేసేందుకు అనువైన వాతావరణం కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. ఇందులోభాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యేల నుంచి అందే ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవద్దనే సంకేతాలు స్థానిక నేతలకు వెళ్లాయి. మరోవైపు అధికారిక యంత్రాంగానికి కూడా ఇదే తరహా సంకేతాలు అందినట్లు తెలిసింది. దీంతో నియోజకవర్గ స్థాయిలో టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సహాయ నిరాకరణ ఎదురవు తోంది. స్థానిక నేతలు, పార్టీ కేడర్ ఒకరొకరుగా అధికారిక అభ్యర్థికి చేరువవుతుండగా, అధికార కార్యకలాపాల్లో వీరి పాత్ర నామమాత్రంగా మారు తోంది. దీంతో తమను అధికార కార్యకలాపాలకు దూరంగా పెట్టడంపై టికెట్ దక్కని సిట్టింగులు అసంతృప్తికి లోనవుతున్నారు. వేములవాడ చెన్నమనేని రమేశ్ బాబును వ్యవసాయ రంగ ప్రధాన సలహాదారుగా నియమించడంతో ఆయన నియోజకవర్గానికి ఇప్పటికే దూరంగా ఉంటున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు టికెట్ దక్కకపోయినా ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించగా తాజాగా పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరితో రాజీ కుదిరింది. రాజయ్యకు ఇప్పటికే నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కేడర్ నుంచి సహాయ నిరాకరణ ఎదురవుతుండగా, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కూడా ఇప్పటికే పార్టీ కీలక నేతలు దూరం పాటిస్తున్నారు.

క్లుప్తంగా...

3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు అప్‌గ్రేడ్

మంత్రి సత్యవతి రాథోడ్



సాక్షి, హైదరాబాద్: మినీ అంగన్‌వాడీ కేంద్రాల దశ తిరగనుందని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయం మేరకు రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇప్పటివరకు మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో కేవలం టీచర్ ఒక్కరే ఉండేవారని, హెల్పర్ లేక ఇబ్బందులు తలెత్తేవని, ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఈ ఇబ్బందులన్నీ తొలగిపోతాయని పేర్కొన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాల అప్‌గ్రేడేషన్ నిర్ణయం నేపథ్యంలో శనివారం మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ (టీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

యాజమాన్య కోటా సీట్లకు నేడు వెబ్ కౌన్సెలింగ్



సాక్షి,హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేట్ వైద్య కళాశాలల్లో యాజమాన్య కోటా ఎంబీబీఎస్ సీట్లకు ఈ నెల 23, 24వ తేదీల్లో వెబ్‌కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. రెండో విడత కౌన్సెలింగ్ తర్వాత ఖాళీ అయిన సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ నెల 23 సాయంత్రం 5 గంటల నుంచి 24వ తేదీ సాయింత్రం 5 గంటల వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. సీట్ల ఖాళీల వివరాలను వెబ్ సైట్లో పొందుపర్చారు. మరిన్ని వివరాలకు www.knruhs.telangana.gov.in ను సంప్రదించాలని సూచించింది.

నీట్ కన్వీనర్, యాజమాన్య కోటాలో దరఖాస్తుకు నోటిఫికేషన్



సాక్షి,హైదరాబాద్: నీట్ ఎండీఎస్ కటాఫ్ స్కోర్ తగ్గిన నేపథ్యంలో కన్వీనర్, యాజమాన్య కోటాలో దరఖాస్తుకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నీట్ ఎండీఎస్ కటాఫ్ స్కోర్‌ను తగ్గించిన నేపథ్యంలో ఈ మేరకు అర్హులైన అభర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఆరోగ్య వర్సిటీ నోటిఫికేషన్ జారీ చేసింది. అభ్యర్థులు ఈ నెల 24 ఉదయం 8 గంటల నుంచి 27న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాలని సూచించింది. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారని తెలిపింది. మరిన్ని వివరాలకు www. knruhs. telangana. gov.in ను చూడాలని స్పష్టం చేసింది.

ప్రభుత్వ వైద్యుల బకాయిల చెల్లింపులకు గ్రీన్‌సిగ్నల్

ప్రొఫెసర్ల బదిలీలకూ ఓకే... ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ వైద్యుల న్యాయమైన డిమాండ్లకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బోధనాసుపత్రుల్లోని ప్రభుత్వ వైద్యులకు యూజీసీ రివైజ్డ్ స్కేల్‌కు అనుగుణంగా వేతన చెల్లింపులు చేస్తామని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం 2016 జనవరి నుంచి ఆగస్టు 2020 వరకు ఉన్న బకాయిల విడుదలకు అనుమతించింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ శనివారం జీవో 164 జారీ చేశారు. వైద్య విద్య సంచాలకుని పరిధిలో పనిచేస్తున్న ప్రొఫెసర్ల బదిలీలకు సైతం ప్రభుత్వం అనుమతిస్తూ జీవో 165ని రిజ్వీ జారీ చేశారు. ఉత్తర్వులు వెలువడిన నెలరోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా వీలైనంత త్వరితంగా చర్చించి పరిష్కరించాలని మంత్రిని కోరారు.

జీవో 142 రద్దు కోసం రేపు ధర్నా

సాక్షి, హైదరాబాద్: జీవో 142ను రద్దు చేయాలని వైద్య, ఆరోగ్యశాఖలోని వైద్యులు, పారా మెడికల్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీవో 142 రద్దు పోరాట రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో శనివారం జీవో 142 రద్దు పోరాట రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు యాద నాయక్ మాట్లాడుతూ జీవో రద్దు డిమాండ్‌తో ఈనెల 25న ఉదయం 10 గంటలకు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని వెల్లడించారు.

హైకోర్టులో చంద్రబాబు.. మరోసారి క్వాష్ పిటిషన్

ఏసీబీ కోర్టు ఇచ్చిన సీఐడీ కస్టడీ ఉత్తర్వులను కొట్టేయండి ● అప్పటివరకు ఏసీబీ కోర్టులో తదుపరి చర్యలన్నీ నిలిపేయండి

ఇవే అభ్యర్థనలతో మొన్న వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసిన జస్టిస్ శ్రీనివాసరెడ్డి

శనివారం ఆయన సెలవులో ఉండటంతో అదే అభ్యర్థనతో మరో పిటిషన్

- జస్టిస్ సురేశ్‌రెడ్డి ముందు ప్రస్తావించిన బాబు న్యాయవాది
- లంచ్ మోషన్ రూపంలో అత్యవసర విచారణ సాధ్యం కాదన్న న్యాయమూర్తి
- సాధారణ పద్ధతిలో విచారిస్తామని స్పష్టీకరణ
- ఆదివారంతో ముగియనున్న కస్టడీ.. సోమవారం ఈ వ్యాజ్యం నిరర్థకం
- ఈ విషయం తెలిసీ క్వాష్ పిటిషన్ వేసిన చంద్రబాబు

సాక్షి, అమరావతి : స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. ఇంకోసారి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తనను రెండు రోజుల పాటు సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు శుక్రవారం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ శనివారం ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ ఉత్తర్వులను కొట్టేయాలని తన క్వాష్ పిటిషన్‌లో కోర్టును కోరారు. ఈ వ్యాజ్యం తేలేంత వరకు ఏసీబీ కోర్టులో విచారణ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు. 45 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న తనను అవమానించేందుకే సీఐడీ కస్టడీ కోరిందన్న విషయాన్ని ఏసీబీ కోర్టు పరిగణనలోకి తీసుకోలేకపోయిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ శ్రీనివాస రెడ్డి సెలవులో ఉండటంతో ఈ క్వాష్ పిటిషన్ గురించి చంద్రబాబు న్యాయవాది ఎస్.ప్రణతి మరో న్యాయమూర్తి జస్టిస్ కంచిరెడ్డి సురేష్ రెడ్డి ముందు ప్రస్తావించారు. లంచ్‌మోషన్ రూపంలో శనివారం మధ్యాహ్నం అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. అత్యవసర విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు. సాధారణ పద్ధతిలో తమ ముందు విచారణకు వచ్చినప్పుడే ఈ వ్యాజ్యాన్ని విచారిస్తామని న్యాయమూర్తి జస్టిస్ సురేష్‌రెడ్డి స్పష్టం చేశారు.

పారని పాచిక!

పోలీసు కస్టడీ ఉత్తర్వులను అడ్డం పెట్టుకుని, స్కిల్ కుంభకోణంపై సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధించి ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణ తాలూకు తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని చంద్రబాబు తన పిటిషన్‌లో కోరారు. వాస్తవానికి పోలీసు కస్టడీని అడ్డుకోవడం ఇక్కడ చంద్రబాబు వ్యూహం కాదు. ఎందుకంటే పోలీసు కస్టడీ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలు చేసిన వ్యాజ్యంపై



హైకోర్టు ఒకవేళ లంచ్‌మోషన్ రూపంలో అత్యవసరంగా విచారణ జరిపి ఉన్నా, విచారణ పూర్తయి కోర్టు ఉత్తర్వులు జారీ చేసే సమయానికి ఒక రోజు కస్టడీ ముగుస్తుంది. మరో రోజు కస్టడీ మాత్రమే మిగిలి ఉంటుంది. సాధారణంగా క్రిమినల్ కేసుల్లో హైకోర్టు తమ ముందు దాఖలయ్యే ప్రతి కొత్త పిటిషన్‌పై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరపదు. కేసుకు సంబంధించిన వివరాలను కోర్టుకు సమర్పించేందుకు పోలీసులకు వారం గడువునిస్తుంది. ప్రతి కేసులోనూ హైకోర్టు ఇదే వైఖరి అవలంభిస్తుంది. ఒకవేళ ఇలానే తమ పిటిషన్‌ను వివరాల సమర్పణ నిమిత్తం ఓ వారానికి వాయిదా వేస్తే, కనీసం అప్పటి వరకైనా ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణను నిలుపుదల చేయిస్తూ మధ్యంతర ఉత్తర్వుల కోసం కోర్టును గట్టిగా కోరవచ్చన్నది చంద్రబాబు ఎత్తుగడ. ఇక్కడ చంద్రబాబు తన అదృష్టాన్ని పరీక్షించుకోదలిచారు. అయితే ఆయన ఎత్తుగడ పారలేదు.

విచారణలో జోక్యం చేసుకోలేమని ఇప్పటికే స్పష్టీకరణ

ఎప్పుడైతే న్యాయమూర్తి అత్యవసర విచారణకు నిరాకరించారో అప్పుడే చంద్రబాబు ఆశలు ఆవిరైపోయాయి. పోలీసు కస్టడీపై తాజాగా దాఖలు చేసిన వ్యాజ్యం సోమవారం విచారణకు వచ్చి, దానిపై కోర్టు విచారణ జరిపినా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఆదివారం సాయంత్రానికల్లా ఏసీబీ కోర్టు ఇచ్చిన రెండు రోజుల కస్టడీ ముగుస్తుంది. దీంతో సోమవారం విచారణకు వచ్చినా ఆ వ్యాజ్యం నిరర్థకం అవుతుంది. ప్రధాన అభ్యర్థనే నిరర్థకం అయినప్పుడు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉండదు. వాస్తవానికి ఇంతకు ముందు తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన చంద్రబాబు, ఆ పిటిషన్‌లో సైతం ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణకు సంబంధించిన తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అయితే ఆ క్వాష్ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి మధ్యంతర ఉత్తర్వులు కాకుండా ప్రధాన వ్యాజ్యంలోనే తుది తీర్పునిస్తానంటూ, ఆమేరకు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టేస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణలో ఏ రకంగానూ జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. శనివారం జస్టిస్ శ్రీనివాసరెడ్డి సెలవులో ఉండగా, చంద్రబాబు మరో క్వాష్ పిటిషన్ దాఖలు చేయడం విశేషం.

తెలీదు.. గుర్తులేదు

▶ మొదటి పేజీ తరువాయి

నేతృత్వంలో సిట్ బృందం చంద్రబాబును సెంట్రల్ జైలులోనే కస్టడీలోకి తీసుకుని విచారించింది. న్యాయస్థానం నిర్దేశించిన మార్గదర్శ కాలను కచ్చితంగా పాటిస్తూ ఆయన్ను విచారించింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. గతంలో సిట్ కార్యాలయంలో జరిగిన విచారణలో చెప్పినట్లుగా నే 'నాకు తెలీదు.. గుర్తులేదు'.. అంటూ సమాధానాలు దాటవేసేందుకే చంద్రబాబు



ప్రయత్నించినట్లు తెలిసింది. పక్కా పన్నాగంతో తొలిరోజు విచారణలో ఆయన దాదాపు సగం సమయం వృథా అయ్యేటట్లు చేయగలిగారు. దాంతోపాటు సిట్ అధికారుల ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకే ఆయన ప్రాధాన్యమిచ్చారు. రెండ్రోజుల కస్టడీ సమయాన్ని వీలైనంత వరకు వృథా చేయాలన్నదే చంద్రబాబు ఉద్దేశమని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ సిట్ అధికారులు పూర్తి సంయమనం, ఓపికతో వ్యవహరించి తొలిరోజు విచారణ ప్రక్రియను పూర్తిచేశారు. సమీపం నుంచి పరిశీలించేందుకు చంద్రబాబు న్యాయవాదులను అనుమతించారు. విచారణ ప్రక్రియను మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు.

ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు కాలహరణం..

రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోని స్నేహ బ్లాక్‌కు సమీపంలోని కాన్ఫరెన్స్ హాలులో సిట్ అధికారులు చంద్రబాబును విచారించారు. అందుకోసం ముగ్గురు డీఎస్పీలు, నలుగురు సీఐలతోపాటు మొత్తం 12 మందితో కూడిన సిట్ బృందం శనివారం ఉ.9.30 గంటలకు సెంట్రల్ జైలుకు చేరుకుంది. చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విచారణ ప్రక్రియను ప్రారంభించారు. అంతకుముందు.. తనను కస్టడీకి అనుమతిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల కాపీ కావాలని చంద్రబాబు అడిగారు. 20 పేజీల ఆ కాపీని అధికారులు ఆయనకిచ్చారు. దానిని చదివే నెపంతో చంద్రబాబు చాలాసేపు కాలహరణం చేశారు. అయినప్పటికీ సిట్ అధికారులు ఓపిగ్గా వేచి చూసి ఆయన సరే అన్నాకే విచారణ ప్రక్రియను ప్రారంభించారు.

ప్రశ్నావళిలో 30 శాతమే తొలిరోజు..

ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తులో వెల్లడైన కీలక ఆధారాల ప్రాతిపదికగా రూపొందించిన ప్రశ్నావళిని అనుసరించి సీఐడీ అధికారులు చంద్రబాబును ప్రశ్నించినట్లు సమాచారం. గతంలో సిట్ కార్యాలయంలో జరిగిన విచారణలో చెప్పినట్టుగానే 'నాకు తెలీదు.. గుర్తులేదు'.. అంటూ సమాధానాలు దాటవేసేందుకే చంద్రబాబు ప్రయత్నించారు. కొన్ని ప్రశ్నలకు అవి సంబంధిత అధికారులను అడగాలిగానీ తనను కాదని వ్యాఖ్యానించారని సమాచారం. కీలక పత్రాలను ఆయన ముందుంచి మరీ వాటిపై ప్రశ్నించినా సరే ఆయన సూటిగా సమాధానం చెప్పలేదని తెలిసింది. విచారణకు చంద్రబాబు ఏమాత్రం సహకరించకపోవడంతో ప్రశ్నావళిలోని 30 శాతం ప్రశ్నలను కూడా సీఐడీ అధికారులు అడగలేకపోయారు. రెండ్రోజుల కస్టడీ సమయాన్ని వీలైనంత వరకు వృథా చేయాలన్నది చంద్రబాబు ఉద్దేశమన్నది స్పష్టమైంది. అయినప్పటికీ అధికారులు పూర్తి సహనంతో వ్యవహరించి తమ ప్రశ్నలను కొనసాగించారు. ప్రతి గంటకూ ఐదు నిముషాల పాటు విరామం ఇవ్వడంతోపాటు చంద్రబాబు కోరిన అదనపు సమయాల్లోనూ విచారణ ప్రక్రియను నిలుపుదల చేశారు. గంటసేపు మధ్యాహ్న భోజన విరామం ఇచ్చారు. అలా తొలిరోజు నాలుగు దశల్లో విచారించారు. అనంతరం.. చంద్రబాబు న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్, సుబ్బారావుల సమక్షంలో ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అనంతరం చంద్రబాబుకు మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయన్ని స్నేహబ్లాక్‌కు తరలించారు.

కట్టుదిట్టమైన భద్రత..

చంద్రబాబు కస్టడీ విచారణ సందర్భంగా సెంట్రల్ జైలు వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేశారు. జైలు లోపల, బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 300 మంది ఆక్టోపస్, సివిల్ పోలీసు బృందాలను మోహరించారు. తొలిరోజు విచారణ ముగిసిన అనంతరం సిట్ బృందం ఫైళ్లు, వీడియో రికార్డింగ్ సామగ్రి మొత్తం తీసుకుని ఆర్ అండ్ బీ అతిథి గృహానికి చేరుకుంది.

మీడియాపై బాలకృష్ణ చిందులు..

మరోవైపు.. నందమూరి బాలకృష్ణ తన నైజాన్ని ప్రదర్శించారు. మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్లపై చిందులు తొక్కారు. రాజమహేంద్రవరం విద్యానగర్‌లోని లోకేశ్ క్యాంప్ ఆఫీసు వద్ద శనివారం పార్టీ నేతలతో మంతనాలు సాగించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న విలేకరులు, ఫొటోగ్రాఫర్లపై ఆయన మండిపడ్డారు. క్యాంప్ వద్ద ఉన్న ఈనాడు ఫొటోగ్రాఫర్‌పై ఆయన తీవ్రస్థాయిలో చిందులు తొక్కారు. తాను ఈనాడు ఫొటోగ్రాఫర్‌నని ఆయన చెబితే.. 'అయితే ఏంటి బొక్కా..' అంటూ బాలకృష్ణ అసభ్యకరంగా మాట్లాడటం అందరినీ విస్మయపరిచింది.

సుప్రీంను ఆశ్రయించిన బాబు

హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ పిటిషన్



సాక్షి, న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో ఏపీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు చంద్రబాబు తరఫు న్యాయవాదులు స్పెషల్ లీవ్ పిటిషన్ (క్రిమినల్) దాఖలు చేశారు. ఏపీ సీఐడీ, ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను ప్రతివాదులుగా చేస్తూ శనివారం ఉదయం 11.35 గంటలకు పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ కోర్టు రిమాండ్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ దాఖలు అంశాన్ని సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ప్రస్తావించి, వీలైనంత త్వరగా విచారణ జరపాలని చంద్రబాబు న్యాయవాదులు కోరనున్నట్లు సమాచారం. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.

టీడీపీ ఐటీ కార్ ర్యాలీకి అనుమతి లేదు

- ర్యాలీ చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల స్పష్టీకరణ
- స్కిల్ స్కామ్‌లో అరెస్టయిన బాబుకు సంఘీభావంగా టీడీపీ ఐటీ ర్యాలీ
- హైదరాబాద్ నుంచి రాజమండ్రికి కార్ ర్యాలీ
- ఏపీ, తెలంగాణ సరిహద్దులో పోలీసు పికెట్ ఏర్పాటు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం)/గరికపాడు(జగ్గయ్యపేట): స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయి, రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండు ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సంఘీభావంగా టీడీపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి ఐటీ ఉద్యోగులు చేపట్టిన కార్ ర్యాలీకి అనుమతి లేదని రాష్ట్ర పోలీసులు స్పష్టం చేశారు. చలో రాజమండ్రి పేరుతో ఆదివారం హైదరాబాద్ నుంచి రాజమండ్రి వరకు చేపట్టిన ర్యాలీ చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఈ ర్యాలీ నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల యజమానులు, డ్రైవర్లపైన కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముందస్తు భద్రత చర్యలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఎన్టీఆర్ జిల్లా గరికపాడు వద్ద శనివారం రాత్రి పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డీసీపీ ఎ.అజిత పర్యవేక్షణలో నందిగామ డీఎస్పీ జనార్దన్ నాయుడు, సీఐ జానకిరామ్ ఆధ్వర్యంలో పికెట్ ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండా ర్యాలీ చేస్తే చర్యలు తీసుకుంటామని డీసీపీ అజిత హెచ్చరించారు.

ర్యాలీ చేస్తే నిర్వాహకులపై చర్యలు : తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ జగదీష్

తూర్పు గోదావరి జిల్లాలో ఈ నెల 30వ తేదీ వరకు సెక్షన్-144, పోలీస్ యాక్ట్-30 అమలులో ఉన్నందున ఎటువంటి ర్యాలీలు, యాత్రలు, ధర్నాలు, నిరసనలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ ప్రొఫెషనల్స్ పేరుతో చేపట్టిన కారు సంఘీభావ యాత్రకు ఎటువంటి అనుమతి లేదని, జిల్లాలోకి ఈ యాత్ర ప్రవేశిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కారు యజమాని, డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టంచేశారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసి వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేస్తారని చెప్పారు. ఈమేరకు ఆర్టీవోకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రశాంత జీవనానికి ఆటంకం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలను కాపాడాలని పోలీస్ అధికారులను ఆదేశించామని చెప్పారు.

టీడీపీ వారంతా మన కింద పనిచేయాల్సిందే



- చంద్రబాబు అరెస్టుతో టీడీపీకి పవనే దిక్కు
- పవనే సీఎం అభ్యర్థి.. టీడీపీ నేతలూ ఇదే చెబుతున్నారు
- జనసేన కార్యకర్తలతో పవన్ సోదరుడు నాగబాబు
- టీడీపీ ఎంతో టార్చర్ పెట్టిందన్న జనసేన కార్యకర్తలు
- వారితో కలిసి పనిచేసినా మన అజెండా మనదేనన్న నాగబాబు

సాక్షి, తిరుపతి : 'ఇప్పుడున్న పరిస్థితుల్లో టీడీపీ వారంతా మనకింద పనిచేయాల్సిందే. ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుందాం. చంద్రబాబు అరెస్టుతో టీడీపీకి పవనే దిక్కు. పవన్ కళ్యాణే సీఎం అభ్యర్థి. టీడీపీ అధికారికంగా ప్రకటించకపోయినా సీఎం అభ్యర్థి పవనే అని ఆ పార్టీ నాయకులు అనధికారికంగా ప్రకటించారు' అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ప్రకటించారు. పవన్ తిరుపతి నుంచి పోటీ చేసే అవకాశం ఉందని కూడా చెప్పారు. తిరుపతి సమీపంలో శనివారం జనసేన పార్టీ తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి, సత్యవేడు, గంగాధర నెల్లూరు, చంద్రగిరి, పీలేరు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తల అంతర్గత సమావేశంలో నాగబాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో టీడీపీ అయోమయంలో ఉందని, ఈ అవకాశాన్ని జనసేన శ్రేణులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. నాగబాబు వ్యాఖ్యలను జనసేన కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, వారి పెట్టిన వేధింపులు ఎప్పటికీ మరచిపోలేమని ఆగ్రహంతో చెప్పారు. కార్యకర్తల ఆగ్రహావేశాలు, అరుపులతో సమావేశంలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. నాగబాబు కలగుజేసుకుని నిశ్శబ్దంగా ఉంటే కొన్ని విషయాలు చెబుతానని అన్నారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్టు అవడంతో ఇప్పుడు టీడీపీకి దిక్కులేదని, ఆ పార్టీకి పవన్ కళ్యాణే దిక్కని, తమ్ముడే సీఎం అవుతాడని నాగబాబు చెప్పారు. గతంలో జరిగింది వదిలేయాలని, ఇప్పుడు పరిస్థితి మన ఆధీనంలో ఉందని తెలిపారు. టీడీపీ వారంతా మనకింద పనిచేయాల్సిందేనని, ఈ విషయం వారికి కూడా అర్థమైందని అన్నారు. తిరుపతిలో అన్న చిరంజీవిని ఆదరించారని, పవన్ కూడా తిరుపతి నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయని చెప్పారు. బలిజలు ఎప్పటికీ జనసేన పార్టీనే అని జన సైనికులంతా ప్రచారం చేయాలని కోరారు. టీడీపీతో పనిచేసినా మన అజెండా మనదేనని తేల్చిచెప్పారు. జనసేన పార్టీ సిద్ధాంతాలనే హైలైట్ చేయాలన్నారు.



ఆకులు మార్చి.. ఏమార్చే..

ఊసరవెల్లి చెట్టు!

పరిసరాలను బట్టి రంగులు మార్చేసే ఊసరవెల్లులు తెలుసు! అక్కడ ఉన్నాయా లేవా అన్నట్టుగా పరిసరాల్లో కలిసిపోయే కీటకాలు, జంతువులూ మనకు తెలుసు! కానీ తాను పాకే చెట్టును బట్టి ఆకుల ఆకృతిని మార్చేసుకునే తీగ చెట్టు తెలుసా? ప్రకృతి వింతల్లోనే వింతైనదిగా శాస్త్రవేత్తలు చెప్తున్న ఆ తీగ చెట్టు ఏమిటి? ఆకుల ఆకృతిని మార్చుకోవడం ఏమిటో తెలుసుకుందామా.. - సాక్షి సెంట్రల్ డెస్క్

చెట్టు వేరు.. ఆకులు ఒకటే..

చిలీలోని దట్టమైన అడవులు.. ఎర్నెస్టో గియనోలి అనే వృక్ష శాస్త్రవేత్త చెట్లు, మొక్కలపై పరిశోధన చేస్తున్నారు. నడుస్తూ వెళ్తున్న ఆయన ఓ చోట పడి ఉన్న ఆకులను చూసి ఆశ్చర్యంతో ఆగిపోయారు. అక్కడున్న చెట్టు ఆకులు ఒక ఆకారంలో ఉంటే.. కిందపడి ఉన్న ఆకులు భిన్నమైన ఆకారాల్లో ఉండటమే దానికి కారణం. ఇదేమిటా అని పరిశోధన చేసిన ఎర్నెస్టో.. తానున్న చెట్టును బట్టి ఆకుల ఆకృతిని మార్చేసే తీగ చెట్టును గుర్తించారు. ఆ తీగ చెట్టుకు 'బోక్విలా ట్రైఫోలోలిటా'గా పేరు పెట్టారు.



చెట్టులో చెట్టు.. తీగలో తీగ..

➤ ఏ చెట్టు, మొక్క అయినా దాని ఆకులన్నీ ఒకేలా ఉంటాయి. ఆకారం నుంచి రంగు దాకా పెద్దగా తేడా ఉండదు. కానీ 'బోక్విలా ట్రైఫోలోలిటా' తీగ చెట్టు మాత్రం.. తాను పాకుతూ పెరిగే ఇతర చెట్లు, మొక్కల ఆకులను పోలినట్టుగా తన ఆకులను మార్చుకుంటుంది. ఒక్క ఆకారమే కాదు, పరిమాణం, రంగు కూడా మార్చుకోగలగడం విచిత్రం. పలు దక్షిణ అమెరికా దేశాల్లోని అడవుల్లో ఈ తీగ చెట్లు పెరుగుతాయని చెప్తున్నారు.

ఒకే తీగపై.. వేర్వేరు ఆకులతో..



'బోక్విలా ట్రైఫోలోలిటా' తీగ తన ఆకులను గుండ్రంగా, చతురస్రాకారంగా, సన్నగా, పొడవుగా భిన్నమైన ఆకారాలు, పరిమాణాల్లోకి.. రంగుల్లోకి మార్చుకుంటున్నట్టు గుర్తించారు. అంతేకాదు ఒకే తీగ చెట్టు ఎక్కడైనా రెండు వేర్వేరు రకాల చెట్ల పైకి పాకి ఉంటే.. ఏ చెట్టుపై పాకి ఉన్న భాగంలో ఆ చెట్టు తరహాలోకి ఆకులను మార్చేసుకుంటున్నట్టు తేల్చారు. అంటే ఒకే తీగచెట్టుకు వేర్వేరు ఆకారాలు, రంగులు, పరిమాణాల్లో ఆకులు ఉండటం గమనార్హం.

➤ చెట్లు, మొక్కలను తినే జంతువులు, కీటకాల నుంచి రక్షణ కోసమే 'బోక్విలా ట్రైఫోలోలిటా' ఆకుల ఆకారాలను మార్చుకుంటున్నట్టు శాస్త్రవేత్తలు చెప్తున్నారు. జంతువులు, కీటకాలు

మార్చేసుకోవడం ఎందుకు?



పెద్దగా ఇష్టపడని, తినని చెట్లు/మొక్కల ఆకుల రూపంలోకి తీగచెట్టు తన ఆకులను మార్చేసుకోవడం దీనికి ఉదాహరణ అని వివరిస్తున్నారు.



ఎలా మార్చేసుకుంటోంది?

➤ 'బోక్విలా ట్రైఫోలోలిటా' తీగకు ఇతర చెట్లు/మొక్కలతో భౌతికంగా ఎలాంటి అనుసంధానం లేదని.. అయినా ఆకుల రూపాన్ని ఎలా మార్చుకుంటోందన్నది పెద్ద ప్రశ్నగా మారిందని శాస్త్రవేత్తలు ఎర్నెస్ట్, కరాస్కో చెప్తున్నారు. అయితే చెట్లు/మొక్కల నుంచి వెలువడే కొన్ని రసాయన సంకేతాల సాయంతో 'బోక్విలా ట్రైఫోలోలిటా' తన ఆకుల ఆకారాన్ని మార్చుకుంటూ ఉండొచ్చని ప్రతిపాదించారు. అలాకాకుండా కీటకాలు, సూక్ష్మజీవుల ద్వారా చెట్ల జన్యువులు తీగ చెట్టుకు చేరడం.. అనుకరణకు మార్గం వేస్తుండవచ్చని మరో ప్రతిపాదన కూడా చేశారు.

తీగ చెట్టుకు కళ్లున్నాయా?



➤ శాస్త్రవేత్తలు అలంకరణ కోసం వాడే ఓ ప్లాస్టిక్ చెట్టును తీసుకుని.. దాని పైకి 'బోక్విలా ట్రైఫోలోలిటా' తీగ పెరిగేలా చేశారు. ఆ ప్లాస్టిక్ ఆకుల రూపంలోకి కూడా ఈ తీగ చెట్టు ఆకులను మార్చుకుంది. దీనితో జన్యువుల మార్పిడి, రసాయన సంకేతాల వంటి ప్రతిపాదనలు తేలిపోయాయి. ఈ క్రమంలో 'బోక్విలా ట్రైఫోలోలిటా'లో కాంతిని గ్రహించే కణాలు ఉన్నాయని.. వాటి సాయంతో ఇతర చెట్లు/ మొక్కల ఆకులను గమనించి (చూసి) మార్చుకుంటోందని కొత్త ప్రతిపాదన వచ్చింది. అయితే చెట్లు చూడటమనే ప్రతిపాదనే అసంబద్ధమని శాస్త్రవేత్త ఎర్నెస్ట్ స్పష్టం చేస్తున్నారు.

మరి ఆకులు ఎలా మార్చుకుంటోంది?.. ఇది ఇప్పటికీ మిస్టరీయే..



సంతోషముగా నుండుటకంటెను, తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుట కంటెను, శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలిసి కొంటిని. (ప్రసంగి ఉవాచ)

– క్రైస్తవ ధర్మం

వికసించిన విద్యుత్తేజం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



మూడు దశాబ్దాల అమానవీయ రాజకీయ వ్యవస్థ తన మరణ వాఙ్మూలాన్ని లిఖించవలసిన పరిస్థితులు పొడసూపుతున్నాయి. సమతామమతలతో కూడిన ఒక సరికొత్త సామాజిక పొందిక తన జనన సమోదుకు గుర్తుగా జేగంట మోగిస్తున్నది. ఎట్టకేలకు మన కపట రాజనీతి సామ్రాట్టు చట్టం చేతికి చిక్కి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయన పెత్తందారీ పరిపాలన పాపాలు ఒక్కొక్కటిగా బోనెక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్తకోణం ఆవిష్కృతమవుతున్నది.

తనను అన్యాయంగా కేసులో ఇరికించారని మనకాలపు మాకియవెలీ న్యాయాధికారి ఎదుట బుకాయిస్తున్న సమయంలోనే రాష్ట్రంలో ఒక అబ్బురం చోటుచేసుకున్నది. పెత్తందారీ పాలనలో అణగారిపోయిన పేదవర్గాల్లో మొగ్గతొడిగిన బాల్యం అంతర్జాతీయ వేదిక మీద గొంతు సవరించుకున్నది. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పదిమంది బాలలు ఐక్యరాజ్యసమితి వేదికలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఎలుగెత్తారు. విఖ్యాత కొలంబియా విశ్వవిద్యాలయంలో ధైర్యంగా మాట్లాడారు. విద్య, వైద్య రంగాల్లో తమ కళ్లెదుటనే విప్పారుతున్న మరో ప్రపంచపు కాంతి కిరణాలను గురించి వివరంగా చెప్పారు.

యాదృచ్ఛికమే కావచ్చు కానీ, సరిగ్గా అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇంటర్నేషనల్ బకలోరియేట్ (ఐబీ) సంస్థతో ఒక ఒప్పందాన్ని చేసుకున్నది. ఈ ఒప్పందం ప్రకారం ఆ రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో క్రమానుగతంగా ఐబీ సిలబస్‌ను ప్రవేశపెడతారు. ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే పాఠశాల విద్యా సిలబస్ ఇది. ఈ విధానంలో చదువుకునే పిల్లలపై మానసిక ఒత్తిడి ఉండదు. వారిలోని సృజనశీలతను వెలికితీసే విధంగా ఉంటుంది. హేతుబద్ధమైన స్వతంత్ర ఆలోచనా ధోరణి అలవడుతుంది. తార్కిక వివేచన అబ్బుతుంది. క్లిష్టమైన విషయాలను కూడా సులభగ్రాహ్యం చేసుకోగల నైపుణ్యం ఒంటబడుతుంది.

ప్రపంచం మొత్తం మీద మూడు వేల స్కూళ్లలో, భారతదేశంలో రెండొందల కార్పొరేట్ స్కూళ్లలో మాత్రమే ఈ సిలబస్ అందుబాటులో ఉన్నది. చదివే క్లాసును బట్టి, స్కూల్ స్థాయిని బట్టి ఏటా ఆరు లక్షల రూపాయల నుంచి ఇరవై లక్షల రూపాయల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. అంటే పట్టణ ప్రాంతాల్లోని అత్యంత సంపన్నులైన వారి పిల్లలకు మాత్రమే ఐబీ సిలబస్ అందుబాటులో ఉన్నది. వైఎస్ జగన్ ప్రభుత్వం అంత ఖరీదైన విద్యను ప్రభుత్వ బడుల్లో చదివే పేద పిల్లలందరికీ ఉచితంగా అందుబాటులోకి తేబోతున్నది. మొదటి సంవత్సరం ఒకటో క్లాసుతో ప్రారంభించి ఏటా ఒక క్లాసును పెంచుకుంటూ వెళ్తారని సమాచారం.

ఇదొక నిశ్శబ్ద విప్లవం. వచ్చే పన్నెండేళ్లలో ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరూ ప్రతిష్ఠాత్మకమైన ఐబీ గొడుగు కిందకు వస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు ఇరవై లక్షలమందిని ఐబీ విద్యావిధానం తీర్చిదిద్దుతున్నది. ఏపీ ప్రభుత్వ బడుల్లో ఇప్పుడే యాభై లక్షల మంది చదువుతున్నారు. ఇంకో పన్నెండేళ్ల తరువాత ఎంత మంది ఉంటారో అంచనా వేయగలిగితే ఇప్పుడు పడిన అడుగు ఎంత విప్లవాత్మకమైనదో అర్థమవుతుంది. అప్పటికి ప్రపంచవ్యాప్తంగా ఐబీ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతుందనుకున్నా కూడా బహుశా సగంమంది ఏపీలోనే ఉంటారు.

వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య – వైద్యరంగాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ 'నాడు – నేడు' కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

ప్రపంచం మొత్తం మీద మూడు వేల స్కూళ్లలో, భారతదేశంలో రెండొందల కార్పొరేట్ స్కూళ్లలో మాత్రమే ఈ ఇంటర్నేషనల్ బకలోరియేట్ (ఐబీ) సిలబస్ అందుబాటులో ఉన్నది. చదివే క్లాసును బట్టి, స్కూల్ స్థాయిని బట్టి ఏటా ఆరు లక్షల రూపాయల నుంచి ఇరవై లక్షల రూపాయల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. అంటే పట్టణ ప్రాంతాల్లోని అత్యంత సంపన్నులైన వారి పిల్లలకు మాత్రమే ఐబీ సిలబస్ అందుబాటులో ఉన్నది. జగన్ ప్రభుత్వం అంత ఖరీదైన విద్యను ప్రభుత్వ బడుల్లో చదివే పేద పిల్లలందరికీ ఉచితంగా అందుబాటులోకి తేబోతున్నది. మొదటి సంవత్సరం ఒకటో క్లాసుతో ప్రారంభించి ఏటా ఒక క్లాసును పెంచుకుంటూ వెళ్తారని సమాచారం.

ఇదొక నిశ్శబ్ద విప్లవం. వచ్చే పన్నెండేళ్లలో ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరూ ప్రతిష్ఠాత్మకమైన ఐబీ గొడుగు కిందకు వస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు ఇరవై లక్షల మందిని ఐబీ విద్యావిధానం తీర్చిదిద్దుతున్నది. ఏపీ ప్రభుత్వ బడుల్లో ఇప్పుడే యాభై లక్షల మంది చదువుతున్నారు. ఇంకో పన్నెండేళ్ల తరువాత ఎంత మంది ఉంటారో అంచనా వేయగలిగితే ఇప్పుడు పడిన అడుగు ఎంత విప్లవాత్మకమైనదో అర్థమవుతుంది. అప్పటికి ప్రపంచవ్యాప్తంగా ఐబీ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతుందనుకున్నా కూడా బహుశా సగంమంది ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటారు.

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొమ్మిదేళ్ల పనిచేసిన కాలంలోనే ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేయడం ప్రారంభమైంది. విభజిత రాష్ట్రంలోనూ అదే పంథా కొనసాగింది. ఫలితంగా పేదపిల్లలకు నాణ్యమైన చదువు లభించక ఉన్నత స్థానాలకు చేరుకోలేకపోయారు. చాలామంది డ్రాపవుట్లుగా మిగిలి పోయారు. మధ్యతరగతి ప్రజలు పిల్లల చదువుల కోసం రుణభారంలో కూరుకుపోవడం సర్వసాధారణమై పోయింది. ఆ పరిస్థితిని 'నాడు–నేడు' కార్యక్రమం చక్కదిద్దిందనేది మన కళ్లముందటే కదలాడుతున్న చరిత్ర.

పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంతోనే ఆగిపోలేదు. పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంగ్లిషు మీడియంతోపాటు సీబీఎస్ఇ సిలబస్‌ను కూడా ప్రవేశపెట్టారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువేనని ప్రకటించిన జగన్‌మోహన్‌రెడ్డి ఆ ఆస్తి విలువను అనేక రెట్లు పెంచడానికి అవసరమైన అన్ని చర్యలను చేపట్టారు. అప్పటికే కనాకష్టం మీద ప్రైవేట్ స్కూళ్లలో పిల్లల్ని చదివిస్తున్న తల్లులను నిరుత్సాహపరచకుండా 'అమ్మ ఒడి' పథకాన్ని వారికి కూడా వర్తింపజేశారు. ఇంగ్లిషు మీడియంలోకి పిల్లలు సులభంగా ప్రవేశించడానికి వీలుగా ఒకటి నుంచి పదో క్లాసు వరకు ద్విభాషా పాఠ్యపుస్తకాలను అందరికీ అందజేస్తున్నారు. 'విద్యాకానుక' కింద పాఠ్య పుస్తకాలతోపాటు మూడు జతల యూనిఫాం, నోట్‌బుక్కులు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, బూట్లు, బెల్టును కూడా స్కూళ్లు తెరిచే తొలిరోజు నాటికే ఉచితంగా అందజేస్తున్నారు.

పేదలు, మధ్యతరగతి ప్రజల మీది నుంచి పిల్లల చదువు భారాన్ని పూర్తిగా తొలగించి జగన్ ప్రభుత్వం తన భుజాలపైకి ఎత్తుకున్నది. ఇంగ్లిష్ మీడియంతోపాటు మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలు ముందడుగు వేయడం కోసం డిజిటల్ బోధనా విధానాన్ని ప్రభుత్వ స్కూళ్లలో విస్తృతంగా ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 8వ తరగతి నుంచి ఆపైన చదివే విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేసింది. పాఠ్యాంశాల్లో తమ ప్రావీణ్యాన్ని మరింత మెరుగుపరచుకోవడం కోసం ట్యాబ్‌ల ద్వారా ఖరీదైన 'బైజూస్' కంటెంట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆరు నుంచి పదో క్లాస్ వరకు అన్ని తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేసింది.

ఒక్క ఉదాహరణ చాలు – చంద్రబాబు పరిపాలనా కాలంలో మొత్తం పాఠశాల విద్యార్థుల్లో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య 50 శాతానికి పడిపోయింది. ఆ యాభై శాతం మంది కూడా మరో గత్యంతరం లేక మిగిలిపోయినవారే! నాలుగేళ్లలో అది 60 శాతానికి పెరిగింది. 'అమ్మ ఒడి' కూడా అందుతున్న నేపథ్యంలో పెద్దక్లాసు పిల్లలు మధ్యలో స్కూల్ మారడం ఇష్టంలేక ఉండిపోతున్నారు. లేకుంటే ఈ శాతం మరింత పెరిగేది. ఒకటి నుంచి ఎనిమిదో క్లాస్ వరకు లెక్కిస్తే చేరికలు చంద్రబాబు హయాంలో 75 శాతం గరిష్ఠంగా ఉండగా ఇప్పుడది 100 శాతాన్ని దాటింది. అంటే హౌస్‌ఫుల్, ఎక్స్‌ట్రా బెంచ్ అన్నమాట! జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలు ఉన్నత విద్యారంగాన్ని ఉద్దీపనం చేశాయి. ఎంతగా అంటే జాతీయ స్థాయిలో ఉన్నత విద్యారంగం చేరికల్లో 3.8 శాతం పెరుగుదల ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 14.81 శాతం నమోదైంది. ఇది చాలు పరిస్థితిని అర్థం చేసుకోవడానికి! 2018–19లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా 37 వేలమందికి ఉద్యోగాలు లభిస్తే 2022–23లో ఒక లక్షా 20 వేలమందికి ఉద్యోగాలు లభించాయి. చేరికల్లోనూ, నియామకాల్లోనూ నాలుగేళ్లలో నాలుగు రెట్లు ప్రగతి.

'మేం బాలికలం, ఈ ప్రపంచాన్ని ఏలడానికి సిద్ధంగా ఉన్నామ'ని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన యువజన సదస్సులో ఏపీ బాలిక రాజేశ్వరి సభావేదిక మీది నుంచి ప్రకటించింది. ఈ ప్రకటన హాజరైన సభికులను ముగ్ధుల్ని చేసింది. రాజేశ్వరి ఏపీలోని నంద్యాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని. ఆంగ్లభాషలో అనర్గళంగా, నిర్భయంగా అంతర్జాతీయ వేదికపై మాట్లాడటం చాలామంది గమనించి ఉండవచ్చు. మరో ఏపీ బాలిక షేక్ అమ్మజాన్ కూడా అంతే ధాటిగా మాట్లాడి ఆకట్టుకున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నాలుగేళ్లలో ప్రారంభమైన విద్యా విప్లవం రాజేశ్వరి, అమ్మజాన్ వంటి వందలాదిమంది పేదింటి బిడ్డల్ని నాయకత్వ శ్రేణుల్లో నిలబెట్టింది.

ఆధిపత్య శక్తులు లేదా పెత్తందారీ వర్గాలు ఏరకమైన విప్లవాన్నీ సహించవు. విద్యావిప్లవాన్ని కూడా సహించలేదు. ఇంగ్లిషు మీడియం ప్రవేశపెట్టినప్పుడే సాంస్కృతిక దాడికి పూనుకున్నారు. దీన్ని తెలుగు భాషపై జరుగుతున్న దాడిగా చిత్రించేందుకు చంద్రబాబు – యెల్లో మీడియా తెగ ప్రయాసపడ్డారు. తమ పిల్లల్ని ఇంగ్లిష్ మీడియంలో చదివిస్తూ పేదల పిల్లల్ని మాత్రం తెలుగు మీడియంలోనే చదవాలని శాసిస్తున్న పెత్తందారీ శక్తుల అంతరంగాన్ని జనం గమనించారు. ప్రభుత్వ బడుల్లో ఐబీ సిలబస్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నాలపై కూడా యెల్లో మీడియా అవాకులు చెవాకులు పేలడం తాజా ఉదాహరణ.

ఇప్పుడు సర్వహంగులతో తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లపై పెత్తందారుల కన్ను పడింది. పొరపాటున అధికారంలోకి వస్తే ఈ స్కూళ్ల నిర్వహణను నారాయణ సంస్థలకు అప్పగించే ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నారు. అప్పుడిక నారాయణకు ఫీజులు చెల్లించి చదువుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడతాయి. అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వ స్కూల్ భవనాలనూ, స్థలాలనూ నారాయణకు అప్పగించే ప్రయత్నం జరిగింది. మరోసారి చంద్రబాబు గెలిచి ఉంటే పేద పిల్లలకు చెట్టుకింది చదువులే మిగిలి ఉండేవి.

ఈ పరిస్థితి ఒక్క విద్యారంగానికే పరిమితమైనది కాదు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టుకున్న వైద్యం, వ్యవసాయ రంగాలపై కూడా పెత్తందారీ శక్తులు కన్నేస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు భిన్న ప్రయోజనాల పట్ల వైరుద్ధ్యంగా, ఆ వైరుద్ధ్యం పోరాటంగా రూపుదిద్దుకున్నాయి. పేదల సంక్షేమాన్ని గాలికొదిలేసి పెత్తందార్లను మేపే విధానం చంద్రబాబు పార్టీది. ఆయన పద్నాలుగేళ్ల పాలనలో అనేకమార్లు రుజువైన నగ్నసత్యమిది. పెత్తందారీ శక్తుల కరదీపికగా యెల్లో మీడియా పనిచేస్తున్నదని కూడా

ఇప్పుడు సర్వహంగులతో తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లపై పెత్తందారుల కన్ను పడింది. పొరపాటున అధికారంలోకి వస్తే ఈ స్కూళ్ల నిర్వహణను నారాయణ సంస్థలకు అప్పగించే ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నారు. అప్పుడిక నారాయణకు ఫీజులు చెల్లించి చదువుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడతాయి. అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వ స్కూల్ భవనాలనూ, స్థలాలనూ నారాయణకు అప్పగించే ప్రయత్నం జరిగింది. మరోసారి చంద్రబాబు గెలిచి ఉంటే పేద పిల్లలకు చెట్టుకింది చదువులే మిగిలి ఉండేవి.

ఈ పరిస్థితి ఒక్క విద్యారంగానికే పరిమితమైనది కాదు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టుకున్న వైద్యం, వ్యవసాయ రంగాలపై కూడా పెత్తందారీ శక్తులు కన్నేస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు భిన్న ప్రయోజనాల పట్ల వైరుద్ధ్యంగా, ఆ వైరుద్ధ్యం పోరాటంగా రూపుదిద్దుకున్నాయి. పేదల సంక్షేమాన్ని గాలికొదిలేసి పెత్తందార్లను మేపే విధానం చంద్రబాబు పార్టీది. ఆయన పద్నాలుగేళ్ల పాలనలో అనేకమార్లు రుజువైన నగ్నసత్యమిది. పెత్తందారీ శక్తుల కరదీపికగా యెల్లో మీడియా పనిచేస్తున్నదని కూడా పలుమార్లు రుజువైంది. బలహీనవర్గాల నుంచి ఎదిగిన నాయకులపై హీనంగా, అవమానకరంగా బ్యానర్ వార్తలు వండి వార్చిన నేపథ్యం ఈ మీడియాది. కనుక పేద ప్రజలు, బలహీనవర్గాలు, మహిళల సాధికారత లక్ష్యంగా ప్రత్యామ్నాయ ఎజెండాను భుజాన వేసుకున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఏ మాత్రం సహించే స్థితిలో రాష్ట్రంలోని పెత్తందార్ల పార్టీ, వారి మీడియా లేదన్నది ఒక బహిరంగ రహస్యం.


పలుమార్లు రుజువైంది. బలహీనవర్గాల నుంచి ఎదిగిన నాయకులపై హీనంగా, అవమానకరంగా బ్యానర్ వార్తలు వండి వార్చిన నేపథ్యం ఈ మీడియాది. కనుక పేద ప్రజలు, బలహీనవర్గాలు, మహిళల సాధికారత లక్ష్యంగా ప్రత్యామ్నాయ ఎజెండాను భుజాన వేసుకున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఏమాత్రం సహించే స్థితిలో రాష్ట్రంలోని పెత్తందార్ల పార్టీ, వారి మీడియా లేదన్నది ఒక బహిరంగ రహస్యం.

రాష్ట్ర రాజకీయ పోరాటాల అంతస్సారం ఇదే. పెత్తందారీ వర్గాలు, పేదల ప్రయోజనాలకు మధ్య వైరుద్ధ్యం, పోరాటం. ఈ సారాన్ని పేదలు, బలహీనవర్గాల ప్రజలు గ్రహించారు గనుకనే చంద్రబాబు కూటమికి భవిష్యత్తుపై బెంగ పట్టుకున్నది. అన్నిరకాల అవకాశవాద పొత్తుల కోసం అర్రులు చాస్తున్నది ఈ బెంగతోనే! ఈ నేపథ్యంలో వచ్చిన అవినీతి కేసును సానుభూతి కోసం ఉపయోగించుకునేందుకు ఆ కూటమి పడరాని పాట్లు పడుతున్నది. కానీ, జనస్పందన శూన్యం. అవినీతిలో చంద్రబాబు పాత్రపై ప్రాథమిక ఆధారాలున్నాయని న్యాయస్థానాలు కూడా భావించడంతో వారు ఆశించిన సానుభూతి రావడం లేదు. కనీసం తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యులు సైతం వీధుల్లోకి రాని దైన్యం ఆ పార్టీని వెన్నాడుతున్నది. కేవలం చంద్రబాబు సొంత సామాజికవర్గం యువతీ యువకుల్ని రెచ్చగొట్టడం ద్వారా అక్కడక్కడా ప్రదర్శనలు చేసి మమ అనిపిస్తున్నారు. నిజానికి యాభయ్యేళ్లకు పూర్వం వరకు ప్రగతిశీల భావాలతో పరుగులీసిన సామాజిక వర్గమే అది. కానీ చంద్రబాబు బ్రాండ్ స్వార్థ సంకుచిత రాజకీయాలు, యెల్లో మీడియా పెద్దల అవసరాల కోసం జనజీవన స్రవంతి నుంచి ఆ పాయను వేరుచేసి ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నారు.

vardhelli1959@gmail.com

అక్షరాల... టైమ్ ట్రావెల్!

ఒక జాతి, ఒక భాష, ఒక సంస్కృతి... చిరంతనంగా నిలవాలంటే సాహిత్యం సుసంపన్నంగా వెలగాలి. ముద్రణ లేని రోజుల్లో మౌఖికం, తాళపత్ర బంధితంగానే మిగిలిన అపారమైన, అపురూప సాహిత్యాన్ని ఆ తర్వాత పుస్తక రూపంలో అందరికీ దగ్గర చేసి, అక్షరాస్యతా ఉద్యమంలో భాగమైన పుణ్యమూర్తులైన ప్రచురణకర్తలు ఎందరెందరో! ఆధ్యాత్మిక సాహిత్యానికి సంబంధించి ఇవాళ వందేళ్ళ గోరఖ్‌పూర్ గీతాప్రెస్ గురించి ఎంతో వింటుంటాం, చూస్తుంటాం. కానీ, అంత కన్నా కొన్ని దశాబ్దాల ముందే ఒక తెలుగు ప్రచురణ సంస్థ అంతకు మించిన భాషా, సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవ చేసిందని ఈ తరంలో ఎంత మందికి తెలుసు? తెలుగు ప్రచురణల ద్వారా అక్షర యాగం చేసి, మన జాతి సాహితీ సంస్కృతులకు ఎనలేని సేవ చేసిన సంస్థ – వావిళ్ళ సంస్థ. ఇప్పటికి దాదాపు 170 ఏళ్ళ క్రితం... 1854లోనే పుస్తక ప్రచురణ రంగంలో ప్రవేశించి, అఖండ విజయం సాధించిన మహనీయులు వావిళ్ళ వారు. పురాణాలు, ప్రబంధాలు, స్తోత్రాలు, వేదాంత శాస్త్రాలు, శతకాలు, వ్రతకల్పాలు, వ్యాకరణాలు, నిఘంటువులు... ఇలా వారు ప్రచురించనిది లేదు. అనేక తాళపత్ర గ్రంథాలనూ, చేతిరాతలనూ, ప్రాచీన కావ్యాలనూ పండితులతో పరిష్కరింపజేసి, సవివరమైన పీఠికలతో సప్రామాణికంగా అందించిన ప్రచురణకర్తలు, కవిపండిత పోషకులు, దేశభక్తులు వారు.



సంస్థాపకులు వావిళ్ళ రామస్వామి శాస్త్రి సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలకు చేసిన సేవ అనుపమానం. ఆరు పదులైనా నిండక ముందే ఆయన పరమపదిస్తే, అనంతరం ఆయన కుమారుడు వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రులు ఆ కృషిని కొనసాగించారు. తండ్రి నాటిన మొక్కను మహావృక్షంగా పెంచారు. తెలుగుకే కాదు... సంస్కృత, తమిళ, కన్నడ భాషా రచనల్ని కూడా ప్రచురించి, ఆ సాహిత్యాలకు విశేష సేవలందించారు. తెలుగులో 'త్రిలిఙ్గ', ఇంగ్లీషులో 'ఫెడరేటెడ్ ఇండియా', తమిళంలో మహాకవి సుబ్రహ్మణ్య భారతి సహకారంతో 'బాల వినోదిని' మాసపత్రిక... ఇలా పలు పత్రికలూ నడిపారు. ఇవాళ్టికీ వావిళ్ళ వారి ప్రచురణ అంటే ప్రామాణికతకూ, సాధికారికతకూ, సాహితీ విలువలకూ ఐఎస్ఐ మార్క్. ముద్రణ దశలోని ప్రూఫ్ గ్యాలీలను తమ ప్రెస్ బయట అంటించి, ప్రచురిస్తున్న పుస్తకంలో అక్షర దోషం పట్టుకుంటే తప్పుకు ఇంత చొప్పున డబ్బులిస్తామని వావిళ్ళ వారు ధైర్యంగా ప్రకటించేవారని పాత తరంవారు చెప్పేవారు. అందుకే, ప్రస్తుతం పలు సంస్థలు చలామణీలోకి తెస్తున్న అనేక పాత పుస్తకాల కొత్త ప్రింట్లు వావిళ్ళ ప్రతులకు సింపుల్ జిరాక్స్ కాపీలే! ఈ తరం పాఠకులకు వావిళ్ళ సంస్థ కృషిని పరిచయం చేయాల్సిన పరిస్థితుల్లో, అదే లక్ష్యంగా వచ్చిన పుస్తకం–'వావిళ్ళ సాహితీ వికాసం.'

సాంకేతిక విద్యానైపుణ్యం పుష్కలంగా ఉండి, కేంద్ర ప్రభుత్వ అధికారిగా సేవలందించి పదవీ విరమణ చేసిన డాక్టర్ వి.వి. వేంకటరమణ ఈ పుస్తక రచయిత. కంప్యూటర్ విజ్ఞానం నుంచి కావ్యకంఠ వాశిష్ఠ గణపతిముని రచనల దాకా వివిధ అంశాలపై ఇప్పటికే 15 ప్రామాణిక రచనలు చేసిన నిరంతర జిజ్ఞాసి. ఆయన పుష్కర కాలం శ్రమించి, పరిశోధించి మరీ చేసిన రచన ఇది. దాదాపు 700 పేజీల పుస్తకంలో ఎన్నో తెలియని విషయాలనూ, ఇంతకు ముందెన్నడూ చూడని చిత్రాలనూ అందించారు. వెయ్యికి పైగా వావిళ్ళ ప్రచురణల్ని పట్టికలు, తేదీలతో సహా పాఠక లోకం ముందుంచారు. ప్రపంచంలో ముద్రణారంభం, బ్రిటీషు కాలంలో మన దేశంలో ముద్రణ, మద్రాసులో ముద్రణ తొలినాళ్ళు, పుదూరు ద్రావిడులైన వావిళ్ళవారు ముద్రణా రంగంలోకొచ్చిన తీరు, వారు నడిపిన పత్రికలు, చేసిన సాహిత్య సేవ, అప్పట్లో జరిగిన వాదవివాదాలు, వావిళ్ళపై వచ్చిన ప్రత్యేక సంపుటాల విశేషాలు... ఇలా ఈ పుస్తకం ఓ సమాచార గని. 'కన్యాశుల్కం' రచన గురజాడదా? గోమఠం శ్రీనివాసాచార్యులదా? అంటూ అప్పట్లో వావిళ్ళ చుట్టూ నడిచిన వివాదం ఆసక్తిగా చదివిస్తుంది. తండ్రి ఆరంభించిన 'ఆది సరస్వతీ నిలయం' నుంచి కుమారుడు నడిపిన వావిళ్ళ ప్రెస్ దాకా, ఆ తర్వాత జరిగిన చరిత్రకు అద్దం ఈ రచన. అలా ఇది వావిళ్ళ వారు చేసిన బృహత్తర యజ్ఞంపై ఓ అరుదైన లో చూపు. బోలెడుశ్రమతో ఈ రచనలో పునర్ముద్రించిన వావిళ్ళ వారి ప్రచురణల ముఖచిత్రాలు, ఫోటోలు, వార్తల్ని చూస్తూ పేజీలు తిప్పినా ఇది అక్షరాలా 170 ఏళ్ళ టైమ్ ట్రావెల్!

– రెంటాల జయదేవ

(నేడు నెల్లూరులో 'వావిళ్ళ సాహితీ వికాసం' ఆవిష్కరణ)


ఆ కాలమానం కొలతలెలా?

విశ్లేషణ



కె.బి. గోపాలం

చంద్రయాన్ –3 విజయవంతం కావడంతో చందమామపై మానవాళి పరిశోధనలో మరో ముందడుగు పడినట్లయింది. 2025 సంవత్సరం నాటికి మళ్ళీ మనుషులు చంద్రుని మీద దిగే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అక్కడ పరిశోధన కేంద్రాలను స్థాపించాలని కూడా ప్రణాళికలు తయారవుతున్నాయి. వాటిలో నేరుగా మనుషులు ఉండకపోవచ్చు. కానీ మరమనుషులు తప్పకుండా ఉంటారు. ఆ యంత్రాలు అక్కడ బయట తిరిగి ఖనిజ వనరులను గురించి పరిశీలనలు, పరిశోధనలు కొనసాగిస్తాయి. వాటి కొరకు మనుషులు కూడా అప్పుడప్పుడు అక్కడికి వెళ్లి వస్తుంటారు. అంటే, భూమి మీద లాగే అక్కడ కూడా కార్యక్రమాలన్నీ ఒక కాల మానం ప్రకారం పద్ధతిగా జరగవలసిన అవసరం వస్తుందన్నమాట! అందుకే చంద్రుని మీద కాలాన్ని లెక్కించడం ఎలా అనేది ఇప్పుడు మానవాళి ముందున్న ముఖ్యమైన ప్రశ్నగా నిలిచింది.



అపోలో వ్యోమగాములు చంద్రగోళం మీద దిగారు. తమ పని తాము ముగించి తిరిగి వచ్చేశారు. అక్కడ వారికి కాలం కొలతలతో అవసరం రాలేదు. కానీ శాశ్వతంగా అక్కడి కేంద్రాలు ఉంటాయంటే మాత్రం, తప్పకుండా కాలం లెక్కలు అవసరం అవుతాయి. భూమి మీద ఏదో ఒక ప్రాంతంలో ఉన్న పద్ధతిలోనే సమయాన్ని లెక్కించే పద్ధతిని అక్కడ కూడా అనుసరించవలసి ఉంది. ఈ మాట అనడానికి సులభంగానే ఉన్నా... అటు సాంకేతిక పరంగానూ, ఇటు రాజకీయపరంగానూ ఇది గొప్ప సమస్యగా ఉంది. అసలు చంద్రుని మీద కాలం లెక్కకు ఆధారం ఏమిటి?

భూమి మీద ఒక సెకండ్ అంటే ఎంతో తెలుసు. అందరూ తెలుసు అనుకుంటున్నారు కానీ అసలు లెక్క ఒకటి ఉంది. అది అంత సులభంగా తలకెక్కదు. ఎక్కినా మన దినసరి జీవితంలో దాన్ని వాడే అవకాశం ఉండదు. ఒక గడియారాన్ని సరైన సమయానికి మార్చాలన్నా, అంటే సెట్ చేయాలన్నా మరి ఏ పని చేయాలన్నా ఒక పద్ధతి అవసరం. భూమి మీద మనకు ఆ పద్ధతి అలవాటయింది. మానవుల శరీరాలు కూడా ఆ పద్ధతి ప్రకారమే పనిచేస్తున్నాయి.

భూమి తన చుట్టు తాను తిరిగే కాలం మనకు తెలుసు. అది సూర్యుని చుట్టూ తిరిగే సమయం కూడా తెలుసు. వీటి ఆధారంగానే మన కాలం కొలతలు కొనసాగుతున్నాయి. చంద్రగోళం మాత్రం తన చుట్టూ తాను, భూమితో పోలిస్తే, చాలా నెమ్మదిగా తిరుగుతుంది. ఆ గోళం మీద కొంత ప్రాంతం వెలుగు లేకుండానే ఎక్కువ కాలం ఉండిపోతుంది. చంద్రగోళం ఒకసారి తాను తన చుట్టూ తిరగడానికి 29.5 భూమి దినాలు పడుతుంది. చంద్రగోళం తిరుగుతున్నట్టు భూమి మీద మనకు కనిపించదు. మనకు ఎప్పుడూ చంద్రుని మీది ఒక దిక్కు మాత్రమే కనపడుతుంది. ఇది ముఖ్యంగా గమనించవలసిన విషయం. చంద్రగోళం తను తిరుగుతున్న వేగంతోనే భూమి చుట్టూ కూడా తిరుగుతుంది. కనుక ఎప్పుడూ ఆ గోళం మీద ఒక భాగం మాత్రమే మనకు కనబడుతుంది. ఇది అర్థం చేసుకోవడానికి కొంత ప్రయత్నం అవసరం.

మనకు భూమి మీద సూర్యోదయం, అస్తమయం లాంటి కొలతలు ఉన్నాయి. చంద్రుని మీద ఈ కొలతలు వేరుగా ఉంటాయి. అంటే చంద్రగోళం మీద కాలం కొలతలు అంత సులభంగా కుదరవు అని అర్థం. కనుకనే వాటి గురించి పరిశోధకులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

చంద్రగోళం మీదకి బహుశా మన దేశం వాళ్లు కూడా వెళతారు. మరెన్నో దేశాల వాళ్ళు వెళతారు. కనుక అందరికీ అంగీకారమయ్యే లెక్కలు రావాలి. అక్కడికి వెళ్లిన అంతరిక్ష యాత్రికులు, తాము ఏ సమయంలో, ఏ ప్రదేశంలో, ఎంతకాలం పాటు ఉన్నాము అన్న సంగతులను లెక్క వేసుకోగలగాలి. భూమి మీద ఇటువంటి ఏర్పాట్లు ఇప్పటికే ఉన్నాయి. కొత్త కదలిక వేగాల ఆధారంగా చంద్రుని మీద కూడా ఇటువంటి కొలతలు రావాలి. ఇందుకు కావలసిన సాంకేతిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి అంటున్నారు పరిశోధకులు.

మొత్తం మీద కొత్త రకం కాలం కొలతలు వచ్చేస్తున్నాయి అని మాత్రం అర్థం చేసుకోక తప్పదు. మానవ చరిత్ర మొత్తం మీద ఒక పద్ధతి కొనసాగింది. ఇప్పుడు మరో మరో పద్ధతీ వస్తున్నదని అంటున్నారు పరిశోధకులు.

వ్యాసకర్త ప్రముఖ సైన్స్ రచయిత | 98490 62055

సుఖ జీవన చిత్రం

జన జీవనం ప్రధానంగా వ్యవసాయాధారితమై సాగే ప్రాంతంలో, నిత్యం నీటితో కళకళలాడుతూ ప్రవహిస్తూండే నది ఉండడాన్ని మించిన సౌభాగ్యం కర్షకుడికి వేరే ఏదీ ఉండదు. ఒక్క కర్షకుడనే కాకుండా, వ్యవసాయేతర వృత్తిని నమ్ముకుని జీవించే ఇతర వృత్తుల వారికి కూడా చెంతనే 'నిత్యము యెడతెగక పారుయేరు' లేని ఊరిలో నివసించడం కుదరని పని అని శతాబ్దాల క్రితమే చెప్పాడు 'సుమతి శతక' కర్తయైన బద్దెన. అదలా ఉండగా, ఊరిలోని సకల జనానికీ అన్నప్రదాత కర్షకుడే కాబట్టి, నిత్యం నీటితో కళకళలాడుతూ పారే ఏరూ, కంఠం చుట్టూ పట్టెడ నుండి గంటల శబ్దాన్ని గణగణలాడించుకుంటూ నాగలిని లాగే ఎద్దులూ ఏ ఆటంకమూ లేకుండా సాగుతున్నంత కాలం ఊరిలో జనుల సౌభాగ్యానికి లోటు ఉండదన్నది పరమ సత్యం. ఈ ఆహ్లాదకరమైన, అభిలషణీయమైన స్థితినే క్రీ.శ. 16వ శతాబ్దానికి చెందిన తెనాలి అన్నయ అనే కవి 'ఏరెద్దు సాగడం' అనే అందమైన, భావగర్భితమైన పద బంధంలో ఇమిడ్చి చెప్పాడు తన రచనయైన 'సుదక్షిణా పరిణయము' అనే కావ్యం ద్వితీయాశ్వాసంలోని ఈ క్రింది కందపద్యంలో.

ఏరెద్దు సాగి ముడిపడి
కోరం దగి కొడుకు లనగ గూతు లనంగా
దోరం బగు సంసారము
సారము గాకున్న గడు నసారము గాదే!

ఏటి ప్రవాహం, ఎద్దుల కష్టం ఏ అడ్డంకీ లేకుండా ఏటెల్లకాలం సజావుగా కొనసాగుతూ, కొడుకులు కూతుళ్ళతో ఇల్లు కళకళలాడుతూ ఉండేదే సంసారం అనబడుతుంది కాని అలా లేనిది సంసారమెలా గవుతుంది? 'అసారము' అనగా ఏ ముద్దూ ముచ్చటలకు నోచుకోని స్థితిలో రోజులు గడుస్తూ, సారహీనమైనదిగా మిగిలిపోతుంది కదా! అని పై పద్యం భావం. సులభంగా అర్థమయ్యే మాటలతో ఒక ఆహ్లాదకరమైన తెలుగింటి గ్రామీణ ఉమ్మడి కుటుంబపు సుఖ సంసార చిత్రాన్ని కళ్ళ ముందు మెదిలేలా చేసే పద్యం ఇది అనడంలో సందేహించాల్సింది లేదు కదా!

– భట్టు వెంకటరావు

జ్యోతిర్మయం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, భాద్రపద మాసం, **తిథి:** శు.నవమి ఉ.5.56 వరకు, తదుపరి దశమి రా.3.51 వరకు, **నక్షత్రం:** పూర్వాషాఢ ఉ.10.36 వరకు, తదుపరి ఉత్తరాషాఢ, **వర్జ్యం:** సా.6.11 నుండి 7.42 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.16 నుండి 5.06 వరకు, **అమృతఘడియలు:** రా.3.11 నుండి 4.44 వరకు; **రాహుకాలం:** సా.4.30 నుండి 6.00 వరకు· **యమగండం:** ప.12.00 నుండి 1.30 వరకు· **సూర్యోదయం:** 5.52· **సూర్యాస్తమయం:** 5.54·

కవితను జైల్లో పెట్టి ఎన్నికలు గెలవాలని...

- సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ కలిసి కొత్త డ్రామాకు తెరలేపారు: రేవంత్ రెడ్డి
- దిగజారుడు రాజకీయాలకు బీఆర్ఎస్, బీజేపీ కంకణం
- బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు వేరు కాదు
- టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలని డిమాండ్


పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్నికల్లో గెలవడానికి సీఎం కేసీఆర్ కన్న కూతురిని కూడా జైలుకు పంపేందుకు సిద్ధమయ్యారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందంలో భాగంగానే ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి రెండు నెలలు జైలులో పెట్టి ఎన్నికలు గెలవాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్, ప్రధాని మోదీ ఇద్దరూ కలిసి కొత్త డ్రామాకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. వచ్చే నెలలో కవితను అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపి.. అదే సానుభూతితో ఎన్నికల్లో గెలవాలన్న ప్రణాళికలో ఆ రెండు పార్టీలున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, కవితను అరెస్టు చేయడం పెద్ద డ్రామా అని.. దీని గురించి ఆలోచించొద్దని ప్రజలను కోరారు. ఆ మధ్య కేటీఆర్ ఢిల్లీ వచ్చి చీకట్లో అమిత్ షాను కలిసి వెళ్లారని.. ఆ తర్వాత ప్రణాళికను అమలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ విడుదల చేశాక దానిపై ఎలాంటి చర్చ జరగకుండా ఉండేందుకు కవితకు ఈడీ నోటీసులు ఇవ్వడం... ఢిల్లీకి పిలవడం.. అరెస్టు చేయడం.. లాంటివన్నీ చేసి తమ పార్టీ అభ్యర్థుల ప్రకటనకు ప్రచారం రాకుండా చూసేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు వేర్వేరు కాదని.. ఈ మూడు పార్టీలు వేర్వేరు రూపాల్లో ఉన్నా కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు వీళ్లందరిదీ ఒకటే కూటమి అని రేవంత్ చెప్పారు.

కొత్త కమిషన్‌ను నియమించాలి

గ్రూప్–1 పరీక్షల పేరుతో లక్షలాది మంది యువకుల జీవితాలతో చెలగాటమాడారని రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు నిర్వహించడంతో హైకోర్టు ప్రిలిమ్స్ పరీక్షలు రద్దు చేయడమనేది కేసీఆర్ ప్రభుత్వానికి, బీఆర్ఎస్ పార్టీకి అవమానమని అన్నారు. తక్షణమే టీఎస్‌పీఎస్సీని రద్దుచేసి పారదర్శకంగా కొత్త కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు, యువతకు బాసటగా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ వీధుల్లోకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లోకి వచ్చే ఇతర పార్టీల నాయకులకు వారి అనుభవానికి తగ్గట్టు వారికి అవకాశాలు ఇస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, అభివృద్ధిని కోరుకుంటున్నారని... కాంగ్రెస్ అధికారంలోకి రావడం అనేది ప్రజలకు తక్షణ అవసరమని చెప్పారు.

ముదిరాజ్‌లకు ఒక్క సీటు కేటాయించరా?

'ముదిరాజ్‌లు బీసీల్లో అత్యధికంగా జనాభా ఉన్న సామాజిక వర్గం. బీఆర్ఎస్ వారికి కనీసం ఒక్కసీటైనా కేటాయించిందా? వాళ్లు తెలంగాణ ప్రజలు కారా? కేసీఆర్‌కు ఒక ముదిరాజ్ నాయకుడితో పంచాయితీ ఉండొచ్చు... అది వాళ్ల మధ్య ఉన్న వ్యక్తిగత వైరం.. అంతమాత్రాన మొత్తం ముదిరాజ్‌ల్లో కనీసం ఒక్కరికైనా ప్రాతినిధ్యం ఇవ్వకుండా ఎలా ఉంటారు? కురుమలకు కూడా ఒక్క స్థానాన్నీ ఇవ్వలేదు'అని రేవంత్ ప్రశ్నించారు. ముదిరాజ్‌లు, కురుమలకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలను సంతృప్తిపరిచేలా కాంగ్రెస్ జాబితా ఉంటుందని తెలిపారు. ఏదేనీ సామాజికవర్గానికి ప్రాతినిధ్యం కల్పించలేకపోతే వారికే మొదట నామినేటెడ్ పదవులు ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చారు.

మా కోటా మాకివ్వాల్సిందే

- కాంగ్రెస్ బీసీ నేతల డిమాండ్
- గళాన్ని వినిపించేందుకు నేడు గాంధీభవన్‌లో సమావేశం
- హాజరుకానున్న వీహెచ్, పొన్నాల, యాష్కీ, మహేశ్‌గౌడ్

సాక్షి, హైదరాబాద్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో తమకు తగిన ప్రాధాన్యమివ్వాల్సిందేనని కాంగ్రెస్ బీసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. మరోమారు తమ గళాన్ని వినిపించేందుకు ఆదివారం కాంగ్రెస్ బీసీ నేతలు గాంధీభవన్‌లో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నేతలు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మధుయాష్కీగౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, మహేశ్‌కుమార్ గౌడ్, సురేశ్‌షెట్కార్, పొన్నం ప్రభాకర్, కొండా మురళీ, సురేఖ, ఎర్ర శేఖర్ తదితరులు హాజరవుతారని ఏఐసీసీ ఓబీసీ విభాగం జాతీయ సమన్వయకర్త కత్తి వెంకటస్వామి శనివారం విలేకరులకు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో లోక్‌సభ నియోజకవర్గానికి రెండు స్థానాలు చొప్పున 34 అసెంబ్లీ స్థానాలను బీసీలకు కేటాయించే అవకాశముందని తెలుస్తోంది. ఇందుకోసం బీసీ నేతల జాబితాను టీపీసీసీ రూపొందించింది. ఈ జాబితాలో 40–42 మంది పేర్లుండగా, ఇందులో కనీసం 34 మందికి కచ్చితంగా టికెట్లు ఇవ్వాలని యోచిస్తోంది. ఇటీవల జరిగిన స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో చర్చించిన అనంతరం 10 మంది పేర్లను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపాలని, మిగిలిన పేర్లపై తదుపరి సమావేశాల్లో చర్చించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

స్క్రీనింగ్ కమిటీ పరిశీలన కోసం ప్రతిపాదించిన పేర్లు ఇవీ...

పొన్నాల లక్ష్మయ్య (జనగామ), కొండా సురేఖ (పరకాల), మధుయాష్కీగౌడ్ (ఎల్బీనగర్), అంజన్‌కుమార్ యాదవ్ (ముషీరాబాద్), పొన్నం ప్రభాకర్ (హుస్నాబాద్), సురేశ్ షెట్కార్ (నారాయణఖేడ్), ఈరవత్రి అనిల్ (బాల్కొండ), ఎర్ర శేఖర్ (జడ్చర్ల), ఆది శ్రీనివాస్ (వేములవాడ), బి. మహేశ్‌కుమార్ గౌడ్ (నిజామాబాద్ అర్బన్), గంద్రత్ సుజాత (ఆదిలాబాద్), కాసుల బాలరాజు (బాన్సువాడ), కత్తి వెంకటస్వామి (వరంగల్ ఈస్ట్), నందికంటి శ్రీధర్ (మల్కాజ్‌గిరి), పోతంశెట్టి వెంకటేశ్ (భువనగిరి), కాటా శ్రీనివాస్ (పటాన్‌చెరు), గాలి అనిల్‌కుమార్ (నర్సాపూర్), అనిల్ కుమార్ యాదవ్ (ముషీరాబాద్), మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ (రామగుండం), ఎ. సంజీవ్ (మహబూబ్‌నగర్), కాటం ప్రదీప్‌కుమార్ (దేవరకద్ర), వాకిటి శ్రీహరి (మక్తల్), వీర్లపల్లి శంకర్ (షాద్‌నగర్), కడెంపల్లి శ్రీనివాస్ (షాద్‌నగర్), ఎం.వేణుకుమార్ (రాజేంద్రనగర్), ఎడవల్లి కృష్ణ (కొత్తగూడెం), నాగ సీతారాములు (కొత్తగూడెం), బీర్ల అయిలయ్య (ఆలేరు), నేరెళ్ల శారద (కరీంనగర్), జె.జైపాల్ (శేరిలింగంపల్లి), ఆనందరావుప్‌పాటిల్ (ముధోల్), అంబటి రాజేశ్వర్ (నిర్మల్), ఎం.చంద్రశేఖర్‌గౌడ్ (నిజామాబాద్ రూరల్), ఆంజనేయులు (నర్సాపూర్), కత్తి కార్తీక (దుబ్బాక), నగేశ్ ముదిరాజ్, సంగిశెట్టి జగదీశ్వరరావు (ముషీరాబాద్), మెట్టు సాయికుమార్ (గోషామహల్), లక్ష్మణ యాదవ్ (అంబర్‌పేట), ధర్మపురి సంజయ్ (నిజామాబాద్ అర్బన్).



కాంగ్రెస్‌లో 'సర్వే'ల పీటముడి!

▶ మొదటి పేజీ తరువాయి

28న లేదా 29న స్క్రీనింగ్ కమిటీ మరోమారు భేటీ అవుతుందని, అది ఢిల్లీలోనే జరిగే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు చెప్తున్నాయి. ఈ భేటీ తర్వాత మెజార్టీ స్థానాలపై ఏకాభిప్రాయం తీసుకుని, సీఈసీ ఆమోదంతో ఒకేసారి జంబో జాబితా విడుదల చేస్తామని అంటున్నాయి. కొంత ఆలస్యమైనా ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులను ఒకేసారి ప్రకటించడమే మేలనే అభిప్రాయంతో ఏఐసీసీ పెద్దలు ఉన్నారని వివరిస్తున్నాయి. ఈ క్రమంలో జాబితాల విడుదల వాయిదా పడే అవకాశమూ ఉందని పేర్కొంటున్నాయి. ఇక కాంగ్రెస్ టికెట్లు ఆశిస్తున్న నేతలు ఢిల్లీలో నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

ప్యారాచూట్లకు టికెట్లా?

స్క్రీనింగ్ కమిటీలో జరిగిన చర్చ ప్రకారం ప్యారాచూట్లకు ఈసారి కూడా పెద్ద సంఖ్యలోనే టికెట్లు వచ్చే అవకాశం ఉందన్న దానిపై కాంగ్రెస్‌లోని సీనియర్ ఆశావహులు రగిలిపోతున్నారు. ప్యారాచూట్లకు టికెట్లు ఇవ్వబోమని, పార్టీ కోసం పనిచేసిన వారికే ప్రాధాన్యమిస్తామని అగ్రనేత రాహుల్‌గాంధీ, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పలుమార్లు ప్రకటించారని గుర్తు చేస్తున్నారు. ఆ ప్రకారం దశాబ్దాలుగా పార్టీకి సేవ చేస్తున్న తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఉప్పల్, గద్వాల, దుబ్బాక, మహబూబ్‌నగర్, ఆసిఫాబాద్ సహా పలు చోట్ల ప్యారాచూట్లకు ఇచ్చిన ప్రాధాన్యం తమకు ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి సర్వేలు ఎలా అనుకూలంగా ఉంటాయని ప్రశ్నిస్తున్నారు. పార్టీ బలంగా ఉండటంతోనే సర్వేలు అనుకూలంగా చూపుతున్నాయని.. అందువల్ల పార్టీలో ముందునుంచీ ఉన్నవారికే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

వీరేశం చేరిక వాయిదా!

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరే కార్యక్రమం వాయిదా పడింది. ఆయన శనివారమే రాహుల్ లేదా ఖర్గే సమక్షంలో పార్టీలో చేరుతారని భావించారు. కానీ ఆ ఇద్దరు నేతలు అందుబాటులో లేనందున వీరేశంతోపాటు వెళ్లిన ఆయన ప్రధాన అనుచరులు మాత్రం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఈనెల 29న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో వీరేశంతోపాటు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని సమాచారం. అవకాశాన్ని బట్టి అగ్రనేతలు అందుబాటులో ఉంటే ఢిల్లీలోనే చేరికల కార్యక్రమం ఉంటుందన్న చర్చ జరుగుతోంది. కాగా వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ సంపత్ కుమార్, వ్యాపారవేత్త పి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు శనివారం ఢిల్లీలో రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

బీసీల హక్కుల కోసం ఎందాకైనా..


ఎమ్మెల్సీ కవితతో భేటీ అయిన ఆర్.కృష్ణయ్య. చిత్రంలో జూలూరు గౌరీశంకర్, వకుళాభరణం, ఎల్.రమణ, అల్లం నారాయణ, మాలోత్ కవిత, శంకర్‌నాయక్, వద్దిరాజు రవిచంద్ర తదితరులు

- ఎంపీ ఆర్.కృష్ణయ్యతో భేటీలో ఎమ్మెల్సీ కవిత స్పష్టీకరణ
- 26న జలవిహార్‌లో జరిగే బీసీ సంఘాల సభకు సంఘీభావం

సాక్షి, హైదరాబాద్: చట్ట సభల్లో బీసీలు, బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు బీసీ కుల గణన చేపట్టాలనే డిమాండ్‌తో ఈ నెల 26న బీసీ సంఘాలు నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చట్ట సభల్లో బీసీల వాటా, హక్కుల కోసం జరిగే ఉద్యమానికి తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ప్రకటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య శనివారం హైదరాబాద్‌లో కవితతో భేటీ అయ్యారు. బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎంపీలు మాలోత్ కవిత, బొర్లకుంట వెంకటేశ్ నేత, ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పల్లె రవికుమార్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి శాసనసభ సమావేశాల్లోనే 2014 జూన్‌లో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే బిల్లుపై తమ పార్టీ తీర్మానం చేసిందని కవిత గుర్తు చేశారు. నామినేటెడ్ పదవులు, మార్కెట్ కమిటీలు, పార్టీ పదవుల్లో బీసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించిందన్నారు.

తెలంగాణ నుంచే బీసీ ఉద్యమం: కృష్ణయ్య

కవితతో భేటీ అనంతరం బంజారాహిల్స్‌లోని ఆమె నివాసం వద్ద ఎంపీ కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నుంచే బీసీ ఉద్యమానికి శంఖారావం పూరిస్తామని ప్రకటించారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించటం, కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు, బీసీ కులగణన అనే మూడు డిమాండ్లతో తమ జాతీయ ఉద్యమం కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన మహిళా బిల్లును సవరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 26న జలవిహార్‌లో సదస్సు నిర్వహించిన తరువాత బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

రాహుల్‌కు బీసీల పక్షాన కృతజ్ఞతలు

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్



సాక్షి, హైదరాబాద్: మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరిగిన సందర్భంగా దేశంలోని బీసీల వాణిని బలంగా వినిపించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి బీసీల పక్షాన కృతజ్ఞతలు చెపుతున్నామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. బీసీల గురించి కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆలోచిస్తుందని రాహుల్ వ్యాఖ్యలు చెబుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీల కులగణనకు కట్టుబడి ఉందని చెప్పారు. మహిళాబిల్లుపై మోదీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ఎన్నికల్లోనే అమలయ్యేలా బిల్లు పెట్టేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, వీటి గురించి విన్న తర్వాత ప్రత్యర్థి పార్టీల మతిపోయిందని పేర్కొన్నారు. అమలు సాధ్యంకాని హామీలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఇవ్వబోదని, తెలంగాణలో అధికారం సాధించిన మూడు నెలల్లోనే ఈ ఆరు గ్యారంటీలను అమల్లోకి తెస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, 80 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వస్తామని మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

▶ మొదటి పేజీ తరువాయి


ప్రాథమిక స్థాయి తనిఖీలతోపాటు అన్ని జిల్లాల్లో ఎన్నికల శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేశామన్నారు. శాసనసభ ఎన్నికల కవరేజీ కోసం బీఆర్‌కేఆర్ భవన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన వెంటనే రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించి పరిశీలిస్తారని, బ్యాలెట్ పత్రాల ముద్రణ తర్వాత ఈవీఎంలకు ద్వితీయస్థాయి తనిఖీల(ఎస్ఎల్ఎఫ్)ను నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చే ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ నిర్వహిస్తారన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చే నెల తొలి వారంలో వచ్చే అవకాశం ఉందా? అని విలేకరులు ప్రశ్నించగా, షెడ్యూల్‌ను ఈసీ ప్రకటిస్తుందని బదులిచ్చారు.

జిల్లాల్లో చురుగ్గా ఏర్పాట్లు: అక్టోబర్ 4న తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన తర్వాత జిల్లాల్లో ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంటుందని వికాస్‌రాజ్ చెప్పారు. ఈవీఎంల పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు, ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులను గుర్తించి శిక్షణ ఇస్తామని తెలిపారు. నిబంధనల మేరకు ర్యాంపులు, విద్యుదీకరణ, టాయిలెట్లు వంటి కనీస సదుపాయాలు ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఉన్నాయా? లేవా? అని పరిశీలించామని, సదుపాయాలను కల్పించే ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. కేంద్ర బలగాలకు వసతి, రవాణా సదుపాయాలు కల్పించడంతోపాటు ఎంత మందిని సమస్యాత్మక ప్రాంతాల్లో నియమించాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

6.99 లక్షల మంది యువ ఓటర్లు: గత జనవరి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 15 లక్షల మంది కొత్త ఓటర్లు జాబితాలో చేరారని, వీరిలో 6.99 లక్షల మంది 18–19 ఏళ్ల యువ ఓటర్లు ఉన్నారని వికాస్‌రాజ్ తెలిపారు. లక్ష మంది దివ్యాంగ ఓటర్లను గుర్తించామన్నారు. 80 ఏళ్లపైబడిన, దివ్యాంగ ఓటర్లకు ఇంటి నుంచే బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. వచ్చే నెల 3 నుంచి 5 వరకు రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఫుల్ కమిషన్ పర్యటించనుందని ఆయన తెలిపారు. కమిషన్ రాజకీయ పార్టీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీఎస్, డీజీపీ, 20కి పైగా కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో మూడు రోజులపాటు సమావేశాలు నిర్వహిస్తుందని వివరించారు. దర్యాప్తు సంస్థల నుంచి ఇప్పటికే నివేదికలు తమకు అందుతున్నాయన్నారు.

ఓటరు నమోదు కోసం..: ఓటర్ల జాబితాతో సహా ఇతర అంశాలపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి ఫిర్యాదుదారులకు సైతం నివేదిక ప్రతిని అందజేస్తున్నామని వికాస్‌రాజ్ వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో 700 బృందాలు నాలుగు వేలకు పైగా ఇళ్లను సందర్శించి చిరునామా మారిన ఓటర్ల తొలగింపును చేపట్టారని తెలిపారు. నామినేషన్ల చివరి తేదీ వరకు ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు సీఈఓలు సర్ఫ్‌రాజ్ అహ్మద్, లోకేష్‌కుమార్, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, జాయింట్ సీఈఓ సత్యవాణి పాల్గొన్నారు.

మంత్రి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు


కేక్ కట్ చేస్తున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: సమాచార పౌర సంబంధాలు, గనులు, భూగర్భ జలవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె.అశోక్ రెడ్డి, శాఖ డైరెక్టర్ బి.రాజమౌళి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రితో కేక్ కట్ చేయించి సత్కరించారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

పార్లమెంట్ కొత్త భవనం.. మోదీ మల్టీప్లెక్స్

కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ఎద్దేవా

న్యూఢిల్లీ: పార్లమెంట్ నూతన భవనం సౌకర్యవంతంగా లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతన భవన నిర్మాణ శైలి ప్రజాస్వామ్యాన్ని హత్య చేసినట్లుగా ఉందని ఆరోపించారు. ఈ భవనాన్ని 'మోదీ మల్టీప్లెక్స్' లేదా 'మోదీ మారియెట్' అని పిలిస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ నూతన భవనం పట్ల జైరామ్ రమేశ్ అభ్యంతరాలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఖండించారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను జైరామ్ రమేశ్ కించపర్చారని మండిపడ్డారు. పార్లమెంట్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించడం ఇదే మొదటిసారి కాదని అన్నారు.

అవయవదాతలకు అధికారిక అంత్యక్రియలు

చెన్నై: అవయవదాతలు చనిపోతే వారి అంత్యక్రియలను అధికార లాంఛనాలతో జరుపుతామని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెప్పారు. రాష్ట్ర అవయవదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. బ్రెయిన్ డెత్ అయిన పేషెంట్ల కుటుంబసభ్యులు, బంధువులు దుఃఖంలో ఉండి కూడా అవయవదానమనే త్యాగానికి అంగీకరిస్తున్నారన్నారు. అందుకే, బ్రెయిన్ డెత్ అయి అవయవదానం చేసిన పేషెంట్లకు ఈ గౌరవం కల్పిస్తామని స్పష్టత ఇచ్చారు.

వివేక్‌తో విందుకు ఫీజు 50 వేల డాలర్లు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న భారత సంతతి వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి మాట్లాడుకుంటూ విందారగించాలనుకుంటున్నారా? అలాగైతే సుమారు రూ.42 లక్షలు చెల్లిస్తే చాలు..! సిలికాన్ వ్యాలీకి చెందిన పలు బడా సంస్థలు కొన్ని వివేక్‌కి ఎన్నికల ప్రచార నిధులను సేకరించి పెట్టేందుకు ఈ నెల 29వ తేదీన విందు ఏర్పాటు చేశాయి. ఇందులో వివేక్‌తోపాటు పాల్గొనాలనుకునే వారు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని రూ.41.47 లక్షలు (50 వేల డాలర్లు)గా ఖరారు చేశారు. విందు ద్వారా మొత్తం 10 లక్షల డాలర్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని ఇన్వెస్టర్, సోషల్ కేపిటల్ సంస్థ సీఈవో చమత్ నివాసంలో ఈ విందు జరగనుంది. రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష బరిలో అగ్రస్థానంలో మాజీ అధ్యక్షుడు ట్రంప్ కొనసాగుతుండగా, రెండో స్థానంలో వివేక్ రామస్వామి నిలిచిన విషయం తెలిసిందే.

పీఓకేను ఖాళీ చేయండి

ఐక్యరాజ్య సమితి వేదికగా పాకిస్తాన్‌కు భారత్ అల్టిమేటమ్

ఐక్యరాజ్యసమితి: ఐక్యరాజ్యసమితి వేదికగా మరోసారి పాకిస్తాన్‌కు భారత్ ఘాటైన హెచ్చరికలు జారీ చేసింది. పాక్ దురాక్రమణలో ఉన్న కశ్మీర్‌లో భూభాగాలను ఖాళీ చేయాలని, పాక్ గడ్డపైనున్న ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేయాలని, సీమాంతర ఉగ్రవాదాన్ని నిలిపివేయాలని గట్టిగా చెప్పింది. అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి 78వ సర్వప్రతినిధి సమావేశాల్లో పాకిస్తాన్ ఆపద్ధర్మ ప్రధానమంత్రి అన్వర్ ఉల్ హక్ కాకర్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో భారత్ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. భారత్‌తో పాకిస్తాన్ శాంతిని కోరుకుంటోందని, రెండు దేశాల మధ్య శాంతి స్థాపన జరగాలంటే కశ్మీర్ అంశమే కీలకమని కాకర్ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితిలో భారత ఫస్ట్ సెక్రటరీ అయిన పెటల్ గెహ్లోత్ ఈ సమావేశంలో మాట్లాడారు. కాకర్ వ్యాఖ్యల్ని తిప్పికొట్టారు. భారత్‌పై నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారంతో అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేయడం పాక్‌కు ఒక అలవాటుగా మారిందని ఆమె అన్నారు. పాకిస్తాన్‌లో మానవ హక్కుల హననం నుంచి అంతర్జాతీయ సమాజం దృష్టిని మరల్చడానికే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారని మండిపడ్డారు. ''జమ్మూ కశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని మేము పదే పదే చెబుతున్నాం. మా అంతర్గత వ్యవహారాలపై వ్యాఖ్యానించే హక్కు పాక్‌కు లేదు''అని ఆమె గట్టిగా చెప్పారు. దక్షిణాసియాలో శాంతి నెలకొనాలంటే పాకిస్తాన్ మూడు పనులు చేయాలని ఆమె సూచించారు. ''మొదటిది సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టాలి, ఉగ్రవాద శిబిరాలను వెంటనే ధ్వంసం చేయాలి. రెండోది చట్టవిరుద్ధంగా, దురాక్రమణ చేసి ఆక్రమించుకున్న భారత్ భూభాగాలను (పాక్ ఆక్రమిత కశ్మీర్)ను ఖాళీ చేసి వెళ్లిపోవాలి. ఇక మూడోది. పాకిస్తాన్‌లో మైనార్టీలైన హిందువుల హక్కుల ఉల్లంఘనను అరికట్టాలి.''అని గెహ్లోత్ తీవ్ర స్వరంతో చెప్పారు. భారత్‌ను వేలెత్తి చూపించడానికి ముందు పాక్ తన దేశంలో మైనార్టీ, మహిళల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.



సర్వప్రతినిధి సమావేశంలో భారత్ తరఫున మాట్లాడుతున్న పెటల్ గెహ్లోత్


శనివారం ఢిల్లీలో కమిటీ భేటీలో కోవింద్, అమిత్ షా, ఆజాద్ తదితరులు

జమిలిపై పార్టీల అభిప్రాయాల సేకరణ

లా కమిషన్ అభిప్రాయం కోరతాం • కమిటీ ఎజెండాను వెల్లడించిన కోవింద్

న్యూఢిల్లీ: ఒకే దేశం ఒకే ఎన్నికలు నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ శనివారం నాడు తొలిసారిగా భేటీ అయింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్, గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి సూచనలు, అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది. సమావేశానంతరం కమిటీ విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాల్టీలు, పంచాయతీలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా మార్గదర్శకాలను రూపొందించడం కోసం కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఈ నెల 2న ఎనిమిది మంది సభ్యులతో ఒక అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కమిటీ సమావేశం కాగానే చైర్మన్ రామనాథ్ కోవింద్ సభ్యులకు ఎజెండాను వివరించారు. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై వివిధ పక్షాల అభిప్రాయాలు కూడా కీలకమని సభ్యులు భావించారు. 'గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు, పార్లమెంటు సభ్యులు కలిగిన పార్టీలు, రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన ఇతర పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంటాం. అదే విధంగా లా కమిషన్ అభిప్రాయాన్ని కోరనున్నాం' అని ఆ ప్రకటన వెల్లడించింది. ఈ ప్రక్రియను ఎలా ముందుకు తీసుకువెళ్లాలన్న దానిపైనా చర్చించారు. రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో జరిగిన తొలి భేటీకి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నాయకుడు గులామ్ నబీ ఆజాద్, ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ ఎన్.కె. సింగ్, లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శి సుభాష్ సి కశ్యప్, విజిలెన్స్ కమిషనర్ మాజీ చీఫ్ సంజయ్ కొఠారి హాజరయ్యారు. లాయర్ హరీశ్ సాల్వే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరిని ఈ కమిటీలో వేసినప్పటికీ తాను అందులో కొనసాగనని ఆయన తిరస్కరించారు. అందుకే ఆయన ఈ సమావేశానికి హాజరు కాలేదు.

నిజ్జర్ హత్యపై ఆధారాలిచ్చాం

- ట్రూడో నోట మళ్లీ అదే మాట
- అలాంటిదేమీ లేదని భారత్ స్పష్టీకరణ



టొరంటో/న్యూఢిల్లీ: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి భారత్‌పై విమర్శలు చేశారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల ప్రమేయంపై తమ వద్ద ఉన్న పక్కా ఆధారాలను భారత ప్రభుత్వానికి చాలా వారాల క్రితమే అందజేసినట్లు ట్రూడో తెలిపారు. తీవ్రమైన ఈ అంశంలో వాస్తవాలను ధ్రువీకరించే విషయంలో నిర్మాణాత్మకంగా భారత్ వ్యవహరించాలని తాము కోరుకుంటున్నామన్నారు. భారత్ స్పందన కోసం ఎదురుచూస్తున్నామన్నారు. కెనడాతో భారత్ సహకరిస్తుందని ఆశిస్తున్నామన్నారు. దీనివల్ల సమస్య మూలాల్ని తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. అయితే, అది ఎలాంటి సమాచారమో ఆయన వెల్లడించలేదు. కెనడా ప్రధాని ట్రూడో వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఆ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి మీడియాతో మాట్లాడుతూ.. 'కెనడా ప్రధాని చెబుతున్నట్లుగా గతంలో గానీ, ఇప్పుడు గానీ అటువంటి సమాచారం భారత ప్రభుత్వానికి అందనేలేదు. అటువంటిదేమైనా ఉంటే భారత ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. ఇదే విషయాన్ని కెనడా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం'అని స్పష్టం చేశారు. గతంలో కెనడా గడ్డపై భారత వ్యతిరేక హింసాత్మక చర్యలకు సంబంధించిన సమాచారం అందజేసినప్పుడు అటువైపు నుంచి స్పందన రాలేదని గుర్తు చేశారు. జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత ప్రభుత్వ ఏజెంట్లకు దగ్గరి సంబంధం ఉందనే విషయంలో కెనడా నిఘా సంస్థలు చురుగ్గా దర్యాప్తు చేపట్టాయంటూ గత వారం ట్రూడో కెనడా పార్లమెంట్‌లో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. వీటిని భారత్ తీవ్రంగా ఖండించింది. అప్పటినుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

ఆ ఆరోపణలు ఆందోళనకరం: అమెరికా

ఖలిస్తానీ వేర్పాటువాది హత్యకు సంబంధించి భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ వ్యాఖ్యానించారు. బ్లింకెన్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 'భారత్‌నుద్దేశించి ప్రధానమంత్రి ట్రూడో చేసిన ఆరోపణలపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నాం. దీనిపై కెనడా ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం. భారత ప్రభుత్వంతో కూడా ప్రస్తావించాం. దర్యాప్తులో భారత్ సహకరించడం ఎంతో కీలకం. నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి బాధ్యులను తేల్చాల్సిన అవసరం ఉంది'అని ఆయన అన్నారు. భారత్‌పై ప్రధాని ట్రూడో చేసిన ఆరోపణల వెనుక ఫైవ్ ఐస్ నుంచి అందిన నిఘా సమాచారమే ఆధారమని కెనడాలో అమెరికా రాయబారి డేవిడ్ కోహెన్ చెప్పారు.

మత పెద్ద కాదు.. ఉగ్రవాదే: భారత్

నిజ్జర్ ఉగ్రవాదేనని భారత్ స్పష్టం చేసింది. ఉగ్ర శిక్షణ శిబిరాల నిర్వహణ, ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సేకరించడం వంటి వాటితో అతడికి సంబంధాలున్నాయంది. అతడు ప్రముఖుడు కాదని పేర్కొంది. నిషేధిత ఖలిస్తాన్ కమాండో ఫోర్స్(కేసీఎఫ్)కు చెందిన గుర్దీప్ సింగ్ అలియాస్ హెరాన్‌వాలాకు అతడు సన్నిహితుడని తెలిపింది. 1980–90 మధ్య కాలంలో పంజాబ్‌లో గుర్దీప్ సింగ్200 వరకు హత్యలకు పాల్పడినట్లు గుర్తు చేసింది. బలవంతంపు వసూళ్లు, డ్రగ్స్ స్మగ్లింగ్ కేసుల్లో ఉన్న నిజ్జర్ పోలీసుల అరెస్టు భయంతో 1996లో నకిలీ ధ్రువపత్రాలతో భారత్ నుంచి కెనడాకు పరారయ్యాడని అధికార వర్గాలు తెలిపాయి.

ఇంటర్నెట్‌లో చూసే తెలుసుకున్నా

ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయం తాను ఇంటర్నెట్‌లోనే చూశానని బ్రిటిష్ కొలంబియా ప్రీమియర్ డేవిడ్ ఈబీ చెప్పారు. తనకీ విషయాలను దర్యాప్తు అధికారులెవరూ తెలపకపోవడం నిరుత్సాహం కలిగించిందన్నారు. ఫెడరల్ ప్రభుత్వం కీలకమైన సమాచారాన్ని అందించకపోవడంతో స్థానికంగా పౌరులకు భద్రత కల్పించే చర్యలపై తమ వంతుగా స్పందించలేకపోయామన్నారు.

ఖలిస్తానీ ఉగ్రవాది పన్ను ఆస్తులు జప్తు

కెనడా కేంద్రంగా పనిచేస్తున్న ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్ను ఆస్తుల్ని జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) స్వాధీనం చేసుకుంది. 2020లో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ చట్టం(యూఏపీఏ)కింద నమోదైన కేసుకు సంబంధించి మొహాలిలో ఉన్న ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిషేధిత సిఖ్స్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జే) జనరల్ కౌన్సిల్‌గా చెప్పుకునే పన్నుకు చెందిన అమృత్‌సర్‌లోని ఖాన్‌కోట్ గ్రామంలో ఉన్న 5.7 ఎకరాల వ్యవసాయ భూమి, చండీగఢ్‌లోని సెక్టార్ 15/సి ప్రాంతంలోని ఇంటిలో కొంతభాగం ఉన్నాయన్నారు.

భారతీయ భాషల్లో భారత చట్టాలు

- అందరికీ అర్థమయ్యేలా సులభతరంగా మార్చే ప్రక్రియ ప్రారంభించాం
- ప్రధాని మోదీ వెల్లడి
- అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సు ప్రారంభం



న్యాయవాదుల సదస్సులో సీజేఐ చంద్రచూడ్, ప్రధాని మోదీ

న్యాయవాదుల పాత్ర మారాలి: జస్టిస్ చంద్రచూడ్

నేటి ప్రపంచీకరణ శకంలో అంతర్జాతీయంగా న్యాయరంగంలో సవాళ్లను ఎదుర్కొనే దిశగా న్యాయవాదుల పాత్ర మార్పు చెందాలని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. ఆధునిక పరిజ్ఞానాన్ని లాయర్లు అందిపుచ్చుకోవాలన్నారు. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ వంటి అంశాల్లో సాంకేతికపరమైన మార్పులను కక్షిదారులు, ప్రభుత్వాలు అందిపుచ్చుకొనేలా లాయర్లు కృషి చేయాలని సీజేఐ తెలిపారు.

న్యూఢిల్లీ: దేశంలో అమల్లో ఉన్న చట్టాలను అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో భారతీయ భాషల్లో రచించడానికి కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా కృషి చేస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఆయన శనివారం ఢిల్లీలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా సైబర్ ఉగ్రవాదం, మనీ లాండరింగ్ నేరాలు విపరీతంగా పెరిగిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. విధ్వంసకర కార్యకలాపాల కోసం అరాచక శక్తులు కృత్రిమ మేధ(ఏఐ)ను వాడుతున్నాయని చెప్పారు. ముష్కరుల కార్యకలాపాలకు, సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి దేశాలన్నీ చట్టాలకు లోబడి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. దేశాల మధ్య అమల్లో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థల తరహాలోనే సైబర్ ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ రూపొందించుకోవాలని చెప్పారు. 2047 నాటికి దేశం పూర్తిగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో భారత్ కృషి చేస్తోందని, ఇందుకోసం బలమైన, నిష్పక్షపాతంతో కూడిన న్యాయ వ్యవస్థ కావాలని చెప్పారు.

రెండు రూపాల్లో చట్టాలు

కక్షిదారులకు న్యాయం చేకూర్చడంలో న్యాయ ప్రక్రియ, చట్టాలను రాసేందుకు ఉపయోగించిన భాష కీలక పాత్ర పోషిస్తాయని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. చట్టాలు రెండు రూపాల్లో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. న్యాయ నిపుణులు ఉపయోగించే భాషలో, సామాన్య ప్రజలు ఉపయోగించే భాషలో చట్టాలు ఉండాలన్నారు. ప్రజల భాషలో చట్టాలు ఉన్నప్పుడు వారు వాటిని సొంతం చేసుకుంటారని తెలిపారు. చట్టాలను సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా సులభతరంగా మార్చే ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. అది పూర్తి కావడానికి సమయం పడుతుందన్నారు. డేటా ప్రొటెక్షన్ చట్టంతో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టామని వివరించారు. కక్షిదారులకు తీర్పు కాపీలను వారి మాతృభాషలో అందజేయాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. భారత న్యాయ వ్యవస్థను కాపాడడంలో జ్యుడీషియరీ, బార్ కౌన్సిల్ సాగిస్తున్న కృషి ప్రశంసనీయమని చెప్పారు. భారత స్వాతంత్య్ర పోరాటంలో ఎంతోమంది న్యాయవాదులు ముందంజలో నిలిచారని గుర్తుచేశారు. అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, యూకే న్యాయ సహాయ శాఖ మంత్రి అలెక్స్ చాక్ కె.సి., భారత అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, బార్ కౌన్సిల్ చైర్మన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే బిల్లును సవరిస్తాం: ఖర్గే

జైపూర్: 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత తమ పార్టీ అధికారంలోకి వస్తే మహిళా రిజర్వేషన్ బిల్లును సవరిస్తామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఈ బిల్లు అమలుకు ప్రస్తుతానికి ఎటువంటి ప్రధాన అవరోధాలు లేకున్నా మోదీ ప్రభుత్వం 10 ఏళ్ల వరకు పక్కనబెడుతోందని ఆయన ఆరోపించారు. జైపూర్‌లో శనివారం జరిగిన పార్టీ ర్యాలీలో ఖర్గే ప్రసంగించారు.

రమేశ్ బిధూరీపై సస్పెన్షన్ వేటు వేయాలి

న్యూఢిల్లీ: లోక్‌సభలో బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరీపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు శనివారం డిమాండ్ చేశారు. బిధూరీపై సస్పెన్షన్ వేటు వేయాలని, సభ నుంచి బహిష్కరించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. కొందరు స్పీకర్‌కు లేఖ రాశారు. కాగా, రమేశ్ బిధూరీ వ్యాఖ్యల్లో నిజానిజాలు నిగ్గుతేల్చడానికి విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ పేర్కొన్నారు.


ఆపరేషన్ విజయవంతమయ్యాక భార్యతో లారెన్స్

అమెరికాలో మనిషికి పంది గుండె

రెండో శస్త్రచికిత్స విజయవంతం

వాషింగ్టన్: అమెరికాలోని మేరీలాండ్‌లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి డాక్టర్లు పంది గుండె అమర్చారు. అతడి ప్రాణం కాపాడారు. ఇలాంటి అరుదైన చికిత్స జరగడం అమెరికాలో ఇది రెండోసారి కావడం విశేషం. బాధితుడు లారెన్స్ ఫాసెట్ నావికాదళంలో పనిచేసి పదవీ విరమణ పొందాడు. అతడి వయసు ప్రస్తుతం 58 ఏళ్లు. గుండె వైఫల్యంతో బాధపడుతున్నాడు. మరణానికి దగ్గరయ్యాడు. ఇతర వ్యాధులు కూడా ఉండడంతో సంప్రదాయ గుండె మార్పిడికి అవకాశం లేకుండాపోయింది. దాంతో 'యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్ మెడిసిన్' డాక్టర్లు కష్టతరమైన ప్రయోగానికి సిద్ధమయ్యారు. లారెన్స్ ఫాసెట్‌కు ఇటీవలే పంది గుండెను అమర్చారు. ఈ చికిత్స విజయవంతమైంది. రెండు రోజుల విశ్రాంతి తర్వాత అతడి ఆరోగ్యం మెరుగైంది. ఇదే 'యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్ మెడిసిన్' వైద్యులు గత ఏడాది పంది గుండెను డేవిట్ బెనెట్ అనే వ్యక్తికి అమర్చారు. కానీ, అతడు రెండు నెలలు మాత్రమే జీవించాడు. ఈ విషయం తెలిసి కూడా లారెన్స్ ఫాసెట్ శస్త్రచికిత్సకు సిద్ధపడ్డాడు. తాను నిండు నూరేళ్లు జీవిస్తానని ఆశాభావం వ్యక్తం చేశాడు. అమెరికాలో మానవ అవయవాలకు కొరత ఏర్పడింది. దేశంలో గత ఏడాది కేవలం 4,100 గుండె మార్పిడి చికిత్సలు చేశారు. గుండెతోపాటు ఇతర అవయవాల కోసం పెద్ద సంఖ్యలో బాధితులు ఎదురు చూస్తున్నారు.


మహారాణి కాలేజీ విద్యార్థులతో మాటామంతీ తర్వాత ఆ కాలేజీ విద్యార్థిని ద్విచక్రవాహనంపై వెళ్తున్న రాహుల్

కులగణన అంటే మోదీకి భయమెందుకు?

నిలదీసిన రాహుల్ గాంధీ

జైపూర్: దేశంలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించాలని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కుల గణనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే మహిళా రిజర్వేషన్లను వెంటనే అమల్లోకి తీసుకురావాలని పునరుద్ఘాటించారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకు కోటా కల్పించాలని అన్నారు. రాహుల్ శనివారం రాజస్తాన్‌లో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారు. మహిళా రిజర్వేషన్లను ఇప్పటికిప్పుడు అమలు చేయడం సాధ్యమేనని రాహుల్ స్పష్టం చేశారు. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ముసుగులో ఈ రిజర్వేషన్లను వాయిదా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని మండిపడ్డారు. ఓబీసీల గురించి నిత్యం మాట్లాడే ప్రధానమంత్రి కుల గణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో తెలియడం లేదని చెప్పారు. దయచేసి ఓబీసీలను మోసం చేయకండి అని కోరారు. కుల గణన గురించి పార్లమెంట్‌లో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే బీజేపీ సభ్యులు తన గొంతుకను అణచివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలను రాహుల్ బబ్బర్ షేర్స్ (సింహాలు)గా అభివర్ణించారు. అదానీతో ప్రధాని మోదీ సంబంధాలను రాహుల్ మరోసారి ప్రస్తావించారు.

తప్పిపోయినా.. శునకం వద్ద క్షేమం..!

మిషిగన్: రాత్రి వేళ రెండు పెంపుడు కుక్కలతోపాటు కనిపించకుండా పోయిన ఓ చిన్నారి కోసం పోలీసులు, స్థానికులు కలిసి అటవీ ప్రాంతంలో భారీగా గాలించారు. ఇందుకోసం డ్రోన్లు, పోలీసు జాగిలాలను సైతం వాడారు. చివరికి ఆల్ టెర్రయిన్ వెహికల్(ఏటీవీ) చిన్నారి జాడను కనిపెట్టింది. అప్పటికే ఆ చిన్నారి ఒక పెంపుడు కుక్కను దిండుగా చేసుకుని నిద్రిస్తుండగా మరో శునకం జాగ్రత్తగా కాపలా కాస్తూ కనిపించింది. ఇది చాలా అద్భుతమైన విషయమని అందరూ అంటున్నారు. అమెరికాలో మిషిగన్‌లో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఫెయిత్ హార్న్‌కు చెందిన థియా చేజ్ అనే రెండేళ్ల బాలిక బుధవారం రాత్రి 8 గంటలప్పుడు ఇంటి నుంచి కనిపించకుండాపోయింది. ఆమె వెంట రెండు కుక్కలు కూడా ఉన్నాయి. విషయం తెలిసిన పోలీసులు స్థానికులతో కలిసి పరిసర అటవీప్రాంతంలో భారీగా అన్వేషణ మొదలుపెట్టారు. ఆల్ టెర్రయిన్ వెహికిల్(ఏటీవీ), డ్రోన్లు, పోలీసు జాగిలాలతో కొన్ని గంటల పాటు గాలించారు. చివరికి వారి ఇంటి నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో థియా ఉన్న విషయాన్ని ఏటీవీ పసిగట్టింది. పోలీసులు వెళ్లే సరికి ఓ చోట వెంట ఉన్న ఒక శునకాన్ని దిండుగా చేసుకుని చిన్నారి నిద్రిస్తుండగా, మరో జాగిలం అప్రమత్తంగా కాపలా కాస్తూ ఉండటం కనిపించింది. ఈ దృశ్యం చూసి పోలీసులు ఆశ్చర్యపోయారు.


విజయం తర్వాత తుషార్ దేధా, సచిన్ బైస్లా, అపరాజిత తదితరుల అభివాదం


ఢిల్లీ వర్సిటీ ఎన్నికల్లో ఏబీవీపీ జయకేతనం

మూడు పదవులు కైవసం.. ఎన్ఎస్‌యూఐకి ఒక పదవి

న్యూఢిల్లీ: ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (డీయూఎస్‌యూ) ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) సత్తా చాటింది. అధ్యక్ష పదవి సహా మూడు సెంట్రల్ ప్యానెల్ పదవులను గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యూఐ) ఒక సెంట్రల్ ప్యానెల్ పదవిని చేజిక్కించుకుంది. నాలుగేళ్ల తర్వాత శుక్రవారం డీయూఎస్‌యూ ఎన్నికలు జరిగాయి. శనివారం ఫలితాలు వెలువడ్డాయి. ఏబీవీపీకి చెందిన తుషార్ దేధా అధ్యక్ష పదవి, అపరాజిత కార్యదర్శి పదవి, సచిన్ బైస్లా జాయింట్ సెక్రెటరీ పదవిని సొంతం చేసుకున్నారు. తుషార్ దేధా ఎన్ఎస్‌యూఐ అభ్యర్థి హితేశ్ గులియాపై 3,115 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్ఎస్‌యూఐకి చెందిన అభీ దహియా ఉపాధ్యక్ష పదవికి ఎంపికయ్యారు. డీయూఎస్‌యూ ఎన్నికల్లో ఏబీవీపీ విజయం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేసే సిద్ధాంతం పట్ల యువత విశ్వాసాన్ని ఈ విజయం ప్రతిబింబిస్తోందని అన్నారు. ఏబీవీపీ కార్యకర్తలకు అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ కూడా పోటీలో నిలిచినప్పటికీ ఎలాంటి ప్రభావం చూపలేకపోయాయి.

లాంగ్ కోవిడ్‌తో అవయవాలకు ముప్పు

- దెబ్బతింటున్న ఊపిరితిత్తులు, మెదడు, మూత్రపిండాలు
- యూకే సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి



లండన్: కోవిడ్–19 మహమ్మారి బారినపడి, ఆసుపత్రిలో చికిత్స తర్వాత ఆరోగ్యం మెరుగైన వారిలో కూడా అవయవాలు దెబ్బతింటున్నట్లు యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)లో వివిధ యూనివర్సిటీల సైంటిస్టులు సంయుక్తంగా నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడయ్యింది. లాంగ్ కోవిడ్‌తో శరీరంలోని కొన్ని ప్రధాన అవయవాలు క్రమంగా పనిచేయడం ఆగిపోతున్నట్లు గుర్తించామని పరిశోధకులు చెప్పారు. కరోనా బాధితుల మ్యాగ్నెటిక్ రెసోనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) స్కానింగ్‌లతో ఈ విషయం కనిపెట్టినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఊపిరితిత్తులు, మెదడు, మూత్రపిండాలకు లాంగ్ కోవిడ్ ముప్పు మూడు రెట్లు అధికంగా పొంచి ఉందని అన్నారు. మనిషిపై దాడి చేసిన కరోనా వైరస్ తీవ్రతను బట్టి ముప్పు తీవ్ర కూడా పెరుగుతున్నట్లు తెలియజేశారు. ఈ అధ్యయనం వివరాలను 'లాన్సెట్ రెస్పిరేటరీ మెడిసిన్' పత్రికలో ప్రచురించారు. 259 మంది కరోనా బాధితులపై అధ్యయనం నిర్వహించారు. ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యాక 5 నెలల తర్వాత వారి ఎంఆర్ఐ స్కానింగ్ రిపోర్టులను క్షుణ్నంగా పరిశీలించారు. కరోనా సోకని వారితో పోలిస్తే వారి శరీరంలోని ప్రధాన అవయవాల్లో కొన్ని వ్యత్యాసాలను గుర్తించారు. అన్నింటికంటే ఊపిరితిత్తులే అధికంగా ప్రభావితం అవుతున్నట్లు తేల్చారు. గుండె, కాలేయం ఏమాత్రం దెబ్బతినడం లేదని గమనించారు. లాంగ్ కోవిడ్‌కు మరింత ప్రభావవంతమైన చికిత్సలను అభివృద్ధి చేయడానికి ఈ అధ్యయనం తోడ్పడుతుందని సైంటిస్టులు చెబుతున్నారు.

సాక్షి హైదరాబాద్

ఆదివారం । 24 । సెప్టెంబర్ । 2023



రద్దుపై భగ్గు

గ్రూప్‌-1 పరీక్ష మళ్లీ రద్దు

- అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్‌పీఎస్సీ
- తడిసి మోపెడైన కోచింగ్‌ ఖర్చులు.. విలువైన సమయం వృథా
- విశ్వసనీయతను కోల్పోయిన టీఎస్‌పీఎస్సీ
- ఉస్మానియా వర్సిటీలో నిరుద్యోగుల ఆందోళన
- తక్షణమే బోర్డును రద్దు చేయాలని డిమాండ్‌

సాక్షి, సిటీబ్యూరో/ఉస్మానియాయూనివర్సిటీ:

షాద్‌నగర్‌కు చెందిన గణేష్‌ ఓ ప్రైవేటు కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు నెలకు రూ.35 వేల వరకు వేతనం లభించేది. ఎలాగైనా గ్రూప్‌–1 పోస్టు సంపాదించాలని భావించి ఆ మేరకు ఏడాది క్రితం చేస్తున్న ఉద్యోగానికి సెలవు పెట్టి..భార్యాపిల్లలను ఇంటి వద్దే వదిలేసి..నగరానికి చేరుకున్నాడు. అశోక్‌నగర్‌లోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటూ పక్కనే ఉన్న కోచింగ్‌ సెంటర్‌లో చేరాడు. హాస్టల్‌ ఫీజు నెలకు రూ.ఐదు వేలకుపైగా, కోచింగ్‌ సెంటర్‌లో ఫీజు రూ.45 వేలు చెల్లించాడు. ఇలా ఇప్పటి వరకు ఆయన రూ.లక్షకుపైగా ఖర్చు చేశాడు. అంతేకాదు అప్పటి వరకు నెలవారీగా వస్తున్న ఆదాయాన్ని కూడా వదులుకున్నాడు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్ష కూడా రాశాడు. తీరా ఫలితాల కోసం ఎదురు చూస్తున్న సమయంలో పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటన రావడంతో ఆయన తీవ్ర నిరుత్సాహానికి గురయ్యాడు.

కల్వకుర్తికి చెందిన సురేష్‌కుమార్‌ రెండేళ్ల క్రితం డిగ్రీ పూర్తి చేశాడు. ఎలాగైనా గ్రూప్స్‌ సాధించాలనే ఆలోచనతో దిల్‌సుఖ్‌నగర్‌కు చేరుకున్నారు. ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటూ పక్కనే ఉన్న కోచింగ్‌ సెంటర్‌లో చేరాడు. హాస్టల్‌ ఫీజు, కోచింగ్‌ ఫీజు, ఇతర ఖర్చుల కోసం ఇప్పటికే రూ.రెండు లక్షలకుపైగా ఖర్చు చేశాడు. రెండేళ్లుగా ఎంతో కష్టపడి చదివాడు. పరీక్ష రాసి..తీరా ఫలితాల కోసం ఎదురు చూస్తున్న సమయంలో పిడుగులాంటి వార్త వినాల్సి వచ్చింది. ఉద్యోగం వస్తుందనే ఆశతో ఉన్న ఆయనకు తీరా నిరాశే మిగిలింది.

.....ఇలా గణేష్‌, సురేష్‌కుమార్‌లు మాత్రమే కాదు హైదరాబాద్‌, మేడ్చల్‌, వికారాబాద్‌, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గ్రూప్‌–1 పరీక్ష రాసిన లక్షలాది మంది నిరుద్యోగులు ఇదే ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

ఓయూలో ఆందోళనకు దిగిన అభ్యర్థులు

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి గ్రూప్స్‌ పరీక్షలు రాయడం, ఫలితాల కోసం ఎదురు చూస్తున్న సమయంలో తీరా ఆ పరీక్షలను రద్దు చేస్తున్నట్లు ప్రకటనలు వెలువడుతుండటం అభ్యర్థులను తీవ్ర నిరాశ, నిస్పృహల్లోకి నెట్టేస్తుంది. దీనిపై ఓయూలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న తెలంగాణ పబ్లిక్‌ సర్వీసు కమిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్‌ చేస్తూ శనివారం మధ్యాహ్నం అభ్యర్థులు ఆందోళనకు దిగారు. సీఎం కేసీఆర్‌కు, టీఎస్‌పీఎస్సీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.



రోడ్డుపై బైఠాయించి విద్యార్థుల నిరసన

టీఎస్‌పీఎస్సీపై నమ్మకం పోయింది



పరీక్ష రద్దు వార్త విని తీవ్ర ఆందోళనకు గురయ్యాను. మొదటిసారి గ్రూప్‌–1 పరీక్షలో అర్హత సాధించాను. కానీ పేపర్‌ లీకేజీ వలన రద్దు చేశారు. అప్పట్లో మంత్రి కేటీఆర్‌ రెండోసారి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌ ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పినా చేయలేదు. అయినా రెండోసారి కూడా పరీక్ష చాలా బాగా రాశాను. కానీ మళ్లీ రద్దు చేయడంతో మానసికంగా కుంగిపోయాను. టీఎస్‌పీఎస్సీపైన నమ్మకం పోయింది. – కె.గిరిబాబు, గ్రూప్‌–1 అభ్యర్థి

నిరుద్యోగులు క్షమించరు



టీఎస్‌పీఎస్సీ నిరుద్యోగుల విశ్వాసం కోల్పోయింది. గ్రూప్‌–1 పరీక్ష రెండు సార్లు రద్దుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను తెలంగాణ నిరుద్యోగులు, విద్యార్థులు క్షమించరు. పదేళ్లుగా ఉద్యోగాలు భర్తీ చేయకుండా ముప్పుతిప్పలు పెట్టిన బీఆర్‌ఎస్‌ పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. – జీవన్‌, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు

ఇది ప్రభుత్వం కుట్రే..



రెండోసారి గ్రూప్‌–1 రద్దు వెనుక ప్రభుత్వ కుట్ర ఉన్నట్లు అనిపిస్తోంది. ఈ చర్యలతో ఉద్యోగాల భర్తీపై నిరుద్యోగులకు నమ్మకం పోయింది. ఎన్నికల సమయంలో ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేసి ప్రశ్నపత్రాల లీకేజీ, పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఖాళీల భర్తీని ప్రభుత్వమే అడ్డుకుంటుంది. ఇతర పనులపై ఉన్న శ్రద్ధ ఉద్యోగాల భర్తీపై లేదు. ఇప్పటికైనా కళ్లు తెరచి టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌, సభ్యులను తొలగించి విచారణ చేపట్టాలి. – వినోద్‌కుమార్‌, టీజేఎస్‌ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు

నియామకాలపై ఆశల్లేవ్‌



గ్రూప్‌–1 పరీక్షలు తరచు రద్దు అవుతుంటే నియామకాలపై ఆశాలు సన్నగిల్లుతున్నాయి. ప్రవేటు ఉద్యోగాలను వదులుకొని.. వేల రూపాయల ఫీజులు చెల్లించి పోటీ పరీక్షలు రాస్తే రద్దు కావడం బాధగా ఉంది. ఏళ్ల తరబడిగా ఉద్యోగాలు రాక నిరాశతో ఉన్నాం. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై సీఎం కేసీఆర్‌కు ఆసక్తి లేదు. అందుకే ఇలా చేస్తున్నారని అన్పిస్తోంది. – తల్లమల్ల శ్వేత, ఓయూ

ప్రేక్షకులు లేకుండానే క్రికెట్‌ మ్యాచ్‌

- రాచకొండ సీపీ డీఎస్‌ చౌహాన్‌ వెల్లడి



సాక్షి, సిటీబ్యూరో: ఉప్పల్‌ రాజీవ్‌ గాంధీ అంతర్జాతీయ క్రికెట్‌ స్టేడియంలో ఈ నెల 29న పాకిస్తాన్‌–న్యూజిలాండ్‌ జట్ల మధ్య జరగనున్న సన్నాహక మ్యాచ్‌కు ప్రేక్షకులకు అనుమతి లేదు. ఈమేరకు రాచకొండ కమిషనర్‌ దేవేంద్ర సింగ్‌ చౌహాన్‌ బీసీసీఐ, హెచ్‌సీఏ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఇరు జట్ల క్రీడాకారులతో పాటు బీసీసీఐ/ఐసీసీ అధికారులు తప్ప సాధారణ వీక్షకులకు ప్రవేశం లేదని చెప్పారు. క్రికెట్‌ ప్రపంచ కప్‌ పోటీలు ప్రతిష్టాత్మకమైనవి కాబట్టి క్రీడాకారులకు ఎలాంటి శాంతి భద్రత సమస్యలు లేకుండా చూడాలని పోలీసుల సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో రిటైర్డ్‌ డీజీపీ (సీఆర్‌పీఎఫ్‌) దుర్గాప్రసాద్‌, డీసీపీ అభిషేక్‌ మహంతి, ఎస్‌ఓటీ డీసీపీ గిరిధర్‌, డీసీపీ రోడ్‌ సేఫ్టీ శ్రీబాల, ఏసీపీలు నరేష్‌ రెడ్డి, శ్రీనివాస్‌, బీసీసీఐ, హెచ్‌సీఏ అధికారులు పాల్గొన్నారు.



ఆర్పీఎఫ్‌ కవాతు అదుర్స్‌



రైల్వే రక్షక దళం 39వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని శనివారం మౌలాలీలోని ఆర్‌పీఎఫ్‌ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేంద్ర రైల్వే, బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి రావుసాహెబ్‌ పాటిల్‌ దన్వే ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఆర్పీఎఫ్‌ డైరెక్టర్‌ జనరల్‌ మనోజ్‌ యాదవ్‌, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌ కుమార్‌ జైన్‌, డీజీపీ అంజనీకుమార్‌ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా ఆర్‌పీఎఫ్‌ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాండ్‌ కవాతు, పరేడ్‌ విశేషంగా ఆకట్టుకుంది. – సాక్షి, సిటీబ్యూరో





కాంగిరేస్‌లో..

- నాలుగు స్థానాల్లో ఒకటే పేరు..
- పది స్థానాల్లో ఇద్దరేసి అభ్యర్థిత్వాలు
- మిగిలిన చోట్ల ముగ్గురివి పరిశీలన
- అభ్యర్థుల బలాబలాలపై అంచనా
- ఇక తొలి జాబితాకు కసరత్తు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్‌ కాంగ్రెస్‌లో సీట్ల కోసం సిగపట్లు తప్పడం లేదు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్‌ పార్టీలో సీట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఆరు గ్యారంటీ పథకాలతో పూర్వవైభవం కోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌ అధిష్టానం కూడా అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి అడుగులేస్తోంది. మహానగరంతోపాటు శివారు నియోజకవర్గాల నుంచి ఊహించిన దానికంటే దరఖాస్తులు పెద్ద సంఖ్యలో రావడంతో కాంగ్రెస్‌ స్క్రీనింగ్‌ కమిటీ వడపోతపై వడపోతతో బలమైన అభ్యర్థులను ఎంపిక కోసం సీరియస్‌గా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే నాలుగైదు పర్యాయాలు సమావేశమై అభ్యర్థుల బలాబలాలను అంచనా వేసి జాబితాను అందించింది. సర్వేల ఆధారంగా షార్ట్‌ లిస్టులో సైతం అన్ని విధాలుగా బలమైన అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు ముమ్మరం చేసింది. గత మూడు రోజులుగా ఢిల్లీలో సమావేశమైన స్క్రీనింగ్‌ కమిటీ అభ్యర్థుల ఎంపికపై ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుసోంది. వారం రోజుల్లో తొలి జాబితా విడుదల చేస్తారని తెలుస్తోంది. అందులో భాగంగా గ్రేటర్‌లో నాలుగు నియోజకవర్గాల్లో సింగిల్‌ పేరు చొప్పున, పది నియోజవర్గాలకు ఇద్దరేసి, మిగిలిన నియోజకవర్గాల్లో ముగ్గురు చొప్పున అభ్యర్థిత్వాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బరిలో దిగితే ఎవరికి ఎంత శాతం గెలుపు అవకాశాలు ఉన్నాయనే దానిపైన సీరియస్‌గా చర్చించి అభ్యర్థుల ఎంపికను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టింది. దీనిని బట్టి తొలి జాబితాలో నగరంలోని కొన్ని స్థానాల అభ్యర్థిత్వాలు ఖరారయ్యే అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

‘సింగిల్‌’ ఈ స్థానాల్లో...

సింగిల్‌ అభ్యర్థిత్వాల విషయానికొస్తే..గ్రేటర్‌ హైదరాబాద్‌ పరిధిలోని నాంపల్లి అసెంబ్లీ నియోజవర్గానికి ఫిరోజ్‌ ఖాన్‌, గోషామహల్‌ స్థానానికి మెట్టు సాయికుమార్‌, పరిగి స్థానానికి రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్‌ స్థానానికి గడ్డం ప్రసాద్‌ కుమార్‌ అభ్యర్థిత్వాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

సీట్లు..సిగపట్లు

నువ్వా.. నేనా

బాగా పోటీ ఉన్న స్థానాలకు సంబంధించి..స్క్రీనింగ్‌ కమిటీ పరిశీలనలో మహేశ్వరం స్థానానికి చిగురింత పారిజాత, దేప భాస్కర్‌రెడ్డి అభ్యర్థిత్వాలు, జూబ్లీహిల్స్‌కు విష్ణువర్ధన్‌ రెడ్డి, అజారుద్దీన్‌, కూకట్‌పల్లికి శ్రీరంగం సత్యం, వెంగళరావు, ఇబ్రహీంపట్నంకు మల్‌రెడ్డి రంగారెడ్డి, దండెం రాంరెడ్డి, ఎల్బీనగర్‌కి మధు యాష్కీ, మల్‌రెడ్డి రాంరెడ్డి, కుత్బుల్లాపూర్‌కు భూపతి రెడ్డి నర్సారెడ్డి, కొలన్‌ హన్మంతురెడ్డి, తాండూరుకు కేఎల్‌ఆర్‌, రఘువీరారెడ్డి, సనత్‌నగర్‌కు కోట నీలిమ, మర్రి ఆదిత్యరెడ్డి, కంటోన్మెంట్‌కు బొల్లు కిషన్‌, పిడమర్తి రవి, మేడ్చల్‌ అసెంబ్లీ స్థానానికి తోటకూర జంగయ్య (వజ్రేశ్‌)యాదవ్‌, హరివర్ధన్‌ రెడ్డిల అభ్యర్థిత్వాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.



ముగ్గురి పేర్లు పరిశీలన...

ఈ నియోజకవర్గాల్లో ముగ్గురేసి అభ్యర్థిత్వాలను స్క్రీనింగ్‌ కమిటీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మల్కాజిగిరి నందికంటి శ్రీధర్‌, అన్నె వెంకట సత్యనారాయణ, బి.సురేశ్‌ యాదవ్‌, ఉప్పల్‌కు రాగిడి లక్ష్మారెడ్డి, పరమేశ్వర్‌ రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మలక్‌పేట్‌ చెకొలేకర్‌ శ్రీనివాస్‌, అశ్వక్‌ ఖాన్‌, శ్రీరాంరెడ్డి, శేరిలింగంపల్లికి జెరిపేటి జైపాల్‌, రఘునాథ్‌ యాదవ్‌, కోటింరెడ్డి వినయ్‌రెడ్డి, చేవెళ్లకు షాబాద్‌ దర్శన్‌, భీంభరత్‌, రాచమల్లు సిద్దేశ్వర్‌, రాజేంద్రనగర్‌కు ఎం.వేణుకుమార్‌, గౌరి సతీష్‌, నరేందర్‌ మందిరాజ్‌, ఖైరతాబాద్‌కు రోహిణ్‌ రెడ్డి, విజయారెడ్డి, ఎంఆర్‌జీ వినోద్‌రెడ్డి, ముషీరాబాద్‌కు అంజన్‌ కుమార్‌ యాదవ్‌, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, అంబర్‌ పేట్‌కు లక్ష్మణ్‌ యాదవ్‌, నూతి శ్రీకాంత్‌ గౌడ్‌, మోతా రోహిత్‌, సికింద్రాబాద్‌కు ఆదం సంతోష్‌, నోముల ప్రకాశ్‌ గౌడ్‌, నగలూరి నగేష్‌ అభ్యర్థిత్వాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పాతబస్తీ నియోజకవర్గాలైన చార్మినార్‌, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, కార్వాన్‌, యాకుత్‌పురా అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం సీట్ల కోసం పోటీ నెలకొంది.

నిమ్స్‌లో నేటి నుంచి చిన్నారులకు గుండె ఆపరేషన్లు



లక్డీకాపూల్‌: చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే క్లిష్టమైన గుండె వ్యాధులకు ఆదివారం నుంచి నిమ్స్‌లో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నారు. ఈ మేరకు యూకేకి చెందిన వైద్య బృందం నిమ్స్‌కు రానున్నది. ఈ బృందం ఆపరేషన్లు చేయడమే కాకుండా నిమ్స్‌ వైద్యులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నది. యూకే బృందం ఆధ్వర్యంలో నిమ్స్‌ పీడియాట్రిక్‌ కార్డియో సర్జరీ విభాగం ద్వారా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్‌ వంటి పథకాల లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నారు. ఇదే శస్త్రచికిత్సలకు ప్రైవేటు ఆస్పత్రుల్లో రూ.4 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇప్పటి వరకు 25 మందికి ఉచిత ఆపరేషన్లు చేయడానికి నిమ్స్‌ వైద్యులు సంసిద్ధమయ్యారు. ప్రాధాన్యత క్రమంలో 18 మందిని పరిగణనలోకి తీసుకోగా అందులో 18 రోజుల చిన్నారి సైతం ఉంది. వారం రోజుల వ్యవధిలో ఆమెకు సర్జరీ జరగకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని నిమ్స్‌ కార్డియోథొరాసిక్‌ సర్జన్‌ డాక్టర్‌ ఎం.అమరేష్‌రావు తెలిపారు. ఇప్పటికే 12 రోజుల చిన్నారికి ఆపరేషన్‌ చేశామని, ఇప్పుడు ఆమె ఆరోగ్యం మెరుగుపడిందని చెప్పారు.

27న డబుల్‌ బెడ్రూం లబ్ధిదారుల:ఎంపిక

సాక్షి, సిటీబ్యూరో: డబుల్‌ బెడ్రూం మరో రెండు విడతల లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 27న హైదరాబాద్‌ జిల్లా కలెక్టర్‌ కార్యాలయంలో ర్యాండమైజేషన్‌ పద్ధతిలో ఆన్‌లైన్‌ డ్రా నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌ యాదవ్‌ ప్రకటించారు. శనివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ రోనాల్డ్‌ రాస్‌, హైదరాబాద్‌ జిల్లా కలెక్టర్‌ అనుదీప్‌ దురిశెట్టిలతో కలిసి డబుల్‌ బెడ్రూం ఇళ్ల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రెండు విడతలలో ఎలాంటి విమర్శలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి 24,900 ఇళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 27వ తేదీన నిర్వహించే ఆన్‌లైన్‌ డ్రాలో 3,4 విడతలకు సంబంధించి 21 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, వారిలో అక్టోబర్‌ 2వ తేదీన 10,500 మందికి, అక్టోబర్‌ 5వ తేదీన మరో 10,500 మందికి చొప్పున పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను గుర్తించి డబుల్‌ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

నేడు ప్రపంచ నదుల దినోత్సవం

ఫోరమ్‌ ఫర్‌ బెటర్‌ హైదరాబాద్‌ ఆధ్వర్యంలో మూసీ సందర్శన

సాక్షి, సిటీబ్యూరో: ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 7 గంటలకు మంచిరేవుల బ్రిడ్జి మూసీ రివర్‌బెడ్‌ వద్ద మూసీనదిని సందర్శించనున్నట్లు ఫోరమ్‌ ఫర్‌ బెటర్‌ హైదరాబాద్‌ కన్వీనర్‌ ఎం.వేదకుమార్‌ తెలిపారు. నదుల విలువపైన ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ప్రపంచవ్యాప్తంగా అన్ని నదులను మెరుగైన పద్ధతిలో నిర్వహించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఏటా నదుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు క్రియాశీలంగా భాగస్వాములు కావడం ద్వారానే నదులు ఎదుర్కొంటున్న ముప్పును అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ‘రివర్‌ అడ్వకేట్‌’ మార్క్‌ ఏంజెలో ప్రారంభించిన ప్రతిపాదనకు ప్రతిస్పందనగా ప్రపంచ నదుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2021 నుంచి మూసీ రివర్‌ బెడ్‌ పరిసర ప్రాంతంలో చెరువులు, నదుల చారిత్రక ప్రాముఖ్యతను, విలువలను తెలియజేయడానికి, సందర్శన, నడకలు, విద్యా కార్యక్రమాల ద్వారా అవగాహన పెంచుతున్నామన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌ పూర్వ జీవనాడి మూసీ నది పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మూసీ నది గొప్ప చరిత్రను ప్రతిబింబించే ఫొటో ఎగ్జిబిషన్‌ కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దక్కన్‌ హెరిటేజ్‌ అకాడమీ ట్రస్ట్‌, జేబీఆర్‌ ఆర్కిటెక్చర్‌ కాలేజ్‌, వివిధ ప్రాంతాలకు చెందిన పర్యావరణవేత్తలు, కళాశాలలు పాలుపంచుకుంటాయని చెప్పారు.

కేజిన్నర బంగారం స్వాధీనం

శంషాబాద్‌: అక్రమంగా తరలిస్తోన్న బంగారాన్ని ముగ్గురు ప్రయాణికుల నుంచి కస్టమ్స్‌ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఉదయం రస్‌అల్‌ కైమా నుంచి వచ్చిన ప్రయాణికులను కస్టమ్స్‌ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు ప్రయాణికులు తమ లగేజీలో దాచుకుని తీసుకొచ్చిన కేజీ 633 గ్రాముల బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.99.57 లక్షలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





‘మహా’రద్దీ

ఖైరతాబాద్‌ మహాగణపతి దర్శనం కోసం శనివారం జనం ఉదయం నుంచే బారులుతీరారు. రాత్రి పొద్దుపోయే వరకు రద్దీ కొనసాగింది. శనివారం వీకెండ్‌ కావడంతో చాలా మంది కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి వినాయకుడిని దర్శించుకున్నారు. – సాక్షి, స్టాఫ్‌ ఫొటోగ్రాఫర్‌





గ్రాండ్‌గా గ్రాడ్యుయేషన్‌ డే



బేగంపేటలోని సెయింట్‌ ఫ్రాన్సిస్‌ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్‌ డే ఘనంగా నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్‌ ప్రొఫెసర్‌ లింబాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 926 మంది విద్యార్థినులకు పట్టాలను, 53 మందికి బంగారు పతకాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఒకరినొకరు అభినందించుకుంటూ..ఫోటోలు దిగుతూ సందడి చేశారు. ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ ఉమా జోసెఫ్‌ తదితరులు పాల్గొన్నారు. బీకాం (హానర్స్‌) పట్టా అందుకున్న సాయిప్రియ అత్యధికంగా నాలుగు బంగారు పతకాలు అందుకుని అందరి ప్రశంసలు పొందారు. – సనత్‌నగర్‌

ఎస్టీపీలను ట్రయల్ రన్‌కు సిద్ధం చేయండి



పనులను పరిశీలిస్తున్న జలమండలి ఎండీ దానకిశోర్

సాక్షి, సిటీబ్యూరో: ఎస్టీపీ పనుల్లో వేగం పెంచి, తుది దశలో ఉన్న వాటిని ట్రయల్ రన్ కోసం సిద్ధం చేయాలని జలమండలి ఎండీ దానకిశోర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఫతే నగర్, పెద్ద చెరువు, నల్ల చెరువు ఎస్టీపీలను సందర్శించారు. తొలుత ఫతే నగర్ ఎస్టీపీకి వెళ్లిన ఆయన.. అక్కడ జరుగుతున్న పనులు పరిశీలించారు. ఎస్టీపీ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పనులు వేగంగా జరిగేందుకు అదనపు కార్మికులను సమకూర్చుకోవాలన్నారు. 24 గంటలు పనులు జరిగేలా చూడాలని, వీరంతా 3 షిఫ్టుల్లో పనిచేసి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పెద్ద చెరువు, నల్ల చెరువు ఎస్టీపీలను సైతం సందర్శించారు. కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎంలు పాల్గొన్నారు.

25 నుంచి విస్తరణ విద్యాసంస్థల వజ్రోత్సవాలు

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని విస్తరణ విద్యాసంస్థ(ఈఈఐ)వజ్రోత్సవాలు ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ పర్యావరణ వ్యవస్థల కోసం కొత్తతరం విస్తరణ విధానాలు అన్న అంశం పై నేషనల్ కాన్ఫరెన్స్ ను నిర్వహిస్తున్నట్లు ఈఈఐ సంస్థల అధికారులు తెలిపారు.ఈ కాన్ఫరెన్స్‌లో ప్రధానంగా ఆహార భద్రతకు భరోసా కల్పించడానికి మారుతున్న వ్యవసాయ ప్రాధాన్యతలకు అనుగుణంగా మారే రైతులకు చేయూతనిచ్చే విస్తరణ నిపుణుల సాధికారిత పై దృష్టి సారించనుంది.

నిష్పక్షపాత ఎన్నికలకు సమష్టి చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్



బంజారాహిల్స్: రానున్న ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరగడానికి సెక్టోరియల్ అధికారులు, పోలీస్ యంత్రాంగం సమష్టిగా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ సూచించారు. శనివారం బంజారాహిల్స్ ఆదివాసి బంజారాభవన్‌లో సెక్టోరియల్ అధికారులు, పోలీస్ సెక్టోరియల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ప్రతి 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లకు ఒక సెక్టోరియల్ అధికారిని, పోలీస్ సెక్టోరియల్ అధికారిని నియమించామన్నారు. సెక్టోరియల్ అధికారులు పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ సెప్టెంబర్ 30 నాటికి పూర్తి సమాచారం అందించాలన్నారు. పోలింగ్ స్టేషన్లను మూడుసార్లు సందర్శించాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ కనెక్టివిటీని పరిశీలించాలన్నారు. ప్రజలు సులువుగా ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్ల రూట్ మ్యాప్ ను రూపొందించాలన్నారు. పోలింగ్ స్టేషన్ 200 మీటర్ల లోపు ఎవరిని అనుమతించకూడదని ఈ పరిధిలో పార్టీల వారీగా కార్యాలయం ఉంటే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. గత ఎన్నికలల్లో గుర్తించిన సున్నితమైన ఏరియాల పై పూర్తి సమాచారం సేకరించాలన్నారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మన్, ఖైరతాబాద్ ఆర్డీఓ వెంకటేష్ ధోత్రే, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖతార్ ఎయిర్‌లైన్ విమానం హైదరాబాద్‌కు మళ్లింపు

శంషాబాద్: దోహా నుంచి నాగ్‌పూర్‌కు బయలుదేరిన ఖతార్ ఎయిర్‌లైన్స్ విమానం హైదరాబాద్ విమానాశ్రయానికి మళ్లించారు. దోహా నుంచి శుక్రవారం రాత్రి బయలుదేరిన విమానం నాగ్‌పూర్ విమానాశ్రయంలో రాత్రి 2.50 ల్యాండ్ కావల్సి ఉంది. నాగ్‌పూర్ భారీ వర్షంతో పాటు విమానం ల్యాండ్ చేసేందుకు సరైన వెలుతురు లేకపోవడంతో దానిని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. తెల్లవారు జామున 3.20 గంటలకు విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండైంది. ఇందులో 99 మంది ప్రయాణికులున్నారు.

జాతీయరహదారిని దిగ్బంధం చేసిన సిద్ధాంతి వాసులు

- రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి
- భారీగా ట్రాఫిక్ జామ్.. పోలీసుల లాఠీ చార్జి



మృతదేహంతో జాతీయరహదారిపై బైఠాయించిన సిద్ధాంతి వాసులు

శంషాబాద్: శంషాబాద్ ఫ్లైఓవర్‌పై ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వరసపెట్టి జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో సహనం కోల్పోయిన సిద్ధాంతి బస్తీవాసులు చేసిన నిరసనతో జాతీయరహదారిలో ఇరువైపులా రాకపోకలు గంటల పాటు నిలచిపోయాయి. సిద్ధాంతి బస్తీకి చెందిన యాదయ్య (55) శుక్రవారం రాత్రి సమీపంలోని కూరగాయల మార్కెట్ నుంచి వచ్చే సమయంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతిచెందాడు.దీంతో మూడు వందలమంది బస్తీ వాసులు యాదయ్య మృతదేహాన్ని తీసుకొచ్చి ఫ్లైఓవర్‌కు సమీపంలోనే జాతీయరహదారికి ఇరువైపుల బైఠాయించారు. దీంతో ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగించే వాహనాలతో పాటు జాతీయరహదారిపై రాకపోకలు సాగించే వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి..

ఎంతమందిని బలి తీసుకుంటారు..

ఫ్లైఓవర్‌ను సిద్ధాంతి బస్తీ ముందే ప్రారంభించడంతో బస్తీకి రాకపోకలు సాగించే ప్రజల్లో ఇప్పటికే ఏడుగురు ప్రమాదాల భారిన పడ్డారని అందులో కొందరు మృతిచెందిన అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్‌ను పొడిగిస్తామని హామీ ఇచ్చిన వాళ్లు ఎక్కడ పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఎంతమంది ప్రాణాలు బలి తీసుకుంటున్నారని నిలదీశారు. బస్తీ వాసులు అక్కడే బైఠాయించడంతో పోలీసులు లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. సుమారు గంటపాటు జాతీయరహదారిపై ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించింది. సమయానికి ఎయిర్‌పోర్టుకు చేరుకోవాల్సిన కొందరు ప్రయాణికులు వాహనాలను అక్కడే నిలిపివేసి పట్టణంలోని ప్రధాన చౌరస్తాకు వెళ్లి వేరే వాహనాల్లో వెళ్లారు.

నామాలగుండులో తల్వార్లతో యువకుల వీరంగం

పలు ఆటోలు ధ్వంసం... భయభ్రాంతులకు గురైన ప్రజలు

చిలకలగూడ: పట్టపగలు నామాలగుండు చౌరస్తాలో ఇద్దరు యువకులు తల్వార్లతో వీరంగం సృష్టించారు. ఈ ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ మట్టంరాజు, ఎస్ఐ బాలరాజు తెలిపిన మేరకు.. నామాలగుండుకు చెందిన మక్కల్ బాబు వృత్తిరీత్యా ఆటోడ్రైవర్. శనివారం ఉదయం 10 గంటల సమయంలో నామాలగుండు ఆటోస్టాండ్ వద్ద బాడుగ కోసం ఆటోతో వేచిచూస్తున్నాడు. అదే సమయంలో ఇద్దరు అగంతకులు మక్కల్‌బాబు వద్దకు వచ్చి తరుణ్ నీ కొడుకేనా, మాకు రూ. 5 వేలు బాకీ ఉన్నాడు, ఎప్పుడు ఇస్తావ్ అంటు దాడి చేసి గాయపర్చి, ఆటోను ధ్వంసం చేశారు. గంజాయి, మద్యం మత్తులో ఉన్న అగంతకులు అంతటితో ఆగకుండా వెంటతెచ్చుకున్న తల్వార్లను ఝుళిపిస్తూ సమీపంలో ఉన్న మక్కల్‌బాబు ఇంటికి వెళ్లి తరుణ్‌పై తల్వార్లతో దాడి చేసేందుకు యత్నించారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తరుణ్ మరోమార్గం నుంచి పరారయ్యాడు. తరుణ్ దొరకకపోవడంతో మరింత రెచ్చిపోయిన అగంతకులు రోడ్డుపైకి వచ్చి అడ్డువచ్చిన ఆటోలను ధ్వంసం చేస్తూ బస్‌స్టాప్‌లో ఉన్న ప్రయాణికులు, ద్విచక్రవాహనదారులపై విచక్షణారహితంగా దాడికి దిగారు. వారి చేతుల్లో ఉన్న తల్వార్లను చూసి నిలువరించేందుకు ఎవరూ సాహసం చేయలేదు. కొంత సమయం తర్వాత అగంతకులు అక్కడి నుంచి నిష్క్రమించారు. పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి వారు చిలకలగూడ భవానీనగర్, కిందిబస్తీలకు చెందిన చింటు, మధులుగా గుర్తించారు. పరారీఉన్న చింటు, మధుల కోసం గాలిస్తున్నామని చిలకలగూడ సీఐ మట్టంరాజు తెలిపారు.

సదరం సర్టిఫికెట్ల జారీలో జాప్యం వద్దు: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సాక్షి, సిటీబ్యూరో: సదరం సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా అర్హులకు సకాలంలో సర్టిఫికెట్లను అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. సదరం క్యాంపులు షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లో వారానికి 6 క్యాంపులు నిర్వహించాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, బోధన ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు, వైద్యాధికారులతో నిర్వహించిన జిల్లా మెడికల్ బోర్డు సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. క్యాంపులు నిర్వహించిన 48 గంటల్లో డాక్టర్లు సంతకాలు చేసి ఆన్‌లైన్‌లో విధిగా సదరం సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలని, దీనికి సంబంధిత ఆస్పత్రి సూపరింటెండెంట్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. అప్పిలేట్ అథారిటీ కేసులు ఉంటే వెంటనే సంబంధిత దరఖాస్తులను కలెక్టర్ ఆఫీస్‌కు పంపాలన్నారు. ప్రస్తుతం 6 సదరం క్యాంపులకు అదనంగా మరో 2 గోల్కొండ, నాంపల్లి హాస్పిటల్స్‌లో అక్టోబర్ 2 నుంచి క్యాంపులు నిర్వహించాలన్నారు. వీటి ద్వారా 320 మందికి పరీక్షలు చేసి సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటాచారి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు బోధనాసుపత్రుల పాలనా అధికారులు, జిల్లా వైద్యాధికారి వెంకటి, డీసీసీహెచ్ సునీత, సూపరింటెండెంట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

■ Audi Q5-2012 64K KM & Honda Accord 2010 61K KM Two. Cars Very Very Good Condition Extra Clean No Accidents Must See. Ph : 7842110983 [HA-604]

Education

■ 100% పాస్ గ్యారంటీతో అక్టోబర్ లో 10th, ఇంటర్ & జనవరిలో డిగ్రీ, పీజీ డిప్లొమా పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫెయిల్ అయినా రీకౌంటింగ్ ద్వారా పాస్, ఫైన్ తో అడ్మిషన్స్ కలవు. ఫోన్ 6305979755 [H-189398]

MUSIC & DANCE

Real Estate

■ ఓపెన్ Plots, విల్లాస్, Individual Building, Apartments లో Flats లపై సేల్ డీడ్ చేసుకొని డబ్బులు ఇప్పించబడును. వివరాలకై సంప్ర: 8105407476. [H-788600]

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKCరోడ్,భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, బాప్యం, జనచైతన్య మరియు అన్ని వెంచర్ ప్లాట్లు అమ్మదలచినవారు. 9948779955 [G-7353]

■ గుంటూరు జిల్లా, సత్తెనపల్లి దగ్గరలో 4.62 ఎకరాలలో 5000 Sftలో నిర్మించిన షెడ్లు, డెయిరీ గొర్రెల పౌల్ట్రీ, ఫార్మింగ్‌కు అనువైనవి మరియు గెస్ట్‌హౌస్ అమ్మబడును. 9652335556 [G-400]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును అతి తక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్ & GHMC పర్మిషన్స్ తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 9676804219 [H-189297]

COMMERCIAL SALE

■ హనుమకొండ (వరంగల్)- కలెక్టర్ బంగ్లా దగ్గర అందమైన భవనం అద్దెకు కలదు. ఫ్యామిలీ రెస్టారెంట్, లేడీస్ హాస్టల్, నర్సరీ స్కూల్స్, బ్యాంక్, ఆఫీస్ కం గెస్ట్‌హౌస్‌కు ఉపయోగం. ఫోన్ : 9390113169 [H-193202]

■ Commercial Shops for Sale Total 670 sft. Semi Sellar 3 Shetturs Beside Citizen Co-operative Bank, BDL Road, Balapur X Road. Ph : 8309062095, 9491273901 [H-793402]

PLOT FOR SALE

హైదరాబాదు తుక్కుగూడ పరిధిలో జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో HUDA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ (బిట్స్ పిలానిదగ్గరలో) తూ/ప/ఉ/ద. 150/ 300 చ.గ॥ విస్తీర్ణంలో 100/ 60/30/ అడుగుల రోడ్లు వసతులతో ధర. చ.గ॥ 12000/- నుండి 15000/- వరకు ప్లాట్లు అమ్మకము నకు కలవు.
సం: హైదరాబాద్ ప్రమోటర్స్
08270613322
09003523922

■ Commercial Plot North/East Corner Shankarpally 100Feet Main Road 1165 Sqyrds Offer Price 35000/- per Sqyrd Only. Ph: 8886997969 [H-189294]

■ Financial Dist 25,000 Sft Leased Space for Sale 6% Return. A Grade Building. Fully Furnished Must See! Loan Available, Value for Money. Call: 9966557533. [H-788599]

■ Commercial Property for Sale Land Building 1428 Sq.yds 24500 Builtup Area at Saidabad,Hyd. Rent getting 5 Lakhs. Ph: 9849090098 [HA-346]

FARM HOUSE FOR SALE

■ 1.3 Acres Beautifully Developed Farm House with Container Houses, Swimmingpool & Servent Quarters 30km from ECIL. Ph : 8019536141 [H-189604]

FLAT FOR SALE

■ 3BHK Premium Gated Community Flat for Sale @ Kondapur Price 1.58-2.4Cr. Buyers Only Call Us. Ph: 9705777791 [HA-1753]

■ Malkajgiri, Neredmet X Rd, Madhu ranagar, Flats 2 BHK 1075 sft, 3 BHK 1405 sft, 3 BHK 2200 sft, 3 BHK 1700 sft. Ready to Move 5500sft. Ph: 9247760198 [H-189601]

■ Chakripuram, ECIL, 3BHK, 1450Sft. E/F, N/F, Luxury Flats for Sale. Ready to occupy. Contact : 9866053685, 9949437555, 9392400065 [HA-1754]

■ Affordable 2BHK Flats Near India's Largest Bio-Tech HUB, Genome Valley Great Investment for Rent. Possesion in 6 Months. Call: 7981538452. [H-788597]

■ New Apartments, 3BHK Super Deluxe Flats, Ready to Occupy, GHMC & RERA Approved Project, Good Vastu, OC Received Bank Loan available. @ Pragati Colony, Near AramGhar X Roads, Before Shamshabad International Airport, Contact : 9100015559, 9100015558. [HA-1727]

■ 2BHK 920Sft 20Years Old Flat for Sale Opp. Fever Hospital Nallakunta, Hyderabad, Ph: 9247185150. [H-788533]

■ Residential Flat for Sale 1410 sft on 2nd & 4th Floor, Central Excise Colony Bagh Amberpet, Hyd. Ph: 8008472584. [H-189420]

HOUSE FOR SALE

■ చెంగిచెర్ల బస్ డిపో హిమగిరి కాలనీలో న్యూ Indp. హౌస్, 184Yds. G+1 E/F, 122 G+1 N/F & చౌదరిగూడలో 167 E, W/F రెడీ టు Occupy, లోన్ కలదు. ఫోన్ : 9246577319 [HA-94944]

■ 50 Lakhs, East Face, Indp. DLX, House 110, 120, 150, Sqyds for Sale at Rampally Village, Contact : 9392400065, 9391166354 [HA-1755]

■ House for Sale 60+60.2 House One G+1. one Ground Floor, Rent Coming 18000. HMDA Loan Available near Police Station Vanasthali Puram. Ph: 9885701626 [HA-189298]

■ Swamy Talkies Road, Santh Nagar, near HDFC ATM 45 Sq. yds. 2000 Sft. G+4, 62 Lakhs, Rent 40K Call: 7358027309. [H-796950]

■ Shamirpet Prajay Water front-1, 3BHK Villa 1650Sft. on 280 Sq. yds. Gated Nr. Genome Valley for Sale. Ph : 9849588880 [H-793500]

LAND FOR SALE

■ 2 ఎకరాల 20 గుంటలు, పట్టా భూమి నాగారం గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా, ఔటర్ రింగ్ రోడ్డు నుండి 3.5 కి.మీ. దూరం. ఫోన్ :7799516839 [HA-2087]

■ 23 గుంటల భూమి, HMDA & RERA Villa Plots @TCS, Adibatla, ORR, Exit No.-12, on 100 feet Road facing, ICICI Bank Loan Spot Reg. Ph: 9032055944 [HA-10959]

■ రీ-సేల్ ప్లాట్లు - భూములు కొనబడును @ మహేశ్వరం- మన్‌సాన్‌పల్లి- నాగారం- దుబ్బచర్ల - తుక్కుగూడ - తుమ్మలూర్- కందుకూర్ & శ్రీశైలం హైవే. ఫోన్ : 99 66 52 11 91 [H-788373]

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు(మం), దైవాలరావూరు గ్రామంలో గల 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agri-Land) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323. [O-191625]

PLOT FOR SALE

■ న్యూ లాంచింగ్ @బీబీ నగర్ టౌన్. HMDA & RERA 100', 60' CC రోడ్స్‌తో హై సెక్యూరిటీ గేటెడ్ టౌన్‌షిప్. స్విమ్మింగ్ పూల్ & క్లబ్‌హౌజ్. దగ్గర్లో రైల్వే స్టేషన్. AIIMS, ORR జంక్షన్ & Infosys. Ph: 9030121310 [HA-1746]

■ షాద్‌నగర్ హైవే, శ్రీశైలంహైవేలో DTCP వెంచర్లో Open Plots కలవు, అన్ని డెవలప్‌మెంట్స్‌తో @ 8000/- to 15000/- వరకు. సంప్ర : 9949695027 [H-189596]

■ వరంగల్ హైవేకు అతి దగ్గరలో Nr. ఆలేరు DTCP అప్రూవ్డ్, స్పాట్ రిజిస్టర్ డిస్కౌంట్ సేల్ 3,999/- గజం. అసలు ధర 5,999/- వివరాలకు సంప్ర.: 8106826332 [HA-11777]

■ రూ. 6,999/-చ.గ. 100ft. రోడ్ ఫేసింగ్, DTCP ఫైనల్ అప్రూవ్ @ యాదాద్రి. వరంగల్ హైవే, RRR దగ్గర, స్పాట్ బుకింగ్ చేసుకున్న వారికి 5 గ్రా. గోల్డ్ ఫ్రీ. ఫోన్ : 7730884948 [H-788949]

■ VJA బెంజి సర్కిల్‌కి 6 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ.గ॥ 1,900/- నుండి 17,500/- సంప్ర. ✆ 96031 45395 [B-149]

■ Plot for Sale Sq.yards 400-2, 200-2, Survey No. 177 DTCP Layout Situated at A L Nagar, Pasumamula, Hayath Nagar Mandal, R R Dist. Ph: 8790374559. [H-193203]

■ Farm Plots Sale @balanagar, Bangalore highway 302, 605 sq.yds price @3500/- Residential zone DTCP norms With plantation, Ph:7095112131 [HA-30566]

■ Semi Comercial Plot Sale @ Nadergul 272 Sqyds 25000 per Sqyds N/F with Compound wall bore spot regi. & 70 Sqyds Plot Sale @ 15 L. Jaiswal Constructions. Ph : 9398458706 [HA-788774]

■ Plot For Sale Rajendra nagar Budvel Sagar Hills 2 Open Plots Each Plot 666 Sq.yds (Individual/ Combined Sale) (100h/ 60w). Ph: 9397999991, 9848521677 [HA-1747]

■ Manikonda Panchavati Colony Semi-Commercial 400Sq. Yad N/F Plot & 300 Sq. Yad Residential East & South Corner Plot for Sale. Contact: (9 AM - 10PM.) Ph: 9246546336. [HA-4264]

■ 267 Sq. Yds Each, 2 Plots N/F 30 Ft. Road Facing Clear Title in Krishna Nagar, Moulali, Per Sq. Yd. 75,000/- Neg. Ph: 9390261186 [H-788308]

■ Sadhashivpet, Kadthal (Near Phama City), Choutuppal Highway HMDA, DTCP approved plots for sale with all Developments, Suitable for Immediate Construction. 9989333244 [HA-1233]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788357]

BUSINESS OFFER

■ అతి చిన్న పెట్టుబడితో (రోజుఆదాయం) ప్రపంచ హెల్తీ ఫుడ్స్(రెడీ టు ఈట్,డ్రింక్స్&టిఫిన్)షాపును మీఏరియాలో కావాల్సిన వారు స్త్రీ/పు॥లు మీ వి॥ వాట్సప్: 9494949937/24. milletsfoods333@gmail.com [H-793354]

■ రాజకీయ రంగంలో అవకాశం, ఎదగాలనే తపనగల స్త్రీ/పు, జనసేవకులు కావలెను. ఆర్థిక సహకారం లభించును. ఫోన్ : 7386275652, 7386425653 [H-793401]

■ ప్రతి వ్యాపార వేత్త ఎదుగుదలకు గొప్ప అవకాశం మీ వ్యాపారాన్ని సులువుగా గుర్తింపు (బ్రాండ్) పొందడానికి అనుకూలమైన అతిపెద్ద ప్లాట్ ఫారమ్ కొరకు సంప్ర: 8143514395. [H-788375]

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TV's, AC's, Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/ బిజినెస్ ఫైనాన్స్ సలహాలకై సంప్ర: 9100729447 [HA-3380]

■ మా బిజినెస్‌లో ప్రతి 45రోజులకి 10లక్షల టర్నోవర్ కలదు. లక్ష నుండి పెట్టుబడులు కావలెను. మంత్లీరిటర్న్స్. Ph: 9381867282 [HA-14766]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11773]

■ నో రిస్క్, మీ పెట్టుబడికి 2% లాభం ప్రతిరోజు పొందండి. కొత్త వ్యాపారులు పెట్టుబడిదారులకు సువర్ణావకాశం. ఏజెంట్స్ ప్రాఫిట్స్ కలవు. సంప్ర॥ సెల్: 7780821137. [W-189174]

■ Earn Extra Income, 2-3 Hours Daily Work Part Time/Full Time in Leisure Time On Phone/ Internet / Other Tools, Without Effecting Your present occupation. Ph:9346164781 [H-788829]

CONSULTANCY

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ సప్లయ్ చేయబడును.✆ 92814 52830, 92814 52840 [B-1068124]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11762]

SECOND SALE

■ ప్లాట్, స్థలం, LED TV, ఫ్రిడ్జ్, AC, సెల్ ఫోన్స్, లాప్‌టాప్, ఫర్నిచర్, కారు, బైక్, ట్రక్కులు కొనబడును/ Rent & ఫైనాన్స్. ఫోన్ : 7799911759 [HA-2826]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్, తాజ్‌మహల్ హోటల్ ప్రక్కన, న్యూ బిజినెస్ మార్కెట్ ఏరియా ప్యాట్నీ బజార్ లో, 170 చ॥ అడుగుల షాపులు అమ్మకం లేదా రెంట్‌కు కలవు. మొబైల్ షాప్/ మీసేవ/ ఇసేవ/ ట్రావెల్ ఏజెన్సీ/ జ్యువలరీ షోరూం/ ఆఫీసులకు అనుకూలం. ఫోన్ : 9849123696, 8885870000. [HA-11776]

HOME NEEDS

PEST CONTROL

■ చెదలు, బొద్దింకలూ నివారణ డోర్స్, విండోస్ కబోర్డ్స్ పాడి రాలుట, కొత్త ఇంటికి కెమికల్ ట్రీట్‌మెంట్ చేయబడును. నివారణ గ్యారెంటీ తో. ఫోన్ 9550446581, 9666566081. [HA-95096]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Gangu Sridhar Reddy S/o. Gangu Rami Reddy, R/o. H.No. 17-1-382/SN/78, Flat No. 502, Venkata Sai SNR Homes, Srinivasa Colony, Saidabad, Hyd-500059, T.S. Have changed my name as "GANGU SREEDHAR REDDY" for all purposes. [HA-14768]

■ I, Mr. Adilapuram Bheema Rajam S/o. Late Adilapuram Mallaiah, R/o. H.No. 1-29-61, Laxmi Nagar Bhavan Colony. New Bowelpally, Tirumalagiri, Hyderabad - 500011, T.S., have changed my name from Adilapurapu Bhima Rajam to Adilapuram Bheema Rajam for all records purposes. [HA-95100]

■ Mrs. Adilapuram Gangamma W/o. Mr. Adilapuram Bheema Rajam R/o. H.No. 1-29-61, Laxmi Nagar, Bhavan Colony. New Bowelpally, Tirumalagiri, Hyderabad - 500011, T.S., have changed my name from Adilapurapu Gangamma to Adilapuram Gangamma for all records purposes. [HA-95100]

■ I, Sheela Ramesh W/o. Ramesh Vemuganti, R/o. 12-13-648/M-238, Nagarjuna Nagar, Tarnaka, Hyderabad - 500007. have changed my name from Sheela Ramesh to Sheela Vemuganti for all purposes. [H-781284]

OLD AGE HOME

■ ఆదరణ ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు బెడ్ పేషెంట్స్‌కు ఆయాలు నర్సులతో 24 గం॥లు సర్వీస్ చేయబడును సింగిల్ రూమ్స్ సదుపాయం కలదు. దయానందనగర్ మల్కాజ్‌గిరి. Ph: 9347210490 [H-189500]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్‌టేకర్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును. 20-40సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్:6309807798, 9121099519 [H-788371]

■ శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హోమ్ కేర్ సర్వీసెస్ పక్షవాతంతో మంచాన ఉన్న పేషంట్లకు 24గం. మీ ఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు (కేర్ టేకర్) స్త్రీ & పు॥లు పంపబడును.8019779801, 9493725800 [HA-904]

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-189498]

TOURS & TRAVELS

■ 17/11/23 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, సముద్రంలో 5 శివలింగాలు, (గుజరాత్ భావ్‌నగర్) 17 రో॥ 32యా॥ *డిసెంబర్‌లో రామేశ్వరం మొ॥ భాస్కర్ రావు ఫోన్ : 9848486847 [H-11761]

Wanted

■ మెస్‌లో పనిచేయుటకు సప్లయర్స్ కావలెను. మంచి జీతం + వసతి + భోజన సౌకర్యం కలదు. సంప్ర: 9848454499, 8367679977 [HA-189600]

■ USA గ్రూప్ వీసా స్టార్ట్ అయినది మరియు అమెరికాలో పనిచేయుటకు నానీలు వీసా ఉన్న వారు కావలెను. సంప్రదించండి : 6304951226 [H-189603]

■ మల్కాజిగిరిలో జ్యూట్/కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ + నెలనెలా జీతం+ బస్ పాస్. ఫోన్ : 9949591065 [HA-95091]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788372]

■ సురక్షణ ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుడానికి టెలికాలర్స్, హౌస్ కీపర్స్, కేర్‌టేకర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 8121413440 [H-788319]

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను అత్తపూర్ పిల్లర్ నెం. 177దగ్గర చింతమెట్ చౌరస్తాలో ప్రముఖ హాస్పిటల్‌లో 12 గం. డ్యూటి కోసం (Male) గార్డ్స్ కావలెను. మంచిజీతం కలదు. ఫోన్ : 8978907070 [H-788370]

■ హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45సం॥లోపు ఆడ పనివాళ్ళు కావలెను.జీతం:15,000/ భోజన వసతి కల్పించబడును.ఫోన్ : 9059263326 [HA-12267]

■ "జాబ్ గ్యారెంటీ" మాతంపేపీ కొరకు మహిళలు/పురుషులు అర్జెంటు గా కావలెను. జీతం: 20,000/- వరకు, ఫ్రీ రూం+ భోజనం, మ్యాన్ పవర్ ఏజెంట్స్ కావలెను. (మనిషికి 5 వేల వరకు కమీషన్) ఫోన్ : 7799087387 [H-793352]

■ త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9640400073 [H-189335]

■ వాచ్ మెన్ కుటుంబం & క్లీనింగ్ స్టాఫ్ కొంపల్లి లోని ప్రముఖ విద్యా సంస్థ హాస్టల్ లో పనిచేయుటకు కావలెను భోజన, వసతి ఇవ్వబడును. ఫోన్ : 9492124308, 9885554208 [HA-3226]

■ గాయత్రి గ్రూపు, VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధుల సేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15 to 22 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 62812 08600, 6281208656 [B-1068117]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరా బాద్ కొరకు శ్రీమంతుల ఇళ్ళలో ముసలి వారికి సేవ చేయుటకు ఇంటి/వంట పని, బేబీ కేర్ కొరకు 10th P/F, 19-30 సం. వర్కర్స్ కావ లెను. భో+ వ+ జీ. 18 to 21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు. ✆ 86397 56226, 86397 56219 [B-1068113]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ కొరకు 10th ఆపైన చదివిన 20-40 సం. M/F కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు. ✆ 94916 51122, 94918 21122 [B-1068114]

■ ఇండిపెండెంట్‌గా ఆఫీస్ నడపగల క్లర్క్ com కంప్యూటర్ ఆపరేటర్ మరియు 40ఏళ్ల దాటిన ఇంటర్ చదివిన టూరింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫోన్ : 9515906315 [H-788416]

■ 10th/ ఇంటర్ ఆపై చదివి, ఏ బాదర బందీ లేని చురుకైన యువతి పర్సనల్ సెక్రటరీ గా వెంటనే కావలెను. ఆకర్షణీయ మైన జీతం. సంప్ర: 9959794326 [H-189295]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11760]

■ మియాపూర్ లోని ప్రముఖ కం. కి మార్కెటింగ్ ఎగ్జి॥ (50), టెలికాలర్స్ (10) కావలెను. జీతం: 15,000/-+కమీషన్, Age:18-30, Qly.:10th, డిగ్రీ, డైరెక్ట్‌జాబ్, నోటార్గెట్స్. ఫోన్.9573381973 [H-796948]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15 -16 వేలు, ఫోన్ 8247500952, 9515108830 [H-788526]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అడ్మిన్స్, టీమ్‌లీడర్స్, మేనేజర్లు, అకౌంటెంట్స్, సూపర్ వైజర్స్ 10th ఆపైన చదివిన 20-50 సం. కలిగిన M/F కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. VRS, Ex. ఆర్మీ వారికి ప్రాధాన్యత ✆ 94413 81122, 94408 41122 [B-1206746]

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ కావలెను. ✆ 92814 52836, 92814 52837 [B-1068125]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలయును. VRS, RTD గృహిణులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు మరియు టెలికాలర్స్ కావలయును. 9666435777 [G-801107]

■ Wanted Telecallers, Marketing Associates, Marketing Managers for a Realestate Co. Sainikpuri, Ph: 9652440177, 9032151238. [H-189599]

■ Staff Required A well Repeated Realestate Company in Abids, Hyderabad Sales & Marketing, Male / Female, Rtd., Govt. Employees / Insurance / Banking / Pharma / FMCG/ Real Estate. Salary Based Eligibility. Having good exp. of Marketing Customor Relationship. Cont. Sanjana Chowdary 7382143246. [H-788539]

■ Wanted Helpers Male / Female and Auto Driver in Autonagar, hyderabad. Contact : 9246244041 [H-189602]

■ Wanted Urgent Medical Sales men & Girls (Six) members Experienced Ashok Medical Hall, Balanagar, Hyd. Call : 7981542756. [HA-30419]

■ Required Physiotherapists in Hyderabad New Grads are Welcome. Contact : 8639239337 [HA-11780]

EXCITING OPPORTUNITY !
WE ARE HIRING !
BIKERS/DELIVERY BOYS IN HYDERABAD
SALARY: UP TO 35,000/- to 45,000/-
040-45206109

■ Wanted Reporters in Each Mandal, All The Districts, Immediate Appointment @ swathi news. Ph : 7997733373 [H-788318]

■ Wanted Female Full Time Maid & Nurse from Andhra (Accomodation and Food will be provided) @ Moinabad in Hospital Quarters. Lang Spoken. Eng. & Tel. Ph: 9849494904, 6309606766 [HA-4721]

■ Wanted welder with ITI and 2 to 5 Years Experience at Kothur Near Shadnagar Contact: 6309858822 [HA-788369]

■ Wanted 1-2yrs Exp. Sales Person/ Executive & Senior Accountant Cum Advisor for MFG Company. (Paints) Kukatpally. Ph: 9849649602 [HA-11763]

■ B.Com Graduates Reqired to Work in Charterd Accountant (CA) Office @Vanastalipuram (Sholud Have Knowledge of MS Excell Ph: 9849640557 [H-788542]

■ Urgently Required 2 Office cum delivery boy for a RM garments Shop. Salary 12,000/- + Metro Bus Pass Contact: 9391022825, 9989522825 [H-189595]

■ Urgently Required Experienced / Fresher's Executive's for Ayurvedic Products. Good Salary. Contact : 9000012526 [H-788368]

FACULTY TEACHERS

■ Wanted Exp and Trained Teachers to Handle Middle school Science, Primary Hindi and Pre-Primary Teachers at Kakatiya High school, Warasiguda, Sec'bad. Ph: 9246224773, 9347616102. E: ktswarasiguda@gmail.com. [HA-11775]

■ Upper Primary School Medchal Road, Wanted Inter, Graduate Lady Trained or Not For School Assistant. Contact : 8019130160 [HA-14718]

■ Wanted Teachers English & Maths for I to V & School Incharge, Sri Vasavi High School, Chintal Basthi, Ph: 9866620754 [H-189421]

■ Wanted Experienced Lady Teachers to Teach English VI to X & Pre-Primary Section. Contact in person: Cyber High School. Prakashnagar, Begumpet, Ph: 9849967786, 9849208282 [HA-95041]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆధ్యాత్మిక శోభితం

- వైభవంగా గణేష్ నవరాత్రి సంబురాలు
- మండపాల్లో ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం వాడవాడలా కొలువుదీరిన గణనాథులు భక్తుల నీరాజనాలు అందుకున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మండపాల వద్ద సందడి నెలకొంటున్నది. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నేతలు, అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొంటున్నారు.

– బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ జోన్ బృందం


ఫిలింనగర్ యువజన సంఘం పూజల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్


రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి


గురుబ్రహ్మనగర్‌లో బీఆర్‌ఎస్ సీనియర్ నేత మామిడి నర్సింగ్‌రావు


ప్రతాప్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విజయారెడ్డి


డీ బ్లాకులో పూజల్లో పాల్గొన్న రవిశేఖర్‌రెడ్డి


ఫిలింనగర్ బస్తీల్లో గణపతి పూజల కోసం బైక్‌పై వెళ్తున్న ఎమ్మెల్యే దానం


దేవరకొండ బస్తీలో బంజారాహిల్స్ ఏసీపీ సుబ్బయ్య


శ్రీనివాస్ శారీస్ మంటపం వద్ద బీజేపీ నాయకురాలు డాక్టర్ పద్మ వీరపనేని


మధురానగర్ బీ బ్లాక్ నవయువ నాగ గణపతి మంటపం వద్ద పూజలు చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి, కార్పొరేటర్లు


ఇంజినీర్స్‌కాలనీ ఎఫ్‌డీ అపార్ట్‌మెంట్స్ వద్ద పూజలు చేస్తున్న డాక్టర్ చంద్రకాంత్ గాంధీ తదితరులు

క్లుప్తంగా...

పండ్ల అలంకరణలో విజయగణపతి



బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం .14లోని బసవతారకం కేన్సర్ ఆస్పత్రి ఆవరణలో కొలువుదీరిన శ్రీ విజయ గణపతి స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారిని వివిధ రకాల పండ్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఇందులో భాగంగా శ్రీ విఘ్నహర గణపతి మూలమంత్ర సంపుటీకరణాలతో అభిషేకం, జపం, హోమం నిర్వహించారు. స్వామివారిని దివ్య మంగళ స్వరూపాన్ని తిలకించేందుకు భక్తులు బారులు తీరారు.

పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

రహమత్‌నగర్: గర్భిణులు, కిశోర బాలికలు పోషక విలువలున్న ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని.. అప్పుడే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవతి సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా బ్రహ్మశంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... సరైన పోషక ఆహారం తీసుకోకపోతే గర్భిణులు, మహిళల్లో రక్తహీనత ఏర్పడుతుందని హెచ్చరించారు. పచ్చని ఆకుకూరలు, పండ్లు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చన్నారు. అంగన్‌వాడీ టీచర్లు అనిత, రజిత, ధనలక్ష్మీ, స్రవంతి, సుమతి, ఏఎన్ఎం మంజుల, ఆశా వర్కర్ శోభ పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

బంజారాహిల్స్: బషీర్‌బాగ్ కింగ్‌కోఠి రోడ్డులో ని భారతీయ విద్యాభవన్ కులపతి మున్షీసదన్‌లో జాబ్ ఓరియెంటెడ్ కంప్యూటర్ కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ రిజిస్ట్రార్ టీఎన్.కృష్ణన్ తెలిపారు. ఆఫీస్ అసిస్టెంట్ కోర్సు, అకౌంట్ అసిస్టెంట్ కోర్సు, డీటీపీలలో శిక్షణ ఉంటుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు శిక్షణ అక్టోబర్ 16వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందన్నారు. దరఖాస్తులు వచ్చే నెల 9వ తేదీ వరకు ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల్లోపు బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ కేంద్రంలో అందజేయాలన్నారు. ఇంటర్ పాస్ అయి ఉండాలని, అల్పాదాయ వర్గాలకు చెందిన వారై ఉండాలని కోరారు. వివరాలకు ఫోన్: 83093 08952లో సంప్రదించవచ్చన్నారు.

శ్మశానవాటికలో క్రైస్తవులకు స్థలం కేటాయింపు

రహమత్‌నగర్: ఏళ్లతరబడి పరిష్కారానికి నోచుకోని క్రైస్తవుల సమస్య ఎట్టకేలకు తొలగి పోయింది. సైట్–3 శ్మశాన వాటికలో క్రైస్తవుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన స్థలాన్ని శనివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో క్రైస్తవులకు శ్మశాన వాటికలో ప్రత్యేక స్థలం లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... ఈ విషయాన్ని తాను గమనించి వారికి స్థలాన్ని కేటాయించామన్నారు. క్రైస్తవులు అధికంగా ఉన్న రహమత్‌నగర్, బోరబండ ప్రాంతవాసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ విద్యాసాగర్‌పాల్, నాయకులు రెవరెండ్ ఏసురత్నం, రెవరెండ్ జోసఫ్ నాగేశ్వర్‌రావు, క్రిష్టఫర్, విజయ్‌కుమార్, విలియమ్స్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో అన్నదానం

లక్డీకాపూల్: నిమ్స్ ఆస్పత్రిలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాల్లో భాగంగా శనివారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గడచిన రెండు దశాబ్దాలుగా నిమ్స్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు నిమ్స్ ఉద్యోగులు, వ్యాపార సంస్థల సహాయ సహకారాలతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో నిమ్స్‌లోని పీజీ హాస్టల్ మెస్ నిర్వాహకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, మంచినీటి సరఫరాదారుడు నారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బోయినపల్లి మార్కెట్ కూరగాయల వ్యాపారి హనుమంతరావు అవసరమైన కూరగాయాలను అందజేశారు. కార్యక్రమంలో నిమ్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ పి.రాజ్‌కుమార్, ఎంఆర్డీ ఇంఛార్జీ రాజ్ కుమార్, మీడియా రిలేషన్ అధికారి సత్యాగౌడ్, ప్లానింగ్ సెక్షన్ అధికారి సుజాత నాయక్, బిసి సంక్షేమ సంఘం నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల తనిఖీ



వెంకటేశ్వరకాలనీ: వినాయక మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్‌లు, ఇతరత్రా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ఉత్సవ కమిటీ నిర్వాహకులను అప్రమత్తం చేసేందుకు ఫిలింనగర్ ఫైర్ స్టేషన్ అధికారులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఫిలింనగర్, షేక్‌పేట, యూసుఫ్‌గూడ, కృష్ణానగర్, వెంకటగిరి ప్రాంతాల్లో ఫిలింనగర్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది మండపాల నిర్వాహకులతో మాట్లాడి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఏదైనా ఘటన జరిగితే సంప్రదించాల్సిన నెంబర్లను కూడా నిర్వాహకులకు అందించారు. ప్రతిరోజూ గణేష్ మండపాలను సందర్శించి అక్కడ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు.

వాకర్ మెడలోని చైన్ స్నాచింగ్

బంజారాహిల్స్: వాకింగ్ కోసం పార్కు వైపు నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి మెడలో నుంచి గొలుసు లాక్కొని పరారైన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... రోడ్ నెం. 12లోని ఎన్బీటీ నగర్ బస్తీకి చెందిన బోడ కిషన్ శనివారం ఉదయం వాకింగ్ కోసం జగన్నాథ టెంపుల్ వైపు నుంచి కేబీఆర్ పార్కు వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో ఎదురుగా బైక్‌పై వచ్చిన ఆగంతకుడు వాకింగ్ చేస్తున్న కిషన్ మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసు తస్కరించి పరారయ్యాడు. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన క్రైం పోలీసులు ఇక్కడ సీసీ ఫుటేజీలను పరిశీలించారు. నిందితుడిని గుర్తించారు.

బాక్సింగ్‌లో సత్తాచాటిన విద్యార్థికి మంత్రి అభినందన


విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

బంజారాహిల్స్: హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన క్రీడా పోటీల్లో రాజ్‌భవన్ స్కూల్ 10వ తరగతి విద్యార్థి ఓంకార్‌నాయక్ బాక్సింగ్‌లో అండర్–17లో రజత పతకం గెలుచుకున్నారు. విద్యార్థిని క్రీడల శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ఈ అరుదైన ఘనత సాధించిన విద్యార్థికి మంచి భవిష్యత్ ఉందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కరుణశ్రీ, పీఈటీ పీర్కొండ, ఉపాధ్యాయులు అవార్డు సాధించిన ఓంకార్‌నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు బాక్సింగ్ పోటీల్లో సాధించేందుకు పాఠశాల సంపూర్ణ సహకారం అందిస్తుందని అన్నారు.

సీపీని కలిసిన ప్రీవెడ్డింగ్ షూట్ ఎస్ఐ జంట

- శుభాకాంక్షలు తెలిపిన సీపీ సీవీ ఆనంద్
- తాము చేసిన పనికి క్షమాపణలు తెలిపిన నవదంపతులు


సీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన ఎస్ఐ జంట

హిమాయత్‌నగర్: ఇటీవల పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో ప్రీ వెడ్డింగ్ షూట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ అయిన ఎస్ఐ జంట నగర సీపీ సీవీ ఆనంద్‌ను కలిశారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఐసీసీసీ టవర్స్‌లో కలసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జంటకు సీపీ సీవీ ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు. పంజగుట్ట పీఎస్‌లో ఎస్ఐగా చేస్తున్న భావన, ఏఆర్ ఎస్ రావూరి కిషోర్‌లకు పెళ్లి కుదిరింది. ఈ నేపథ్యంలో ఇటీవల పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో పోలీసు కాన్వాయ్‌లను వాడుకుంటూ ప్రీ వెడ్డింగ్ షూట్‌ని చేశారు. ఈ వీడియో కాస్త నెట్టింట వైరల్ కావడంతో కొందరు నెగిటివ్ కామెంట్స్ చేయగా.. మరికొందరు పాజిటివ్ కామెంట్స్ చేశారు. ఈ వ్యవహారంపై సీపీ సీవీ ఆనంద్ సైతం పాజిటివ్‌గానే స్పందించడంతో పోలీసుల్లో మరింత ఉత్సాహం ఏర్పడింది. అయితే వారిద్దరూ సీపీని కలిసిన సందర్భంగా డ్యూటీలో ఉంటూ ఆరకంగా ప్రీవెడ్డింగ్ షూట్ లాంటిది చేయడం తప్పుగా భావించారని, తాము చేసిన పనికి వారు క్షమాపణలు చెప్పినట్లుగా సీపీ 'ఎక్స్'(ట్విట్టర్) ద్వారా తెలిపారు.

ఘనంగా సమగ్రతా ర్యాలీ


సమగ్రతా ర్యాలీ నిర్వహిస్తూ మట్టి సేకరిస్తున్న దృశ్యం

పంజగుట్ట: భారత సైనికులు, కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్ర హైదరాబాద్ సౌజన్యంతో శనివారం మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందని ఇందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమర జవాన్‌ల స్మృతి చిహ్నాన్ని నిర్మిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్ కమాండర్స్ భారత దేశ సమగ్రతను, దేశ రక్షణ కొరకు మన సైనికులకు ఎప్పుడూ అండగా ఉంటామని, దేశ పౌరులుగా వారిని ఎప్పుడూ గౌరవిస్తామని, సన్మానిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సమగ్రతా ర్యాలీ ప్రేమ్‌నగర్, వెంకటరమణకాలనీ, వీర్‌నగర్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వరకు కొనసాగింది. ప్రేమ్‌నగర్‌కు చెందిన జై జవాన్ జై కిసాన్ యువజన సంఘం, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సేవా సంఘం, ప్రేమ్‌నగర్ మహిళా మండలి, సెయింట్ క్రిస్టఫర్ స్కూల్, ప్రేమ్‌నగర్ మహిళా మండలి, కుతుబ్‌షాహి మజ్జిద్ కమిటీ, భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువజ కేంద్రం యువజన అధికారి కుష్బు గుప్త, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ బి.ఆర్.సహో, ప్రవీణ్ రావత్, ఆయా సంఘాల ప్రతినిధులు భగవాన్ దాస్, మున్న, రాజేందర్ కుమార్, దాసరి విశ్వనాథం, మధురవేణి, సునీత, రుక్మిణి పాల్గొన్నారు.

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో మోసం

న్యాయం చేయాలంటూ బాధితుల ఆందోళన


ఆందోళన చేస్తున్న బాధితులు

బంజారాహిల్స్: ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిన మహేంద్ర కుమార్ అగర్వాల్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆదోళన చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 4 గ్రీన్ వ్యాలీలో ఉన్న ది అడ్రస్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే మహేంద్రకుమార్ అగర్వాల్ నివాసం ముందు బాధితులు శనివారం బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో అప్పటి గతి ట్రాన్స్‌పోర్ట్ అధినేత మహేంద్రకుమార్ అగర్వాల్ తమ వద్ద మహేంద్ర ఇన్వెస్ట్‌మెంట్‌తో పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేశారని డబ్బులు అడుగుతున్న ప్రతీసారి దాటవేస్తూ వస్తున్నాడని ఆరోపించారు. సుమారు 100 మంది వద్ద నుంచి 133 కోట్ల రూపాయల వరకు మహేంద్రకుమార్ అగర్వాల్ వసూలు చేసినట్లు తెలిపారు. తమ డబ్బులతో పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు ఇప్పిస్తానని మభ్యపెట్టి మోసగించారని తెలిపారు. పలుమార్లు చర్చలకు పిలిచి చెక్కులు కూడా ఇచ్చారని ఆయా అకౌంట్లలో డబ్బులు లేకపోవడంతో అవి బౌన్స్ అయ్యాయని వివరించారు. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని బాధితులు సందీప్ షా, రాజేష్‌కుమార్ తివారి తెలిపారు. తమకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

మహిళా బిల్లు ఆమోదంపై హర్షాతిరేకాలు


మహిళలతో ఆనందం పంచుకుంటున్న ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రూపొందించిన బిల్లు ఆమోదం పొందడంతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు ఎమ్మెల్యే దానం క్యాంపు కార్యాలయంలో సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి తమ సంతోషాన్ని ప్రకటించారు. సీఎం కేసీఆర్ గతంలోనే అసెంబ్లీలో 33 శాతం బిల్లు కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపించి విషయాన్ని గుర్తుచేశారు. బిల్లు కోసం కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కవిత పోరాటం వల్లనే కేంద్రం దిగివచ్చిందని స్పష్టం చేశారు. నియోజకవర్గం మహిళల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి మహిళ తమ ఓటును బీఆర్ఎస్‌కే వేసి కృతజ్ఞత చాటుకుందామని పేర్కొన్నారు. మహిళల మీద సీఎం కేసీఆర్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మహిళల ఓట్లే ఈసారి కీలకం కానున్నాయన్నారు. కవిత పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాలని సూచించారు.

జేహెచ్‌పీఎస్‌కు కే-12 స్కూల్ లీడర్స్ అవార్డు



ఫిలింనగర్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ మరో మైలురాయికి చేరుకుంది. విద్యలో సాంకేతికతను సమగ్రపర్చడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కే12 స్కూల్ లీడర్స్ అవార్డును జేహెచ్‌పీఎస్ ప్రిన్సిపాల్ ఎం. వరలక్ష్మి అందుకున్నారు. ఎల్‌డ్రోక్ ఇండియా కే12 అవార్డులు దేశ వ్యాప్తంగా డైనమిక్ ఎడ్యుకేషనల్ సర్వీస్‌లు అందించే దూరదృష్టిగల విద్యావేత్తలు, ఫెసిలిటేటర్ల అత్యుత్తమ ప్రయత్నాలను గుర్తిస్తుంది. ఈ గౌరవాలు ప్రముఖ ఎల్‌డ్రోక్ ఇండియా కే12 సమ్మిట్‌లో ఆవిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎ.శ్రవణ్ కుమార్ రావు ఈ అవార్డును గెలుచుకోవడం ఆనందం వ్యక్తం చేశారు. సాంకేతికతో నడిచే విద్యాపరిష్కారాలను ఆవిష్కరించడానికి సమగ్రపర్చడానికి పాఠశాల అంకితభావానికి ఈ అవార్డు నిదర్శనంగా నిలుస్తున్నట్లు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహా గణపతిని దర్శించుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్


మహాగణపతికి హారతి ఇస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ఖైరతాబాద్: ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు శనివారం జనం బారులు తీరారు. ఉదయం నుంచి రాత్రి వరకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ బస్సుల్లో, వాహనాల్లో భారీగా తరలిరావడంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ మహాగణపతిని మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రిని ప్రత్యేకంగా సన్మానించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మహేష్‌యాదవ్, బి.శ్యాంకుమార్, రాజ్‌కుమార్, బి.వినీత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానంలో అగ్రగామిగా తెలంగాణ



లక్డీకాపూల్: అవయవ దానంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. శనివారం ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా చెన్నైలో జరిగిన కార్యక్రమంలో జీవన్ దాన్ సంస్థ నెఫ్రాలజీ విభాగం ప్రధాన అధ్యాపకురాలు ప్రొఫెసర్ డాక్టర్ జి.స్వర్ణలత తమిళనాడు ఆరోగ్య శాఖ మంత్రి సుబ్రమణియన్ చేతుల మీదుగా బెస్ట్ స్టేట్ అవార్డును అందుకున్నారు. 2022లో 194 మంది దాతలు తెలంగాణ నుంచి అవయవ దానం చేయడంతో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు.

చిన్నారులకు నృత్య పోటీలు



శ్రీనగర్‌కాలనీ: రాజీవ్‌నగర్‌కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కాలనీ చిన్నారులకు మ్యూజికల్ డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, సత్యనారాయణ, కిలారి హిమవర్ష, మూర్తిచౌదరి, రజని బహుమతులను అందించారు.

గంగ ఒడికి గౌరీ సుతుడు

ఉత్సాహంగా నిమజ్జన వేడుకలు

ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డులలో శనివారం నిమజ్జన ఊరేగింపు ఉత్సవాలు జోరుగా సాగాయి. నివాసాల్లో పూజలందుకున్న గణనాథులతో పాటు చిన్న చిన్న విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ మార్గ్‌కు విచ్చేశారు. అయిదు అడుగులకంటే ఎక్కువ ఎత్తున విగ్రహాలను ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్ బండ్ వైపు, అంతకన్నా తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను నెక్లెస్ రోడ్డులోని బేబీపాండ్ వైపు అధికారులు మళ్లించారు. – బంజారాహిల్స్




ఎన్టీఆర్ మార్గ్‌లో నిమజ్జన వేడుకలు




శ్రీనగర్‌కాలనీ: నిమజ్జనోత్సవంలో ఎల్లారెడ్డిగూడ సన్‌సిటీ అపార్ట్‌మెంట్‌వాసులు


శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డలో పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివయాదవ్



క్లుప్తంగా...

ఏపీలో 'ఇంగ్లిష్' విద్యావిధానం భేష్

సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి



ఖమ్మంగాంధీచౌక్: ఆంధ్రప్రదేశ్‌లో ఇంగ్లిష్ విద్యకు అక్కడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని సినీనటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి అభినందించారు. శనివారం ఖమ్మం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో ఇంగ్లిష్ మీడియం అమలును ప్రశంసించారు. ఇదే తరహా విధానాన్ని దేశవ్యాప్తంగా కూడా అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మాతృభాష తెలుగు అయినా.. మనుగడ భాష ఇంగ్లిష్ అన్నారు. మన జీతం, జీవితం ఇంగ్లిష్‌తోనే ముడిపడి ఉంటుందన్నారు. గ్రామం మొదలు ప్రపంచం వరకు గ్లోబలైజేషన్ అయిననేపథ్యంలో అందరూ ఆంగ్లం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య ద్వారా సామాజిక న్యాయం దక్కుతుందని, ఇంగ్లిష్ విద్య శక్తిమంతమైందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేర్కొన్నారని తెలిపారు.

కాంగ్రెస్ ఎంపీలు మహిళా బిల్లులో ఎందుకు పాల్గొనలేదు?

తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ రాజీవ్ సాగర్

సాక్షి, హైదరాబాద్: పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశ సమయంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ నిలదీశారు. మహిళలను కాంగ్రెస్ పార్టీ చులకనభావంతో చూస్తుందని శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ కోసం ప్రధానమంత్రికి తెలంగాణ సీఎం కేసీఆర్ లేఖ రాశారని, దేశంలోని అన్ని పార్టీలకు ఎమ్మెల్సీ కవిత లేఖలు రాసి మద్దతు కూడగట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం బిల్లు పార్లమెంట్‌లో ఓటింగ్‌కు వచ్చినప్పుడు ఓటు వేయకుండా దొడ్డిదారిలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయటకు వచ్చారన్నారు.

బీజేపీ ఎంపీ రమేశ్ బిధూడీని అనర్హుడిగా ప్రకటించాలి: బీఎస్పీ

సాక్షి, హైదరాబాద్: బీఎస్పీ ఎంపీ కున్వర్ డానిష్ అలీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ రమేశ్ బిధూడీని వెంటనే లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని తెలంగాణ బీఎస్పీ డిమాండ్ చేసింది. బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సాంబశివగౌడ్, అరుణ, మైనారిటీ విభాగం కన్వీనర్లు అబ్రార్ హుస్సేన్ ఆజాద్, మౌలానా షఫీ మసూది పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు.

అంతా కనికట్టు

మఖిలో పుట్టి పుబ్బలో మాయమైన డొల్ల కంపెనీలు

- కేవలం స్కిల్ స్కాం డబ్బులు తరలించడానికే ఏర్పాటు
- స్కిల్ ఒప్పందం కుదిరిన నాలుగు రోజుల్లోనే రూ.లక్ష మూల ధనంతో పీవీఎస్‌పీ–స్కిలర్ కంపెనీ ఏర్పాటు
- ఆర్వోసీ బ్యాలెన్స్ షీట్లలో బయటపడ్డ స్కిలర్ బాగోతం
- ఏ అనుభవం లేని ఆ కంపెనీకి రూ.241.49 కోట్లు బదిలీ
- విలువైన పరికరాలు సరఫరా చేసినట్లు దొంగ ఇన్వాయిస్‌ల సృష్టి
- 2014లో ఏర్పాటైన ఇన్‌వెబ్, పాట్రిక్ ఇన్ఫో, భారతీయ గ్లోబల్ కంపెనీలు 2018 తర్వాత మూత
- ఆర్వోసీలో నమోదు కాని కంపెనీల పేరిటా బిల్లులు చెల్లింపు




సాక్షి, అమరావతి: నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ పేరుతో డబ్బులు కొట్టేయడానికి టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో అడుగులు వేశారు. స్కిల్ సెంటర్స్ పేరుతో డొల్ల కంపెనీల ద్వారా డబ్బు ఎలా తరలించాలో ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకున్న తర్వాతే ఏపీఎస్ఎస్‌డీసీని తెరపైకి తెచ్చి.. సీమెన్స్ ముసుగులో ఒప్పందం చేసుకున్నారు. ఎటువంటి పరికరాలు సరఫరా చేయకుండానే చేసినట్లు దొంగ ఇన్వాయిస్‌లను సృష్టించి రూ.241 కోట్లు కాజేశారు. ఈ బాగోతమంతా ఎన్‌ఫోర్స్‌మెంట్, జీఎస్టీ ఇంటెలిజెన్స్, సెబీ, ఫోరెన్సిక్ ఆడిట్స్‌లో పక్కా ఆధారాలతో బయటపడింది. ఇందుకోసం అప్పటికప్పుడు కొన్ని షెల్ కంపెనీలను పుట్టించగా, హవాలా మార్గంలో నగదును సరఫరా చేసే కొన్ని షెల్ కంపెనీలను ఎంచుకున్నారు. మొత్తం ఈ కుంభకోణంలో సీమెన్స్ ముసుగులో డిజైన్‌టెక్ కీలకంగా వ్యవహరించింది. డిజైన్ టెక్ నుంచి రెండు షెల్ కంపెనీలకు మొత్తం నగదును పంపించి, అక్కడ నుంచి అనేక షెల్ కంపెనీల ద్వారా తిరిగి ఆ నగదు చంద్రబాబు సూచించిన వ్యక్తులకు చేరినట్లు దర్యాప్తులో షెల్ కంపెనీల ప్రతినిధులు అంగీకరించారు.

రూ. లక్షతో రూ. 241 కోట్లు

నగదును తరలించడం కోసం స్కిలర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో పీవీఎస్‌పీ ఐటీ స్కిల్స్ ప్రాజెక్ట్‌గా పిలిచేవారు) పేరుతో ఒక డొల్ల కంపెనీని అప్పటికప్పుడు ఏర్పాటు చేశారు. ఏపీఎస్ఎస్‌డీసీతో ఒప్పందం కుదిరిన కొద్ది రోజులకే 2015 మార్చి30న స్కిలర్ కంపెనీని ఏర్పాటు చేసినట్లు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్వోసీ) డేటా స్పష్టం చేస్తోంది. న్యూఢిల్లీ కేంద్రంగా ప్రతిక్ రమన్‌భాయ్ పటేల్, అబ్దుల్ రఫుల్ హాయ్ కేవలం లక్ష రూపాయల మూల ధనంతో స్కిలర్ ఎంటర్‌ప్రైజెస్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి వరకు ఎటువంటి అనుభవం లేని ఈ కంపెనీకి ఏకంగా రూ.241.49 కోట్ల విలువైన హార్డ్‌వేర్ పరికరాలను సరఫరా చేసే కాంట్రాక్టును అప్పగించారు. 717 దొంగ ఇన్వాయిస్‌లను సృష్టించి వాటి ద్వారా డబ్బులు కొట్టేశారు. స్కిలర్ కంపెనీ 2016–17 ఆర్థిక సంవత్సరంలో ఈ స్కిల్ ల్యాబ్స్‌కు రూ.241.49 కోట్ల విలువైన హార్డ్‌వేర్ పరికరాలను సరఫరా చేసి డబ్బులు తీసుకున్నట్లు దొంగ రికార్డులు సృష్టించారు. కానీ ఆ వివరాలను ఎక్కడా ఆ కంపెనీ అకౌంట్స్‌లో చూపించలేదు. 2016–17 సంవత్సరానికి స్కిలర్ కంపెనీ ఆర్‌వోసీకి సమర్పించిన ఆర్థిక స్టేట్‌మెంట్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఆ సంవత్సరంలో కేవలం రూ.99.03 కోట్ల విలువైన పరికరాలు మాత్రమే సరఫరా చేసినట్లు దొంగ లెక్కలు చూపించారు. వాస్తవానికి ఒక్క రూపాయి విలువైన పరికరాలు కూడా సరఫరా చేయలేదు. స్కిల్ కుంభకోణంపై సీఐడీ విచారణ ప్రారంభించిన తర్వాత స్కిలర్ తన దుకాణం మూసేసినట్లు ఆర్వోసీ రికార్డులు సూచిస్తున్నాయి. 2021లో చివరిసారిగా బ్యాలెన్స్ షీట్లు సమర్పించిన స్కిలర్ గత రెండేళ్ల నుంచి ఎటువంటి సమాచారాన్ని ఆర్వోసీకి ఇవ్వడం లేదు.

డబ్బులు వచ్చాక దుకాణం బంద్

స్కిలర్ చేతికి వచ్చిన రూ.241.49 కోట్లను పాట్రిక్ ఇన్ఫో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్‌వెబ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, భారతీయ గ్లోబల్ ఇన్ఫో మీడియా లిమిటెడ్, ఐటీ స్మిత్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి అనేక డొల్ల కంపెనీల ద్వారా చంద్రబాబు గూటికి తరలించేశారు. ఈ కంపెనీలు కేవలం స్కిల్ కుంభకోణం సమయంలో మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాయని, ఆ తర్వాత పని చేయలేదని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. రూ.లక్ష మూలధనంతో 2012లో న్యూఢిల్లీ కేంద్రంగా ఏర్పాటైన ఇన్‌వెబ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డొల్ల కంపెనీని 2016లో నగదు తరలించిన తర్వాత మూసేశారు. 2016లో చివరిసారిగా బ్యాలెన్స్ షీట్ సమర్పించిన ఈ కంపెనీ ఆ తర్వాత నుంచి ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని, ప్రస్తుతం ఇది మూతపడిన కంపెనీగా ఆర్వోసీ రికార్డుల్లో పేర్కొన్నారు. మరో డొల్ల కంపెనీ పాట్రిక్ ఇన్ఫో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా న్యూఢిల్లీ కేంద్రంగా రూ.లక్షతో మొదలైంది. స్కిల్ కుంభకోణం నిధుల తరలింపు పూర్తయిన తర్వాత 2018లో ఈ కంపెనీ మూతపడింది. 2018 తర్వాత ఈ కంపెనీ ఎటువంటి బ్యాలెన్స్ షీట్లను సమర్పించలేదని, ప్రస్తుతం ఈ కంపెనీ మూసివేసిన కంపెనీగా ఆర్వోసీ రికార్డుల్లో చూపిస్తోంది. రూ.లక్షతో న్యూఢిల్లీ కేంద్రంగా ప్రారంభమైన భారతీయ గ్లోబల్ ఇన్ఫో మీడియా లిమిటెడ్ 2018 డిసెంబర్ 10 తర్వాత నుంచి ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని ఆర్వోసీ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అంటే ఈ డొల్ల కంపెనీలన్నీ నగదు తరలించాక కనుమరుగయ్యాయని స్పష్టమవుతోంది. ఇలా దొంగ ఇన్వాయిస్‌లతో నగదును తరలించడమే కాకుండా, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను కోరుతూ దరఖాస్తు చేయడంతో పుణేలోని జీఎస్టీ ఇంటెలిజెన్స్ రంగంలోకి దిగి తీగ లాగితే మొత్తం డొంకంతా బయట పడింది.



2018 తర్వాత నుంచి భారతీయ గ్లోబల్ ఇన్ఫో మీడియా లిమిటెడ్‌లో ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్న ఆర్వోసీ రికార్డులు

హవాలా నగదు తరలింపులో ఏసీఐ దిట్ట

అల్లైయిడ్ కంప్యూటర్స్ ఇంటర్నేషనల్ (ఆసియా) లిమిటెడ్ (ఏసీఐ) నకిలీ ఇన్వాయిస్‌లతో నగదును తరలించడంలో దిట్ట. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదైన ఈ కంపెనీకి ఈ విషయంలో పెద్ద రికార్డే ఉంది. 2013–14 నుంచి 2019–20 వరకు ఈ కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌ను పరిశీలిస్తే స్కిల్ కుభంకోణం సమయంలో ఏసీఐ ద్వారా ఎంత నగదు తరలించారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కుంభకోణం ముందు, తర్వాత ఏడాదికి రూ.లక్షల్లో మాత్రమే ఆదాయాన్ని చూపిన ఈ కంపెనీ.. కుంభకోణం సమయంలో రూ. కోట్లల్లో ఆదాయం చూపించడం గమనార్హం. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం అంటే 2015–16లో రూ.30.52 కోట్లు, 2016–17లో రూ.35.77 కోట్లు, 2018–19లో రూ.9.77 కోట్లు ఆదాయాన్ని చూపించిన ఈ కంపెనీ 2019–20కి వచ్చే సరికి కేవలం రూ.2 లక్షల ఆదాయాన్ని మాత్రమే చూపించింది. ఈ కంపెనీ లావాదేవీలపై అనుమానం వచ్చిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా 2017లో రంగంలోకి దిగి విచారణ ప్రారంభించింది. ఈ విచారణలో సేకరించిన సమాచారం ఆధారంగా సెబీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ వారికి సమాచారమిస్తే వారు ఆయా కంపెనీలకు నోటీసులు జారీ చేశారు. ఫోరెన్సిక్ ఆడిట్ సందర్భంగా కంపెనీకి, కంపెనీ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేయగా, వారు నిజాలను ఒప్పేసుకున్నారు. ఎటువంటి వస్తువులు సరఫరా చేయకుండానే చేసినట్లు ఇన్వాయిస్‌లు సృష్టించి డిజైన్ టెక్ నుంచి నగదును తీసుకొని వాటిని వివిధ రూపాల్లో తిరిగి వారికే ఇచ్చినట్లు ఒప్పుకున్నారు. ఈ మేరకు ఏసీఐ ఎండీ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేశారు. వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు పేరుతో రూ.241 కోట్లు డొల్ల కంపెనీల ద్వారా కొట్టేస్తూ సాక్ష్యాలతో బయటపడినా టీడీపీ మీడియా మా బాబు నిప్పు అంటూ అడ్డగోలుగా వాదనలు చేయడం వారికే చెల్లింది.

విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- ఏపీ సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి వెల్లడి
- నీతి ఆయోగ్ గ్రోత్ హబ్స్ జాబితాలో వైజాగ్‌కు చోటు



సాక్షి, విశాఖపట్నం: నీతి ఆయోగ్ గ్రోత్ హబ్స్ జాబితాలో విశాఖపట్నం ఎంపికైన నేపథ్యంలో అభివృద్ధికి అవసరమైన భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో శనివారం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, టూరిజం ఆర్‌డీ శ్రీనివాస్ పాణి, మెట్రోరైల్ ఎండీ యూజేఎం రావు తదితరులతో మాట్లాడారు. విభాగాల వారీగా విశాఖలో చేపట్టనున్న ప్రాజెక్టులు, ప్రస్తుతం పురోగతిలో ఉన్న ప్రాజెక్టుల స్థితిగతుల్ని అడిగి తెలుసుకున్నారు. విశాఖ అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, బహుళ ప్రాజెక్టులతో విశాఖ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టనున్న ప్రాజెక్టుల గురించి, మెట్రో రైలు కారిడార్ గురించి పీపీటీ ద్వారా జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌లు వివరించారు. మెట్రో రైలు ప్రాజెక్టు నాలుగు విభాగాలుగా రూపొందుతోందని మెట్రో ఎండీ యూజేఎంరావు తెలిపారు. మొదటి విభాగంలో స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు, రెండోది గురుద్వార జంక్షన్ నుంచి పోస్టాఫీస్ వరకు, మూడోది తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్ వరకు, నాలుగోది కొమ్మాది నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 76.90 కి.మీ. మేర వేస్తున్నట్టు చెప్పారు. లైట్ కారిడార్, మోడరన్ కారిడార్ పేర్లతో రూపొందుతున్న మెట్రో రైలు ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని జవహర్‌రెడ్డి సూచించారు. అనంతరం జవహర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అర్బన్ గ్రోత్ హబ్ సిటీస్ జాబితాలో విశాఖ చోటు దక్కించుకోవడం గర్వకారణమన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌గా వెలుగొందాలంటే అర్బన్ సిటీస్ గ్రోత్ సెంటర్స్ ముఖ్యమని నీతి ఆయోగ్ గుర్తించిందని తెలిపారు. ఇందుకోసం నీతి ఆయోగ్ బృందం టోక్యో, న్యూయార్క్ వంటి 20 ప్రపంచస్థాయి నగరాల్ని అధ్యయనం చేసి రోడ్ మ్యాప్ సిద్ధం చేసిందని, ఇందులో భాగంగా విశాఖని ఎంపిక చేసిందని వివరించారు. విశాఖ నుంచి ముఖ్యమంత్రి పరిపాలనపై త్వరలోనే సమీక్ష నిర్వహిస్తామని సీఎస్ చెప్పారు.


నగర వార్తలు

ఉత్సాహంగా ఎడ్యుకేషన్ ఫెయిర్



బంజారాహిల్స్: విద్యారంగంలో ప్రఖ్యాతి గాంచిన టీకాలేజేడేస్ సంస్థ బంజారాహిల్స్‌లోని తాజ్‌దక్కన్ హోటల్‌లో శనివారం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించింది. ఇందులో అమెరికా, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, సింగపూర్‌తో పాటు వివిధ దేశాల యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారని సంస్థ చైర్మన్ సంతోష్ గుప్తా, ఎండీ సంజయ్ గుప్తా తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 100కుపైగా ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ప్రతినిధులు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ అడ్మిషన్ పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పొందడంతో పాటు ఇతరత్రా విషయాలను అందించేందుకు తాము కీలకంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ ఫెయిర్ ఆన్‌స్పాట్ అడ్మిషన్లను సులభతరం చేస్తుందన్నారు. పలు బ్యాంకులతో ఆర్థిక సాయం అందేలా తమ సంస్థ చూసుకుంటుందని తెలిపారు. వీసాప్రక్రియ కూడా తామే పర్యవేక్షిస్తామని అన్నారు.

వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేస్తున్నాం



సుల్తాన్‌బజార్: వైద్య ఆరోగ్యశాఖను పటిష్టం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కోఠి డీఎంహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లడ్డు వేలంలో రూ.1,00,116కు లడ్డును దక్కించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు సుభిక్షంగా ఉండేందుకు ఈ లడ్డును పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం అన్ని జిల్లాల్లో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు ఎం.రాజేందర్, జనరల్ సెక్రెటరీ జగదీశ్‌లతో కలిసి డీహెచ్ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షులు మామిడి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి హరి, కోశాధికారి క్రాంతికిరణ్, నగర నాయకులు చక్రధర్, ప్రభాకర్, కిరణ్‌రెడ్డి, క్రాంతిలతో పాటు పెద్ద ఎత్తున టీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ బందోబస్త్

ప్రతి గణేష్ మండపానికి జియో ట్యాగింగ్

- రూట్ మ్యాప్, చెరువులు, ట్రాఫిక్ రద్దీ అన్నీ నిక్షిప్తం
- నిరంతరం నిమజ్జనం తీరు పర్యవేక్షణ
- ఆకతాయిలపై నిఘా కోసం రంగంలోకి షీ టీమ్స్



నిమజ్జన సరళిని పరిశీలిస్తున్న రాచకొండ సీపీ చౌహాన్

సాక్షి, సిటీబ్యూరో: వినాయక నిమజ్జనానికి రాచకొండ పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కమిషనరేట్ పరిధిలోని చెరువులు, రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసిన పోలీసులు.. సాంకేతిక వినియోగంపై దృష్టి సారించారు. ఈసారి గణేష్ బందోబస్తు ప్రక్రియను క్యూఆర్ కోడ్ ద్వారా పరిశీలించనున్నారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో దాదాపు 10 వేల వినాయక మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఇచ్చారు.

ఇందులో విగ్రహ ప్రతిష్టాపన తేదీ, నిమజ్జనం తేదీ, రూట్ మ్యాప్ వంటి వివరాలన్నీ ఈ కోడ్‌లో భద్రపరిచారు. నిమజ్జనానికి సిద్ధం చేసిన చెరువుల వద్ద ఏర్పాటు చేసిన 500 సీసీటీవీ కెమెరాల లొకేషన్స్‌ను జియో ట్యాగింగ్ చేశారు. వీటిని ఈ క్యూఆర్ కోడ్‌కు జత చేశారు. విశేషంగా ఈ క్యూఆర్ కోడ్‌లో ఏ వినాయక మండపం వద్ద ఏ తరహా వినాయకుడిని నిలబెట్టారు? ఎన్ని విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఇంకాఎన్ని ఉన్నాయనేవి రియల్ టైంలో తెలిసిపోతాయి.

ఆకతాయిలపై షీ టీమ్స్ నిఘా..

సాధారణ ప్రయాణికులు, భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిమజ్జన ఏర్పాట్లు సాగేలా గట్టి చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకించి నిమజ్జనానికి వచ్చే మహిళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. అలాగే ఆకతాయిలపై నిఘా పెట్టేందుకు 10 షీ టీమ్స్ బృందాలు మఫ్టీలో తిరుగుతుంటాయి. వీటితో పాటు రాచకొండలో ఉన్న 1.83 లక్షల సీసీటీవీ కెమెరాలతో శాంతి భద్రతల పరిస్థితులను పోలీసు ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణతో పాటు విశ్లేషిస్తున్నారు. కమిషనర్ డీఎస్ చౌహాన్ నిమజ్జన బందోబస్తుతో పాటు నిరంతరం మండపాల వద్ద తనిఖీలను చేస్తూ పరిస్థితులను తెలుసుకుంటున్నారు.

ఆర్‌బీఐ ఉద్యోగి ఆత్మహత్య

వెంగళరావునగర్: ప్రేమించిన యువతి వివాహానికి ఒప్పుకోకపోవడం ఆర్‌బీఐ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విజయనగరం జిల్లా గంట్యాడ మండలం నీలవతి గ్రామానికి చెందిన వి.అనిల్ కుమార్(25) నగరంలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఎల్లారెడ్డిగూడలోని ఆర్‌బీఐ క్వార్టర్స్‌లో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో కొన్ని నెలల కిందట స్థానికంగా ఉన్న ఓ యువతిని ప్రేమించాడు. ఇరువురు వివాహం చేసుకోవడానికి ఇష్టపడినప్పటికీ యువతి తల్లిదండ్రులు మాత్రం అంగీకరించలేదు. దాంతో అనిల్‌కుమార్ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. మానసిక వేదనతోనే కొంతకాలం నుంచి కుంగిపోతున్నాడు. ఈ క్రమంలో శనివారం సాయిప్రకాశ్ అనే అతని స్నేహితుడు అనిల్‌కుమార్ ఇంటికి వచ్చాడు. తలుపు తీసి చూడగా అనిల్‌కుమార్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని కనిపించాడు. ఆందోళనకు గురైన సాయిప్రకాశ్ వెంటనే పోలీసులకు, చౌటుప్పల్ సమీపంలో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్న అనిల్ సోదరుడు కిరణ్‌కుమార్‌కు ఫోన్ల ద్వారా సమాచారాన్ని అందించారు. వారు వచ్చి చూసేసరికి అతను మృతి చెంది ఉన్నాడు. మానసిక వేదనతోనే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గౌలిదొడ్డి గురుకులంలో ఐటీ ఉద్యోగుల సందడి



గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

రాయదుర్గం: గౌలిదొడ్డి గురుకులంలో ఐటీ ఉద్యోగులు సందడి చేశారు. గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వట్టికొండపాపారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో 100 మంది నానక్‌రాంగూడలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలోని జెన్‌ప్యాక్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన ఐటీ ఉద్యోగులు తమ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఇందులో పాల్గొన్నారు. జెన్‌ప్యాక్ట్ సంస్థ సీఎస్ఆర్ హెడ్ మనీష్,సీఎస్ఆర్ అసోసియేట్‌కం దూరి నరేష్, సాయికిరణ్, దీపక్‌ల పర్యవేక్షణలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఈ హరితహారం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రిన్సిపల్ పాపారావు పర్యవేక్షణలో 1500 పండ్ల మొక్కలను కళాశాల ప్రాంగణంలో నాటారు. ఈ కార్యక్రమంతో కళాశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.

మెగా డీఎస్సీ ప్రకటించకపోతే | సత్తా చూపిస్తాం

- రాష్ట్ర ప్రభుత్వానికి డీఎస్సీ అభ్యర్థుల హెచ్చరిక



అభివాదం చేస్తున్న కోదండరామ్, వివిధ పార్టీ నేతలు

హిమాయత్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించకపోతే ఆరు లక్షల మంది అభ్యర్థులు, అభ్యర్థుల కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కూల్చేందుకు కూడా వెనకడుగు వేసేది లేదని డీఎస్సీ అభ్యర్థులు హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 13,500 డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామంటూ ప్రకటించి..ఇప్పుడు కేవలం 5వేల పోస్టులే భర్తీ చేస్తామనడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ వైఖరి మార్చుకుని 13,500డీఎస్సీ పోస్టులను తక్షణం భర్తీ చేయాలని లేనిపక్షంలో తమ సత్తా ఎంటో వచ్చే ఎన్నికలోల చూపిస్తామంటూ అభ్యర్థులు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో భవిష్యత్ కార్యచరణపై సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ జనసమితి వ్యవస్థాపకులు, ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ..ఈప్రభుత్వానికి పోస్టులు భర్తీ చేసే ఉద్దేశ్యం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిరోజూ వచ్చే కమీషన్లను కలెక్ట్ చేసుకుని వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చి..వారి నుంచి కమీషన్ల రూపంలో డబ్బు తీసుకోవడం పరపాటిగా మారిందన్నారు. అటువంటి ఆలోచనలు కలిగిన వ్యక్తి ఉద్యోగాల భర్తీపై ఏవిధమైన వైఖరితో ఉంటారో అభ్యర్థులు ఆలోచించుకోవాలన్నారు. ఒక్కో ఓటు రూ.1500కు వస్తుంది అనే ఏకైక అత్యాశతో ఎందరో నిరుద్యోగుల్ని ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో అభ్యర్థులు భారీ బహిరంగ సభ లాంటిది ఏర్పాటు చేయాలని అంతకంటే ముందు ప్రతి జిల్లా కేంద్రంలో దీక్షలు చేయాలంటూ పిలుపునిచ్చారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో అభ్యర్థులు, అభ్యర్థుల కుటుంబీకులు బుద్ధి చెప్పాలని సూచించారు. ప్రొఫెసర్ అశోక్ మాట్లాడుతూ..డీఎస్సీ భర్తీ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారు కాబట్టి హైకోర్టును ఆశ్రయించాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ జేఏసీ నాయకులు నీల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాట నుంచి నటనకు ప్రయాణం

'పాపం పసివాడు' వెబ్‌సిరీస్‌లో ఇండియన్ ఐడల్ శ్రీరామ చంద్ర

సాక్షి, సిటీబ్యూరో: సినీ రంగంలో ప్రముఖ సింగర్‌గా, ఇండియన్ ఐడల్ విజేతగా పాటల ప్రయాణాన్ని సంపూర్ణంగా ఆస్వాదించానని, ప్రస్తుతం నటుడిగానూ నిరూపించుకోవడం తనకు దక్కిన అద్భుత అవకాశమని శ్రీరామ చంద్ర సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన ముఖ్య కథానాయకునిగా నటించిన 'పాపం పసివాడు' అనే కామెడీ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీ వేదికగా సెప్టెంబర్ 29వ తేదీ నుంచి ప్రసారం కానుంది. శనివారం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించిన ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు సందీప్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ చంద్ర మాట్లాడుతూ., సింగర్‌గానూ, నటుడిగాను రెండు వేదికలను సమన్వయం చేసుకుంటున్నానని, వ్యక్తిగత జీవితంలో అయనకు దగ్గరగా ఉన్న కథాంశం కావడంతో మరింత ఉత్సాహంగా నటనను ప్రదర్శించానని అన్నారు. కార్యక్రమంలో వెబ్‌సిరీస్ దర్శకులు లలిత్ కుమార్, నిర్మాత అఖిలేష్ తదితర సినిమా బృందం పాల్గొన్నారు.



ఘనంగా ఏఎన్ఆర్ పాన్ ఇండియా అవార్డ్స్



ఎస్వీ రామారావును సత్కరిస్తున్న విజయవర్మ, చైతన్య జంగా

సాక్షి, సిటీబ్యూరో: దివంగత ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వర రావు శత జయంతిని పురస్కరించుకొని ఎఫ్‌టీపీసీ ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు ఏయన్నార్ సెంటినరీ పాన్ ఇండియా అవార్డ్స్ వేడుక నిర్వహించాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకలో సినీ, సామాజిక రంగాలకు చెందినవారిని సత్కరించారు. ఈ వేడుకలో నిర్మాతలు రమేశ్‌ప్రసాద్, దామోదర్ ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ, ప్రసన్న కుమార్, దర్శకుడు వైవీఎస్ చౌదరి తదితర సినీ రంగ ప్రముఖులతో పాటు సామాజికవేత్త వరలక్ష్మి, ఫిట్‌నెస్ ట్రైనర్ అను ప్రసాద్ తదితరులు ముఖ్య ఆతిథులుగా పాల్గొన్నారు. 'దేశ వ్యాప్తంగా అక్కినేని నాగేశ్వర రావుగారిని స్మరించుకొనేలా చేయాలనే ఉద్దేశ్యంతోనే వివిధ రంగాలకు చెందిన ఇతరాష్ట్రాల ప్రముఖులను సత్కరించుకున్నాం. ఇంతమంది ప్రముఖులను ఒకే వేదిక మీద సత్కరించటం ఆనందంగా ఉంది' అని సంస్థ వ్యవస్థాపకులు చైతన్య జంగా, వీఎస్ విజయ్‌వర్మ పాకలపాటి అన్నారు.


నగరంలో.. క్లౌడ్‌నైన్ హాస్పిటల్



సాక్షి,సిటీబ్యూరో: గర్భిణుల ఆరోగ్య సేవలకు, నవజాత శిశు సంరక్షణకు పేరొందిన క్లౌడ్‌నైన్ ఆసుపత్రి నగరంలోని హైటెక్ సిటీలో ఏర్పాటైంది. దీనిని సంస్థ వ్యవస్థాపక ఇడి డా.ఆర్.కిషోర్ కుమార్ ప్రారంభించారు.. ఇప్పటికే బంజారాహిల్స్‌లోని తమ ఆసుపత్రి నగరవాసులకు సేవలు అందిస్తోందని నగరంలో రెండో శాఖగా దీన్ని ఏర్పాటు చేశామని సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. దేశ వ్యాప్తంగా 12 నగరాల్లో 29 ఆసుపత్రులు ఏర్పాటు చేశామన్నారు.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 24-9-2023







జ్ఞాపకాల 'రే'ఖలు

సత్యజిత్ రే చిత్రాలు కాలాతీతమైనవి. ఆ జ్ఞాపకాలు ఏ కాలానికైనా అపురూపమైనవి. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్ యాక్షన్ హౌజ్ డెరివాజ్ అండ్ ఐవ్స్ సత్యజిత్ రే సినిమాలకు సంబంధించి రేర్ పోస్టర్లు, ఫోటోగ్రాఫిక్ స్టిల్స్, లాబీ కార్డ్స్, సినాప్సిస్ బుక్‌లెట్స్‌తో పాటు ఆయన రూపొందించిన కళారూపాలను వేలం వేసింది. ఈ వేలంలో పాల్గొనడానికి రే అభిమానులు, సినీ పండితులు, ఆర్ట్ కలెక్టర్‌లు ఆసక్తి చూపుతున్నారు. కాలం కంటే ముందు ఉన్న ఆలనాటి పోస్టర్ డిజైనింగ్, కాలిగ్రాఫిక్ క్వాలిటీని అర్థం చేసుకోవడానికి... స్థూలంగా చెప్పాలంటే ఐకానిక్ ఫిల్మ్‌మేకర్ అద్భుత ప్రయాణాన్ని అన్వేషించడానికి ఈ వేలం ఒక సాధనం అవుతుంది.

ఇళ్ల ధరలు కాదు... ఇళ్లే ఆకాశాన్ని అంటాయి!



'ఇళ్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి' అంటుంటారు.

ఈ ఆర్టిస్ట్ మాత్రం 'ధరలు కాదు ఇళ్లే ఆకాశంలో ఉంటే ఎలా ఉంటుంది!' అనుకొని మాయజాలాన్ని సృష్టించాడు. మహా పట్టణాలు భవంతులతో కిక్కిరిసిపోతున్నాయి. నిర్మాణాలతో నేల నిండిపోయింది. పైన ఆకాశం మాత్రం ఖాళీగా కనిపిస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్క్రిప్ట్ రైటర్, డిజిటల్ క్రియేటర్ ప్రతీక్ అరోరా 'ఫ్లోటింగ్ బిల్డింగ్స్' ఏఐ ఆర్ట్ సిరీస్‌ను సృష్టించాడు.

వీటికి ముంబై మహా నగరాన్ని నేపథ్యంగా తీసుకొని 'ముంబై సర్రియల్ ఎస్టేట్' అనే కాప్షన్ ఇచ్చాడు. 'మీరు సరదాకు ఇలా చేశారు గానీ ఆకాశం కూడా బిల్డింగ్‌లతో కిక్కిరిసిపోయే రోజు ఎంతో దూరంలో లేదు' అని భవిష్యవాణి చెప్పాడు ఒక నెటిజనుడు.

నమస్తే... కోహ్-నీ-చీ-వా... అనియో

హిందీ, బెంగాలీ, అస్సామీ, కొరియన్, జపనీస్, ఇంగ్లీష్... ఆరు భాషలు అనర్గళంగా మాట్లాడుతూ నెటిజనుల చేత 'వావ్' అనిపిస్తోంది కంటెంట్ క్రియేటర్ కృతి. జపాన్‌లో ఉంటున్న కృతి జపనీస్ కల్చర్‌పై ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తుంటుంది. 'మల్టీలింగ్వల్ ఇండియన్ గర్ల్' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో 14.1 మిలియన్‌లు అంటే కోటీ నలభై ఒక్క లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 'ఒక్క భాష నేర్చుకోవడానికే ఆపసోపాలు పడుతుంటాం. అలాంటిది చిన్న వయసులోనే కృతి ఆరు భాషలు అవలీలగా మాట్లాడడం అపూర్వంగా ఉంది' అంటూ నెటిజనులు స్పందించారు.

ఇద్దరు సౌత్ కొరియన్ కంటెంట్ క్రియేటర్‌లు బెంగాలీ బేషుగ్గా మాట్లాడుతున్న వీడియో ఒకటి ఇటీవల వైరల్ అయింది. ఆ ఇద్దరిలో ఒకరు హోటల్‌లో పనిచేస్తాడు. హోటల్‌కు వచ్చే బెంగాలీ గెస్ట్‌ల సహాయంతో ఆ భాష నేర్చుకున్నాడు.



వైరల్

కా క్లాత్ స్టోర్



ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఉన్న ఓ క్లాత్‌స్టోర్‌కు గత ఏడు సంవత్సరాలుగా చంద్రమణి డైలీ విజిటర్. అయితే చంద్రమణి అనేది మహిళ పేరు కాదు. ఒక ఆవు పేరు. చంద్రమణి రోజూ క్లాత్‌స్టోర్‌లోకి వచ్చి కాసేపు ఉండి పోతుంది. క్లాత్ స్టోర్ యజమాని పదమ్ డాక్లియా ఎప్పుడూ ఆవును విసుక్కోలేదు. పైగా భక్తి భావంతో పూజిస్తాడు. వస్త్ర దుకాణానికి వచ్చే కొనుగోలు దారులకు ఈ ఆవు స్పెషల్ ఎట్రాక్షన్‌గా మారింది. 'మహాలక్ష్మి క్లాత్ స్టోర్' అనే పేరు కాస్త 'కా క్లాత్ స్టోర్'గా మారింది.

ఖాళీ ఫ్రిజ్జు ... కోటీశ్వరుడిని చేసింది!

ఖాళీ రిఫ్రిజిరేటర్‌ను చూస్తే ఏమొస్తుంది? అదృష్టం బాగుంటే అద్భుతమైన ఐడియా వస్తుంది. అపూర్వ మెహతా తన ఇంట్లో ఖాళీగా ఉన్న రిఫ్రిజిరేటర్‌ను చూడడంతో గ్రాసరీ డెలివరీ స్టార్టప్ 'ఇన్‌స్టాకార్ట్' ఐడియా వచ్చి 37 సంవత్సరాల వయసులోనే కోటీశ్వరుడిగా మారాడు. తన ఇన్‌స్పిరేషన్ గురించి అపూర్వ మెహతా లింక్డ్ ఇన్‌లో షేర్ చేశాడు.

అమెజాన్‌లో సప్లై చైన్ ఇంజనీర్‌గా పని చేస్తున్న మెహతాకు సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనే కలలు ఉండేవి. అయితే ఒకటి రెండు వ్యాపారాలు స్టార్ట్ చేసి విఫలం అయ్యాడు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన అపార్ట్‌మెంట్‌లో కూర్చున్న మెహతాకు ఎదురుగా ఖాళీ రెఫ్రిజిరేటర్ కనిపించింది. తాను తినడానికి అందులో ఏమీ లేవు. అలా ఖాళీ రిఫ్రిజిరేటర్‌ను చూస్తున్నప్పుడు 'ఇన్‌స్టాకార్ట్' స్టార్టప్‌కు ఐడియా పుట్టింది.



బర్డ్ అంబులెన్స్

చండీగఢ్‌కు చెందిన మన్‌జీత్‌సింగ్ ఒక ప్రైవేట్ స్కూల్‌లో డ్రాయిగ్ టీచర్. పర్యావరణ కార్యకర్త. పక్షుల ప్రేమికుడు. ఏదో పనికోసం పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ పట్టణానికి వెళ్లిన సింగ్ అక్కడ ఒకచోట ఒక దృశ్యాన్ని చూశాడు. స్వీపర్ ఊడుస్తున్న చెత్తలో చనిపోయిన పావురం కనిపించింది. 'ఎలా చనిపోయింది?' అని అడిగాడు సింగ్. కరెంట్‌షాక్‌కు గురై చనిపోయినట్లు చెప్పింది ఆమె. 'ఇలా చాలా పావురాలు చనిపోతాయి' అని కూడా చెప్పింది. ఈ సంఘటనను సింగ్ మరిచిపోలేకపోయాడు. ఆ సమయంలో రెండు నిర్ణయాలు తీసుకున్నాడు. ఒకటి...వ్యాధులు వ్యాపించకుండా చనిపోయిన పక్షులను ఖననం చేయడం, రెండు...ప్రమాదం బారిన పడిన పక్షులకు చికిత్స అందించడం. దీని కోసం తన సైకిల్‌ను 'బర్డ్ అంబులెన్స్'గా మార్చి వీధులు తిరుగుతుంటాడు సింగ్. 'మీకు సమీపంలో పక్షులు ప్రమాదకరమైన పరిస్థితుల్లో పడి ఉంటే దయచేసి నాకు వెంటనే ఫోన్ చేయండి' అంటూ వీధుల్లో కరపత్రాలు పంచుతుంటాడు.

'ఖాళీ సమయంలో పెయింటింగ్స్ వేసి వాటి ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చు. కాని నాకు అది ఇష్టం లేదు. ఏ మాత్రం సమయం దొరికినా పక్షుల బాగు కోసం ఉపయోగిస్తాను' అంటున్నాడు మన్‌జీత్‌సింగ్.





వన్స్‌మోర్ వంటలు

అహ్మదాబాద్‌లోని ఒక హెల్త్‌కేర్ కంపెనీలో మంచి జీతంతో పనిచేస్తున్న ధృవీ పాంచల్‌కు వంటలు చేయడం అంటే చాలా ఇష్టం. ఆ పాషన్ తనను ఎక్కడిదాకా తీసుకెళ్లిందంటే వీధి పక్కన ఫుడ్ స్టాల్ స్టార్ట్ చేసేంత వరకు! అలా అని ఆమె ఉద్యోగానికి రాజీనామా చేయలేదు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే సాయంత్రం ఆరు నుంచి రాత్రి పదకొండు వరకు ఫుడ్ స్టాల్ నడుపుతోంది.



సోషల్ మీడియాలో షేర్ చేసిన పాంచల్ వీడియో వైరల్ అయింది.

'చక్కగా ఉద్యోగం చేసుకోకుండా ఎందుకమ్మా ఈ కష్టం' అన్న వాళ్లు అతి కొద్ది మంది అయితే...

'ఈ వీడియో మమ్మల్ని ఎంతో ఇన్‌స్పైరింగ్ చేసింది' అన్నవాళ్లు ఎక్కువ.

సినిమా

ప్రోత్సాహం ఉంటేనే ఉత్సాహం ఉంటుంది

- దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల



● శ్రీకాంత్ అడ్డాల, మిర్యాల రవీందర్ రెడ్డి, వశిష్ఠ, విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాత్సవ

విరాట్ కర్ణ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'పెదకాపు'. ఈ చిత్రంలో ప్రగతి శ్రీవాత్సవ హీరోయిన్. శ్రీకాంత్ అడ్డాల నటించి, దర్శకత్వం వహించారు. మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా తొలి భాగం 'పెదకాపు 1' ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అతిథిగా పాల్గొన్న 'బింబిసార' ఫేమ్ దర్శకుడు వశిష్ఠ మాట్లాడుతూ– ''శ్రీకాంత్ అడ్డాలగారి సినిమాలు సాధారణంగా ప్రశాంతంగా ఉంటాయి. కానీ ఆయన జానర్ మార్చి షాక్ ఇచ్చారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ కావాలి'' అన్నారు. విరాట్ కర్ణ మాట్లాడుతూ– ''ఇంత పెద్ద సినిమాను నాతో తీసిన నా బావగారికి రుణపడి ఉంటాను. ఓ నటుడిగా తొలి సినిమాకు ఉండాల్సిన జ్ఞాపకాలన్నీ నాకు ఈ సినిమాతో ఉన్నాయి'' అన్నారు. శ్రీకాంత్ అడ్డాల మాట్లాడుతూ– ''కొత్త హీరోతో పెద్ద స్క్రిప్ట్ చేస్తున్నప్పుడు రవీందర్ లాంటి నిర్మాత తోడుగా ఉన్నప్పుడు...'ఓ డైరెక్టర్ రా.. అందరి తరఫున నిలబడి ఓ సినిమా చేసుకోగలిగాడు' అనే పేరు ఏదైతే ఉంటుందో దాన్ని ఎందుకు వదులుకోవాలి? అదే మనల్ని నడిపించేది. ఎప్పుడైనా ప్రోత్సాహం ఉంటేనే ఉత్సాహం ఉంటుంది. ఈ చాన్స్ ఇచ్చిన రవీందర్ రెడ్డికి థ్యాంక్స్. 'లైఫ్ ఆఫ్ పెదకాపు'గా ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు. మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ– ''విరాట్ కోసమే 'పెదకాపు' కథ కుదరిందనుకుంటున్నాను. మనం అనుకున్నది సాధించాలంటే పోరాటం తప్ప మరొకటి లేదు. అదే ఈ చిత్రకథ. 'పెదకాపు 1' రిలీజ్ తర్వాత తెలుగు సినిమా వెట్రి మారన్‌గా శ్రీకాంత్ అడ్డాలని చెప్పుకుంటారు. ఒక మనిషి.. ఒక కుటుంబం.. ఒక ప్రాంతం.. ఒక సమూహం.. ఇలా ఏదైనా కావొచ్చు.. నా అనుకునేవారి కోసం కాపు కాచుకుని ఉండే ప్రతి కాపుకు ఈ సినిమా అంకితం'' అన్నారు. ''ఆర్టిస్ట్‌గానూ శ్రీకాంత్ అడ్డాలగారికి పేరు రావాలని, విరాట్ పెద్ద హీరో కావాలని కోరుకుంటున్నా'' అన్నారు రావు రమేష్. ''నేను శిక్షణ ఇచ్చిన వారిలో 245 మంది యాక్టర్స్ అయ్యారు. వీరిలో 156 మంది హీరోలుగా చేశారు. విరాట్ కర్ణ 156వ హీరో. విరాట్‌ను చూడగానే ప్రభాస్ గుర్తొచ్చారు'' అన్నారు సత్యానంద్. ఛోటా కె. నాయుడు, అనసూయ, బ్రిగిడ తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి...


● రష్మిక

'మీ గీతాంజలి' అంటూ 'యానిమల్'లో రష్మికా మందన్నా చేస్తున్న పాత్ర పేరు ప్రకటించి, శనివారం లుక్‌ని విడుదల చేసింది యూనిట్. రణ్‌బీర్ కపూర్, రష్మికా మందన్నా జంటగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యానిమల్'. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ చిత్రం టీజర్ ఈ 28న రిలీజ్ కానుంది. భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ 1న రిలీజ్ కానుంది.

ప్రతీకార జ్వాలతో..


● సత్యనారాయణ, అంజలి, కోన వెంకట్, శివ

అంజలి టైటిల్ రోల్‌లో, శ్రీనివాస రెడ్డి కీలక పాత్రలో రాజ్‌కిరణ్ దర్శకత్వంలో రూపొందిన 'గీతాంజలి (2014)' మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'గీతాంజలి మళ్లీ వచ్చింది'ని తెరకెక్కిస్తున్నారు. కోన వెంకట్ సమర్పణలో ఎంవీవీ సత్యనారాయణ, జీవీ నిర్మిస్తున్న ఈ సినిమా హైదరాబాద్‌లో ఆరంభమైంది. తొలి సీన్‌కి రామచంద్ర క్లాప్ ఇవ్వగా, స్క్రిప్ట్‌ని ఎంవీవీ సత్యనారాయణ, కోన వెంకట్ ఈ చిత్రదర్శకుడు శివ తుర్లపాటికి అందజేశారు. ప్రతీకార జ్వాలతో మళ్లీ వచ్చేస్తోంది గీతాంజలి అని ప్రకటించి, శనివారమే షూటింగ్ ఆరంభించినట్లు వెల్లడించారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: ప్రవీణ్ లక్కరాజు.

నా బంగారు బొమ్మ

'ఒక కలలా నువ్విలా నిజమయ్యావే నా బంగారు బొమ్మ' అంటూ 'జోరుగా హుషారుగా..' చిత్రంలోని 'యువరాణి' పాట సాగుతుంది. విరాజ్ అశ్విన్, పూజితా పొన్నాడ జంటగా అనుప్రసాద్ దర్శకత్వంలో నిరీష్ తిరువీధుల ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలోని 'యువరాణి యువరాణి నువ్వు..' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను హీరో శ్రీ విష్ణు రిలీజ్ చేసి, ''ఈ సినిమా ఓ జెన్యూన్ లవ్‌స్టోరీలా అనిపిస్తోంది'' అన్నారు. సంగీత దర్శకుడు ప్రణీత్ స్వరపరచిన 'యువరాణి' పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా అర్మాన్ మాలిక్, నవ్య సమీర పాడారు. ''త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం'' అన్నారు నిర్మాత.


● శ్రీ విష్ణు, విరాజ్ అశ్విన్

భయపడుతూనే నటించాను

- లారెన్స్


● పి. వాసు, కంగనా రనౌత్, లారెన్స్, మహిమా నంబియార్

''బిజీ షెడ్యూల్స్ కారణంగా 'చంద్రముఖి 2'ని రజనీకాంత్‌గారు చేయలేకపోతున్నారని వాసుగారు చెప్పడంతో ఈ చిత్రకథ విన్నాను. రజనీగారు చేసిన పాత్రలో ఆయన అంత గొప్పగా నటించగలనా? అని ఆలోచించ లేదు. ఆ పాత్రకు న్యాయం చేస్తే చాలని భయపడుతూ నటించాను. రజనీగారు ఈ సినిమా బాగా రావాలని ఆశీర్వదించారు'' అన్నారు రాఘవా లారెన్స్. రజనీకాంత్, ప్రభు, నయనతార, జ్యోతిక ప్రధాన పాత్రల్లో పి. వాసు దర్శకత్వంలో రూపొందిన 'చంద్రముఖి'కి సీక్వెల్‌గా 'చంద్రముఖి 2' రూపొందింది. ఈ చిత్రానికి పి. వాసు దర్శకత్వం వహించగా, రాఘవా లారెన్స్, కంగనా రనౌత్, మహిమా నంబియార్ ప్రధాన పాత్రల్లో నటించారు. లైకా ప్రొడక్షన్స్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ నెల 28న విడుదల కానుంది. తెలుగులో తిరుపతి ప్రసాద్ ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కంగనా మాట్లాడుతూ– ''చంద్రముఖి'లో చంద్రముఖి ఆవహించిన జ్యోతికగారిని చూశారు. కానీ 'చంద్రముఖి 2'లో రియల్ చంద్రముఖి పాత్రను చేశా'' అన్నారు. ''17 ఏళ్ల ముందు కోట నుంచి వెళ్లిపోయిన చంద్రముఖి ఎందుకు తిరిగొచ్చింది? అనేది ఈ సినిమా పాయింట్'' అన్నారు పి. వాసు.

హెల్త్

వరల్డ్ హార్ట్ డే

గుండెకు హాని చేసే ట్రైగ్లిజరైడ్స్ నియంత్రణ ఇలా!

ట్రైగ్లిజరైడ్స్ అన్నవి కొలెస్ట్రాల్‌లాగానే రక్తంలోని ఒక రకం కొవ్వులని చెప్పవచ్చు. ఇవి ఉండాల్సిన మోతాదు పెరిగితే ఆ కండిషన్‌ను 'హైపర్‌ట్రైగ్లిజరైడెమియా' అంటారు. వీటి మోతాదులు పెరగడం గుండె జబ్బులకు దారితీయవచ్చు.



ట్రైగ్లిజరైడ్స్ తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు




రక్తంలో ట్రైగ్లిజరైడ్ మోతాదులు ఎక్కువగా ఉన్నప్పుడు కొన్ని ఆహార నియమాలు పాటించడం ద్వారా వాటిని తగ్గించుకోవచ్చు.

● రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ ఉన్నప్పుడు జీవనశైలిలో మార్పులు తప్పనిసరిగా పాటించాలి. ● బరువు ఎక్కువగా ఉన్నవారు దాన్ని అదుపు చేసుకునేలా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. అంటే తీసుకునే క్యాలరీల (క్యాలరీ ఇన్‌టేక్)ను తగ్గించుకోవాలి. ● ఆహారంలో కొవ్వుల్ని... అంటే శాచ్యురేటెడ్ ఫ్యాట్‌ను, కొలెస్ట్రాల్ మోతాదులను బాగా తగ్గించాలి. ఉదాహరణకు... నెయ్యి, వెన్న, మాంసాహారం (రొయ్యలు, చికెన్ స్కిన్), వేపుళ్లను బాగా తగ్గించాలి. ● తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. డ్రైఫ్రూట్స్‌లో పీచు ఎక్కువగా ఉంటుంది. అవి ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గించడంలో బాగా తోడ్పడతాయి. వాటితో పాటు వెజిటబుల్ సలాడ్స్, తేలిగ్గా ఉడికించిన కాయగూరలు తీసుకోవడమూ మంచిదే. ● స్వీట్స్, బేకరీ ఐటమ్స్ బాగా తగ్గించాలి. ● పొట్టు తీయని ధాన్యాలు (అంటే... దంపుడు బియ్యం, మొక్కజొన్న, పొట్టుతీయని రాగులు, గోధుమలు, ఓట్స్), పొట్టుతీయని పప్పుధాన్యాలు, మొలకెత్తిన గింజలు (స్ప్రౌట్స్) తీసుకోవాలి. ● ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు శారీరక శ్రమ / వాకింగ్ వంటి వ్యాయామాలు చేయాలి. ● కొవ్వులు ఎక్కువగా ఉండే రెడ్‌మీట్‌ను పూర్తిగా మానేయాలి. అయితే మాంసాహారాన్ని ఇష్టపడే వారు వారంలో మూడుసార్లు చేపలు తీసుకోవచ్చు. అది కూడా కేవలం ఉడికించి వండినవీ, గ్రిల్డ్ ఫిష్ మాత్రమే తీసుకోవాలి. డీప్ ఫ్రై చేసినవి తీసుకోకూడదు ● పొగతాగే అలవాటునూ, ఆల్కహాల్‌ను పూర్తిగా మానేయాలి.

ప్రోస్టేట్ సమస్యల నివారణకు కొన్ని సూచనలు

మెడి టిప్స్



పురుషుల్లో 50 ఏళ్లు దాటాక కొందరిలో ప్రోస్టేట్ గ్రంథి సైజు అమాంతం పెరిగిపోతుంది. దీంతోపాటు ఓ వయసు దాటాక బినైన్ ప్రోస్టేట్ హైపర్‌ప్లేసియా, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటివీ వచ్చే ముప్పు (రిస్క్) పెరుగుతుంది. అకస్మాత్తుగా ప్రోస్టేట్ గ్రంథి పెరగడం వల్ల అది మూత్రనాళాన్ని నొక్కేయడంతో మూత్రం బయటకు వచ్చే దారిలేక బ్లాడర్‌లోనే ఉండిపోతుంది. దాంతో మూత్రం బయటకు వచ్చే దారిలేక కడుపు ఉబ్బుకుపోయి, ఎంత ప్రయత్నించినా బయటకు రాకపోవడంతో విలవిలలాడతారు. ఈ అనుభవం పురుషుల్లో ఆందోళన కలిగిస్తుంది.

బాధితుల్ని హాస్పిటల్‌కు తీసుకెళ్తే... మొదట ఓ పైప్‌తో మూత్రాన్ని ఖాళీ చేసి, ఆ వెంటనే పెరిగిన ప్రోస్టేట్‌కు అవసరమైన చికిత్స అందిస్తారు.

ప్రోస్టేట్ ఎన్‌లార్జ్‌మెంట్ లేదా బినైన్ ప్రోస్టేట్ హైపర్‌ప్లేసియా వంటి ప్రోస్టేట్ సమస్యల నివారణ పూర్తిగా మన చేతుల్లో లేని అంశమే అయినా... కొన్ని సూచనలు పాటించడం ద్వారా వీటిని చాలావరకు నివారించవచ్చు. అవి...

● మూత్రవిసర్జనను ఆపుకోకుండా వెంటనే బాత్‌రూమ్‌కు వెళ్లాలి ● కెఫీన్ ఎక్కువగా ఉండే కూల్‌డ్రింక్స్, కాఫీ వంటివి తీసుకోకపోవడం మంచిది. అలా వీలుకానప్పుడు పరిమితంగానే తీసుకోవాలి. ● నిద్రకు ఉపక్రమించబోయే ముందర 2 – 3 గంటల ముందు మాత్రమే నీళ్లు లేదా ద్రవాహారాలు తీసుకోవాలి. ● డాక్టర్ సలహా లేకుండా అలర్జీల కోసం / ఊపిరితిత్తుల్లోకి గాలి సాఫీగా ప్రవహించేలా చేసే డీ-కంజెస్టెంట్స్ లేదా యాంటీహిస్టమైన్ మందులు తీసుకోకూడదు. ఎందుకంటే ఇవి బినైన్ ప్రోస్టేటిక్ హైపర్‌ప్లేసియా ముప్పును పెంచే అవకాశం ఉంది.

● చాలా చల్లని వాతావరణంలో మనల్ని మనం వెచ్చగా ఉంచుకోవాలి (చలి వాతావరణం మూత్ర సమస్యలను మరింత పెంచుతుంది).

● చురుగ్గా ఉండాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి ● శరీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనుకాకుండా చూసుకోవాలి. ఒత్తిడిని అధిగమించాలి. (ఒత్తిడి వల్ల మాటిమాటికీ మూత్రవిసర్జనకు వెళ్లాలనిపిస్తుంటుంది).

● కంటినిండా నిద్రపోవాలి .

ముఖ్యంగా... ● పీఎస్ఏ అనే చిన్న పరీక్ష ద్వారా ప్రోస్టేట్ ఎన్‌లార్జ్‌మెంట్ నిరపాయకరమైనదా లేక మేలిగ్నెంటా అన్న విషయం తెలుస్తుంది. 50 ఏళ్లు దాటాక కనీసం నాలుగైదేళ్లకు ఒకసారైనా ఈ పరీక్ష చేయించుకోవాలి. అది ప్రాణరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది.

గుండె రక్షణ కోసం...



ప్రపంచంలోని ఏ దేశంలో లేనంతమంది గుండెజబ్బు బాధితులు మన దేశంలోనే ఉన్నారు. మన దేశంలో ఏటా కోటీ 79 లక్షలమంది గుండెజబ్బులతో చనిపోతున్నారు. కొన్ని జీవనశైలి మార్పుల ద్వారా గుండె జబ్బుల్ని చాలావరకు నివారించవచ్చు.

గుండెకు చేటు తెచ్చిపెట్టే ఆరు ముఖ్యమైన అంశాలు...

● అధిక రక్తపోటు (హై-బీపీ) :ఇది ఓ సైలెంట్ కిల్లర్. దాదాపు 75% గుండె పోట్లకు కారణం. స్థూలకాయులు తమ బరువులో 10 శాతం తగ్గించుకున్నా ఏ మందులూ లేకుండానే హైబీపీని చాలావరకు అదుపు చేయవచ్చు.

● మధుమేహం: డయాబెటిస్ ఉన్నవారు చాలావరకు గుండెజబ్బుల బారిన పడుతుంటారు. అందుకే 40 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ హెచ్‌బీఏ1సీ వంటి పరీక్షలను ఏడాదిలో కనీసం రెండుమూడుసార్లు చేయించుకోవాలి. ● ఒంట్లో కొవ్వులూ, కొలెస్ట్రాల్ : ఆహారంలో కొవ్వులతో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) పెరిగి, గుండెకు చేటు తెచ్చిపెడుతుంది.


● దేహంలో దీర్ఘకాలిక ఇన్‌ఫ్లమేషన్ : చాలాకాలం పాటు ఒత్తిడికీ, ఇతర దీర్ఘకాలపు ఇన్ఫెక్షన్లకూ గురవుతూ ఉండటం, నిద్రలేమి, పొగతాగే అలవాట్లు రోగనిరోధక వ్యవస్థ దెబ్బతినేందుకు దోహదపడతాయి. దాంతో రక్తంలోకి విషపూరితమైన రసాయనాలు విడుదలై రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడతాయి.

గుండెను దృఢంగా ఉంచుకోడానికి చేయాల్సినవి... ● లిఫ్టుకు బదులు మెట్లు వాడటం. ● ఒకేచోట కూర్చోకుండా నడక... సామర్థ్యం మేరకు పరుగు లేదా జాగింగ్. ● కార్లూ, బైకులకు బదులు సైకిల్ వాడటం. ● ఈత, తోటపని చేస్తూ ఉండటం. ● పొగతాగడం, నిద్రలేమికి దూరంగా ఉండటం... ఇవన్నీ దేహానికీ, దాంతోపాటు గుండెకూ ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి.



డా॥ ప్రదీప్ కె. రాచకొండ,
సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జరీ.





ఉవ్వెత్తున ఎగసిన 'ఆసియా' ఉత్సవం

ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్... డిజిటల్ టార్చ్ రిలే టెక్నాలజీ... స్టేడియంలోనే ఉవ్వెత్తున ఎగసి ప్రేక్షకుల మీదికే దూసుకొచ్చినట్లు కనిపించిన అలలు... టపాకాయలు లేకుండానే అందరి చుట్టూ బాణాసంచా పేలినట్లుగా అనుభూతి... ఒక్కటేమిటి, ఇలా ప్రతీది అత్యుత్తమ స్థాయి సాంకేతిక నైపుణ్యంతో కూడిన ప్రదర్శన... అనూహ్య రీతిలో, గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో అంతా అచ్చెరువొందేలా ఆసియా క్రీడల ప్రారంభోత్సవం జరిగింది... సాంకేతికతను గొప్పగా వాడుకోవడంలో తమ ఘనత ఏమిటో ప్రపంచానికి చైనా మళ్లీ చూపించింది... ఆటలో అగ్రస్థానానికి గురి పెట్టిన ఆ దేశం అసలు సమరానికి ముందే అందరితే ఔరా అనిపించే ఉత్సవాన్ని ప్రదర్శించింది.

- ఘనంగా ప్రారంభమైన 19వ ఆసియా క్రీడలు
- అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్న వేడుక
- నేటి నుంచి పతకాల వేట











హాంగ్జౌ: క్రీడాభిమానులంతా ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూసిన 19వ ఆసియా క్రీడలకు విజిల్ మోగింది. శనివారం జరిగిన వేడుకలతో అధికారికంగా పోటీలు ప్రారంభమయ్యాయి. చైనా దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ ఈ కార్యక్రమానికి హాజరై పోటీల ప్రారంభపు ప్రకటన చేశారు. 45 దేశాల నుంచి దాదాపు 12 వేలకు పైగా అథ్లెట్లు ఈ ఆసియా క్రీడల్లో పాల్గొంటున్నారు. 80 వేల సామర్థ్యం గల ఒలింపిక్ స్పోర్ట్స్ సెంటర్ వేదికగా ఆరంభోత్సవం జరగ్గా... అదరగొట్టిన మెరుపు ప్రదర్శనలతో స్టేడియం దద్దరిల్లింది.

- ఆసియా క్రీడల ఆరంభోత్సవ వేడుకలకు 'టైడ్స్ సర్జింగ్ ఇన్ ఏషియా' అనే నేపథ్యాన్ని ఎంచుకున్నారు. పోటీల వేదిక అయిన హాంగ్జౌ నగరం గుండా కియాన్‌టాంగ్ నది ప్రవహిస్తుంది. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన అలలు వచ్చే నదిగా కియాన్‌టాంగ్‌కు గుర్తింపు ఉంది. అందుకే ఆసియాలో ఉధృత అలలు అనే తరహా థీమ్‌ను క్రీడలకు కలిపారు. 13 వేర్వేరు అంశాలు ప్రదర్శించగా అన్నింటా ఏదో ఒక చోట నీటి నేపథ్యం కనిపిస్తూ ఉంటుంది.
- ఆసియా క్రీడల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల క్రీడల గురించి ప్రత్యేక బ్యాంగ్‌ను ప్రదర్శించారు.
- ప్రాచీన చైనా నుంచి మొదలు ఆధునిక చైనా వరకు ఆ దేశ పురోగతి, ప్రస్థానం... ఇలా అన్ని అంశాలను కలుపుతూ చేసిన ప్రత్యేక ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. సంస్కృతి సాంప్రదాయాల గురించి చెబుతూనే కొత్త తరం సాంకేతికలో ఆ దేశం ముందంజ వేయడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. పోటీల ప్రారంభోత్సవ రోజైన సెప్టెంబర్ 23కు చైనా సౌర వ్యవస్థలో ప్రత్యేక చోటు ఉంది. ఈ సీజన్ ఆ దేశంలో పంట సేకరణ (మన సంక్రాంతిలాంటిది) అతిథులను ఆహ్వానించే సమయం కూడా. అందుకే ఈ కార్యక్రమానికి 'ఆటమ్ గ్లో' అంటూ ప్రత్యేకంగా ప్రస్తావించారు.
- 1990, 2010లలో కూడా ఆసియా క్రీడలు నిర్వహించిన చైనా అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ... ఈసారి క్రీడలు జరుగుతున్న హాంగ్జౌ సమీపంలోనే మూడు హెరిటేజ్ నగరాల విశేషాలు చెబుతూ 'మెమరీస్ ఆఫ్ జియాంగ్నాన్' పేరుతో క్రీడల మూడు మస్కట్‌లు చెన్‌చెన్, కాంగ్‌కాంగ్, లియాన్ లియాన్ సందడి చేశాయి.
- ప్రారంభోత్సవ వేడుకల మార్చ్‌పాస్ట్‌లో అన్నింటికంటే ముందుగా అఫ్గానిస్తాన్, చివరగా ఆతిథ్య చైనా వచ్చాయి. అఫ్గానిస్తాన్ నుంచి రెండు జట్లు బరిలో ఉన్నాయి. ఒకటి మహిళలు లేకుండా ఆ దేశం పంపిన అధికారిక జట్టు కాగా... మరొకటి విదేశాల్లో తలదాచుకొని శిక్షణ తీసుకుంటూ బరిలోకి దిగిన బృందం. ఇందులో 17 మంది మహిళా అథ్లెట్లు ఉన్నారు. మార్చ్‌పాస్ట్ సమయంలో బ్యాక్‌గ్రౌండ్‌లో 'అవర్ ఏషియా' పాటను వినిపించారు.
- భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, ఒలింపిక్ మెడలిస్ట్ బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ మన దేశపు జాతీయ పతాకంతో టీమ్ మార్చ్‌పాస్ట్‌కు నాయకత్వం వహించారు.
- చైనాకు చెందిన ముగ్గురు స్టార్లు ప్లేయర్లు, ఒలింపిక్ పతక విజేతలు యి షివెన్, ఫ్యాన్ జెండాంగ్, వాంగ్ జ్యోతిని వెలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే వీరంతా ఒకవైపు నిలబడగా... డిజిటల్ పద్ధతిలోనే టార్చ్‌ను వెలిగించారు. టార్చ్‌తో అథ్లెట్ పరుగెడుతూ వెళుతున్న లేజర్ షో ప్రేక్షకులకు కొత్త తరహా అను భూతిని పంచింది. చివర్లో బాణాసంచాను కూడా ఇదే తరహాలో పేల్చి క్రీడల ఆరంభోత్సవానికి ఘనమైన ముగింపునిచ్చారు.



ఏషియాడ్‌లో నేటి భారతీయం



మెడల్ ఈవెంట్స్

షూటింగ్: మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్, వ్యక్తిగత విభాగం: రమిత, మెహులీ, ఆశి చౌక్సీ (ఉదయం గం. 6 నుంచి 9:15 వరకు).

రోయింగ్: పురుషుల లైట్‌వెయిట్ డబుల్ స్కల్స్ ఫైనల్ (అర్జున్ లాల్, అరవింద్ సింగ్; ఉదయం గం. 7:10కు); పురుషుల డబుల్ స్కల్స్ ఫైనల్ (సత్నామ్ సింగ్, పర్మిందర్ సింగ్; ఉదయం గం. 8 నుంచి). మహిళల ఫోర్ ఫైనల్ (అశ్వతి, మృణ్మయి, ప్రియా దేవి, రుక్మిణి; ఉదయం. గం. 8:20 నుంచి). పురుషుల పెయిర్ ఫైనల్: బాబూ లాల్ యాదవ్, లేఖ్ రామ్ (ఉదయం గం. 8:40 నుంచి). పురుషుల ఎయిట్ ఫైనల్ (ఉదయం గం. 9:00కు).

మహిళల బాక్సింగ్ (54 కేజీలు తొలి రౌండ్): ప్రీతి × సిలీనా (జోర్డాన్; ఉదయం గం. 11:30 నుంచి). 51 కేజీలు: నిఖత్ × ఎన్గుయెన్ థి టామ్ (వియత్నాం; సాయంత్రం గం. 4:30 నుంచి)
మహిళల టి20 క్రికెట్ సెమీఫైనల్: భారత్ × బంగ్లాదేశ్ (ఉ. గం. 6:30 నుంచి).
ఫుట్‌బాల్ (లీగ్ దశ): పురుషుల విభాగం: భారత్ × మయన్మార్ (సాయంత్రం గం. 5 నుంచి); **మహిళల విభాగం:** భారత్ × థాయ్‌లాండ్ (మధ్యాహ్నం గం. 1:30 నుంచి).
హాకీ (లీగ్ దశ): పురుషుల విభాగం: భారత్ × ఉజ్బెకిస్తాన్ (ఉదయం గం. 8:45 నుంచి).
టేబుల్ టెన్నిస్ (ప్రిక్వార్టర్ ఫైనల్స్): **మహిళల విభాగం:** భారత్ × థాయ్‌లాండ్ (ఉదయం గం. 7:30 నుంచి). **పురుషుల విభాగం:** భారత్ × కజకిస్తాన్ (ఉ.గం. 9:30 నుంచి).
వాలీబాల్ (క్వార్టర్ ఫైనల్): భారత్ × జపాన్ (మధ్యాహ్నం గం. 12 నుంచి).



సిరీస్ విజయం లక్ష్యంగా...



- నేడు ఆసీస్‌తో భారత్ రెండో వన్డే
- అయ్యర్, అశ్విన్‌ల ప్రదర్శనపై దృష్టి
- గెలిస్తేనే సిరీస్‌లో నిలవనున్న ఆసీస్
- మధ్యాహ్నం గం. 1:30 నుంచి స్పోర్ట్స్–18 చానెల్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఇండోర్: వన్డే ప్రపంచకప్‌కు ముందు జరుగుతున్న చివరి సిరీస్‌ను సొంతం చేసుకొని మెగా ఈవెంట్‌లో పూర్తి విశ్వాసంతో బరిలోకి దిగాలనే లక్ష్యంతో భారత్... తొలి మ్యాచ్‌లో జరిగిన లోపాలను సరిదిద్దుకోవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా... నేడు ఇక్కడి హోల్కర్ స్టేడియంలో జరిగే రెండో వన్డేలో తలపడనున్నాయి. రెండు జట్లలోని బ్యాటర్లు మెరిస్తే భారీ స్కోర్లకు పెట్టింది పేరైన హోల్కర్ స్టేడియంలో అభిమానులకు మరో పరుగుల విందు లభించడం ఖాయం. శనివారం ఇండోర్‌లో వర్షం కురిసినా ఆదివారం మ్యాచ్ సమయంలో ఒకట్రెండుసార్లు చిరుజల్లులు పడే అవకాశముందని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది.

తొలి వన్డేలో రుతురాజ్ గైక్వాడ్, శుబ్‌మన్ గిల్, తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీలు సాధించడం శుభపరిణామం. అయితే శ్రేయస్ అయ్యర్ తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. రెండో వన్డేలో అయ్యర్ భారీ స్కోరు సాధిస్తే అతను ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ఆడే అవకాశాలు మెరుగవుతాయి. మరోవైపు భారత సీనియర్ పేస్ బౌలర్ మొహమ్మద్ షమీ బంతితో చెలరేగాడు. తొలి వన్డే నుంచి విశ్రాంతి తీసుకున్న సిరాజ్‌ను ఆడిస్తే బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడకపోవచ్చు. ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ ఆకట్టుకున్నా ఈ ఒక్క ప్రదర్శన అతనికి సరిపోదు. రెండో మ్యాచ్‌లోనూ ఈ తమిళనాడు స్పిన్నర్ రాణించాల్సి అవసరం ఉంది. ఎడంచేతి వాటం స్పిన్నర్ అక్షర్ పటేల్ చేతి వేలి గాయం నుంచి కోలుకోకపోతే అతని స్థానంలో అశ్విన్ ప్రపంచకప్ జట్టులోకి చివరి నిమిషంలో వచ్చే అవకాశముంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలో ఉన్న భారత్ రెండో మ్యాచ్‌లోనూ గెలిస్తే సిరీస్‌ను 2–0తో సొంతం చేసుకుంటుంది. ఈ ఏడాది ఆరంభంలో ఆసీస్ చేతిలో ఎదురైన సిరీస్ ఓటమికి బదులు తీర్చుకుంటుంది.

మరోవైపు ఆస్ట్రేలియా జట్టు సిరీస్‌లో నిలవాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితిలో నిలిచింది. తొలి మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, కామెరూన్ గ్రీన్, లబుషేన్ రాణించినా క్రీజులో నిలదొక్కుకున్న తరుణంలో అవుటవ్వడం ఆసీస్‌ను దెబ్బ కొట్టింది. ఓపెనర్‌గా వచ్చిన ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ బ్యాట్ నుంచి కూడా పరుగులు వస్తే ఆసీస్ స్కోరు 300 పరుగులు దాటే అవకాశముంటుంది. ఈ మైదానంలో ఈ ఏడాది జనవరి 24న భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య చివరిసారి వన్డే జరిగింది. రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ సెంచరీలతో కదంతొక్కడంతో భారత్ 9 వికెట్లకు 385 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 295 పరుగులకు ఆలౌటైంది. బౌండరీల దూరం తక్కువగా ఉండటంతో ఈసారీ భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశముంది.

జట్ల వివరాలు (అంచనా)

భారత్: రుతురాజ్ గైక్వాడ్/ఇషాన్ కిషన్, శుబ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్, కేఎల్ రాహుల్ (కెప్టెన్), జడేజా, వాషింగ్టన్ సుందర్, అశ్విన్, శార్దుల్ ఠాకూర్, షమీ, సిరాజ్/బుమ్రా.

ఆస్ట్రేలియా: వార్నర్, మిచెల్ మార్ష్, స్మిత్, లబుషేన్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ క్యారీ, జోస్ ఇన్‌గ్లిస్/ఆరోన్ హార్డీ, కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, ఆడమ్ జంపా, హాజల్‌వుడ్.

వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

- శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- హాజరైన భారత క్రికెట్ ప్రముఖులు

వారణాసి: భారత్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అందుబాటులోకి రానుంది. ఉత్తరప్రదేశ్‌లోని తన పార్లమెంట్ నియోజకవర్గం వారణాసిలో నూతన క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ స్టేడియం నిర్మాణం కోసం 31 ఎకరాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.121 కోట్లకు కొనుగోలు చేసింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ స్టేడియం నిర్మాణానికి రూ. 330 కోట్లు వెచ్చించనుంది. రింగ్‌రోడ్ సమీపంలోని రాజాతలాబ్ ప్రాంతంలో ఈ స్టేడియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 2025 డిసెంబర్‌కల్లా ఈ స్టేడియం పూర్తవుతుంది. ఉత్తరప్రదేశ్‌లో ఇది మూడో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కానుంది. ఇప్పటికే కాన్పూర్, లక్నోలలో ఒక్కో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉంది. శనివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి భారత క్రికెట్ ప్రముఖులందరూ హాజరయ్యారు. సునీల్ గావస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్, రవిశాస్త్రి, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి సచిన్ టెండూల్కర్ భారత జట్టు జెర్సీ అందజేశారు. రోజర్ బిన్నీ, జై షా భారత జట్టు క్రికెట్ సభ్యులు సంతకాలు చేసిన బ్యాట్‌ను ప్రధానికి ప్రదానం చేశారు.




ప్రధానికి భారత జట్టు జెర్సీ అందజేస్తున్న సచిన్



వెర్‌స్టాపెన్‌కు 'పోల్'

నేడు జపాన్ గ్రాండ్‌ప్రి



సుజుకా (జపాన్): ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్‌లో ఎదురులేని రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ తొమ్మిదోసారి పోల్ పొజిషన్ సాధించాడు. శనివారం జరిగిన జపాన్ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్‌లో వెర్‌స్టాపెన్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను ఒక నిమిషం 28.877 సెకన్లలో ముగించాడు. తద్వారా నేడు జరిగే ప్రధాన రేసును వెర్‌స్టాపెన్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 15 రేసులు జరగ్గా, రెడ్‌బుల్ జట్టు డ్రైవర్లు వరుసగా 14 రేసుల్లో విజేతలుగా నిలిచారు. వెర్‌స్టాపెన్ 12 రేసుల్లో, పెరెజ్ రెండు రేసుల్లో గెలిచారు. గతవారం జరిగిన సింగపూర్ గ్రాండ్‌ప్రిలో ఫెరారీ డ్రైవర్ కార్లోస్ సెయింజ్ చాంపియన్‌గా నిలిచి రెడ్‌బుల్ జట్టు జైత్రయాత్రకు అడ్డుకట్ట వేశాడు.

ఆ ఇద్దరి ఆట ఆకట్టుకుంది

సునీల్ గావస్కర్

భారత స్టార్ ఆటగాళ్లకు తొలి రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇవ్వడంతో ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో ఫలితం ఎలా ఉంటుందోనని నాతోపాటు పలువురు ఆందోళన చెందారు. కానీ టీమిండియా సులభంగా విజయం సాధించడంతో సంతోషపడ్డ వారిలో నేనూ ఉన్నాను. ఇక రెండో వన్డేలో ఆస్ట్రేలియా గెలిచి సిరీస్‌ను సమం చేస్తే...రాజ్‌కోట్‌లో జరిగే చివరిదైన మూడో వన్డే మ్యాచ్‌కు స్టార్ ఆటగాళ్లతో భారత్ పూర్తిస్థాయి బలగంతో బరిలోకి దిగుతుంది. రోహిత్, కోహ్లిలాంటి ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు లేకపోయినా భారీ లక్ష్యాన్ని ఛేదించే సత్తా తమలో ఉందని తాజా గెలుపుతో కేఎల్ రాహుల్ బృందం నిరూపించింది. భారత భవిష్యత్‌కు ఢోకా లేదని చాటింది. టి20 తరహాలో కాకుండా నేర్పుగా ఆడి రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీలు సాధించడం ఆనందం కలిగించింది. గతంలో వారికి కొన్ని అవకాశాలు లభించినా టి20 తరహాలో దూకుడుగా ఆడి తమ వికెట్లను సమర్పించుకున్నారు. కానీ ఈసారి ఈ ఇద్దరూ సంయమనంతో ఆడి అలరించారు. శుబ్‌మన్ గిల్ తన అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. సొంత మైదానంలో తొలి అంతర్జాతీయ సెంచరీ సాధిస్తాడనుకున్న దశలో అవుటవ్వడం నిరాశ కలిగించింది. మొహమ్మద్ షమీ బంతితో నిప్పులు చెరగడం ఆకట్టుకుంది. దాంతో కోచ్, కెప్టెన్ తుది జాబితాలో ముగ్గురు పేసర్లను ఆడించే విషయాన్ని తీవ్రంగా ఆలోచిస్తారు. వికెట్లు తీసే బౌలర్లను ఆడిస్తే వారు ప్రత్యర్థి బ్యాటర్లు తొందరగా పరుగులు చేయకుండా నియంత్రిస్తారు. సమష్టి ఆటతీరుతో ఆకట్టుకోవడంతో సమీపంలో భారత క్రికెట్ మరిన్ని గొప్ప విజయాలు సాధిస్తుందనే నమ్మకం పెరిగింది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



OC 32 years/5'10"/ఫెయిర్/CA 90K (pm). Good Looking గల వరుడికి Any OC, BC అందమైన తగిన వధువు కావలెను. సంప్రదించండి : 8688671906 [H-788685]

రెడ్డి/35y/5'9"/ M.Tech/ 2 లక్షలు నెలకు/ 10 Cr ప్రాపర్టీ కలిగిన వరుడికి వధువు కావలెను. డైరెక్ట్ Whatsapp: 8897213126, 8019468462 [H-189400]

రెడ్డి/30y/5'8"/ Fair/ Won Pharmacy/ 2 Lakhs నెలకు/ 20 Acres Land only One Son కి వధువు కావలెను. డైరెక్ట్ Whatsapp: 8897213126, 8019468462 [H-189400]

వైశ్య: సాఫ్ట్‌వేర్/ 5'6"/ 32y/ క్యాస్ట్ నోబార్ (CNB)/ హైదరాబాద్‌లో వెల్‌సెటిల్డ్ గల అందమైన (Handsome) వరుడికి తగిన వధువు కావలెను. అర్జెంట్ సం.ప్ర॥ 9121852866 [H-793353]

Company CEO: రెడ్డి,32, హైలీ Educated, 50Cr ప్రాపర్టీ, 'రెడ్డి, 31, B.Tech, డిపోర్స్, 60Cr ప్రాపర్టీ, 'రెడ్డి, 40,Divorce, 30L సాలరీ, మంచి ఉన్నతస్థాయి వధువులు కావలెను. 9392023911 (Reddy Marriages) [HA-11778]

క్రిస్టియన్ మాల: B.Tech/ C.Govt సెక్షన్ ఇంజనీర్/ లేబర్ Dept (EPF)/ 80,000/- pm/ 6' ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [H-14765]

SC హిందూ మాదిగ: B.Tech/ C.Govt ఇన్స్‌స్పెక్టర్/ ఎక్సైజ్ Dept/ 65,000/- pm/ 5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [H-14765]

క్రిస్టియన్ మాల: కట్నం ప్రసక్తి లేదు/ 28/ 5'8"/ B.Tech/ C Govt కస్టమ్స్ ఆఫీసర్/ 80,000/- pm అందమైన వరునికి వధువు కావలెను. 6309258463 [H-14765]

యాదవ: B.Tech(సివిల్)/C.Govt. Asst. మేనేజర్/ SBI/ 65,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9515755529 [H-14765]

రజక: కట్నప్రసక్తి లేదు/C.A/ చార్టెడ్ అకౌంటెంట్ / 15 Lakhs. P.A/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [H-14765]

1 వ పెళ్లి/30, 1L.PM & 2వ పెళ్లి/36Y/కుల పట్టింపు లేదు/2L.PM, బాగా స్థిరపడిన వరునికి వధువు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర: 7386429819, 8520829819 [HA-13700]

క్రిస్టియన్ మాల: M.Tech/ 39/5'7"/ Govt చీఫ్ డేటా ఆఫీసర్/ 70,000/- pm/ వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [H-14767]

కులప్రసక్తి లేదు: BC-B/ డైవర్సీ/34/5'7"/ B.Tech/ MNC/ Hyd/1.5 Lakh.pm/ వెల్‌సెటిల్డ్ వరుడికి Any డిగ్రీ సాంప్రదాయ వధువు కావలెను. Ph: 7036964474 [H-14767]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Very Good Business/Hyd/ Bang/1990/5'10"/Very Handsome Boy/B.Tech/30L/M/25Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/SWE / 5L / M and 3L/M Rents/60Cr *1997/5'9" *B.Hills-Hyd. * Cont: K.C. Reddy - Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Now in Hyd / B.Tech / MBA / USA/V.Handsome Boy/1995/5'10"/ 250K / 70Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Very BIG Business/1995/ 5'8"/500Cr/Very Handsome Boy/BA/ * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/BIG Industrialist *1994/ 5'11" / B.Sc /UK / 250Cr Very Handsome Boy *Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / MS/ USA/1995/6'/ 130K/400Cr * Cont : K.C. Reddy-Mar-Bureau-Road-No-3, H.Hills-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/DM//1995/5'10"/ V.Handsome Boy/400Cr/ * Cont : K.C. Reddy-Mar-BureauHyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/B.Tech/MS/MBA / V.Big Industry / 1981/500Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/BE/BITS/MS/H1/USA/1992 /6'/330 K/30Cr/ * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd Ph: 9849321309/9347807015

Reddy/B.Tech / MS / USA/Citizen/ 1994/5'9"/120K/150Cr * Cont: K.C. Reddy-MarpBureau-B-Hills-HydPh: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/Catholic/Beautiful/B.Tech/ Business- Hyd / 1993/5'3/500Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ BBA/MBA/1995/5'5"/Most Beautiful / 70Cr. * Cont : K.C. Reddy Mar - Bureau - Hyd-Ph: 9849321309/9347807015

Reddy / BBA /PGM / Most Beautiful/1997/5'4"/150Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MBA/Most Beautiful /1994/ 5'6"/ 100Cr. *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ B.Arc/MS / USA/Most Beautiful/1996/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd-Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ MS/ Most Beautiful/1995/5'6"/6Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd-Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/ MS/USA/1996/5'7"/50Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd-Ph: 9849321309/9347807015

Reddy /B.Tech / Most Beautiful/1999/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ MBBS / MD/DM / Most Beautiful/1994/5'6"/100Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd-Ph: 9849321309/9347807015

Reddy/Divorcee/ B.Tech/ Most Beautiful/1985/5'5"/400Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd-Ph: 9849321309/9347807015

[P-327]

కుల, కట్నం ప్రసక్తి లేదు. సెంట్రల్ Govt. సొంత ఇల్లు 46 సం. వెల్‌సెటిల్డ్ వరుడికి మంచి గుణం, సంప్రదాయం గల వధువు కావలెను. డైరెక్ట్ 9573428169. [B-788021]

వడ్డెర/2వ వివాహం/46సం॥/5.7/కుల పట్టింపు లేదు/ సొంతవ్యాపారం నెలకు లక్ష రూ॥ఆదాయం, 12సం॥పాప 13సం॥ బాబు ఉన్నారు ఎటువంటి బాదరబంది, పిల్లలులేని వారు జీవితభాగస్వామి కావలెను.(డైరెక్ట్) ✆ 9949699139 [G-781719]

★

45 సం॥లు: BC ప్రభుత్వ టీచర్‌కు BC లేదా OCకి చెందిన ప్రభుత్వ ఉద్యోగం చేయు విడో/డైవర్సీ కావలెను. (నో బ్రోకర్స్) సెల్: 9966311904, 9441272470. [WA-7228]

★★

కుల పట్టింపు లేదు, M.B.A., 40, 5.8 ఎరుపు, సొంత బిజినెస్, పొలములు, కోట్ల ప్రాపర్టీస్ ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేటు, డైవర్సీ 45 సం॥లలోపు 1, 2వ వధువు కావలెను.(నో బ్రోకర్స్). సం : 9290557696 [B-1210023]

నో క్యాస్ట్, మతం, కట్నం, చదువుతో పనిలేదు విడో / డైవర్సీ. 39 సం.లోపు అమ్మాయి కావలెను. కొత్త దుర్గా నాగేంద్ర వర ప్రసాద్ BA, జర్నలిజం, NGO, రైటర్, ప్రవేట్ జాబ్. డైరెక్ట్, తెనాలి-2. 6301554541. [B-1193667]

కమ్మ: 33Y 5'6", A.P Govt (VSWS Dept) జాబ్ 30k PM సొంత ఇల్లు+పొలం గల వరునికి డిగ్రీ చదివిన వధువు కావలెను. నోబ్రోకర్స్, డైరెక్ట్ సంప్ర॥✆9133557586. [O-191660]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 30, 6' 2", SWE, 310 K, 100 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", Sr SWE, 160 K, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Sr Cloud Engineer, 170 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), MBA (ISB), 30, 5' 11", 36 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS (USA), 26, 5' 5", Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 29, 5' 5", 100 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 4", SWE, 120 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 5", Analyst, 95 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 6' 2", Engineer, 150 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE (BITS), 29, 5' 10", SWE, 150 K Pounds, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BBA, 29, 5' 8", Developer, 70 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MTech (IIT), MS, 30, 6' 2", Sr Engineer, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MA, 29, 5' 2", 230 K, 15 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 29, 5' 4", 1.5 L P.M, 20 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి MBBS, MD, 27, 5' 3", PG Doctor, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 32, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

క్రిస్టియన్ - శ్రీవైష్ణవులు (BC-D) ప్రభుత్వ ఉద్యోగి వయస్సు 46సం॥, 2వ, ఎత్తు 5'-6", టీచర్ వరునికి హౌస్ వైఫ్‌గా ఉండ తగిన క్రిస్టియన్ వధువు కావలెను. "నోబ్రోకర్స్" డైరెక్ట్ : 99632 13831 [R-6157]

వరుడు కావలెను



No Caste Bar/1వ, 2వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసు కునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-793451]

2వ పెళ్లి/Govt. ఎంప్లాయ్/3,00,000/- (PM)/ 38years కుల పట్టింపు లేని, కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడిన కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర : 9133715309 [H-788685]

రెడ్డి/కుల పట్టింపు లేదు/46yr/5'3"/MA/ Govt. స్కూల్ టీచర్ 95K (pm) డైవర్సీ (నో చిల్డ్రన్స్) వెల్ సెటిల్డ్ గల వధువుకి రెడ్డి, కాపు & కమ్మ గల వరుడు కావలెను. 7286031653 [H-788685]

వైశ్య/45y/5'5"/Own Super Market/ 1 లక్ష నెలకు/ 2 Cr ప్రాపర్టీ / Widow వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. మైత్రి మ్యారేజ్ బ్యూరో. Ph: 8019484384, 8019468462 [H-189400]

రెడ్డి/35y/5'4"/G. Employ/ Late Marriage/ 60K p/m / 3 Cr ప్రాపర్టీ కల్గిన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. మైత్రి మ్యారేజ్ బ్యూరో CNB. Ph: 8019484384, 8019468462 [H-189400]

కమ్మ/40y/5'5"/G. Employ/ 50K p/m / Own House/ 10 Acres తోట/ సొంత ఇల్లు కల్గిన వధువుకు వరుడు కావలెను. మైత్రి మ్యారేజ్ బ్యూరో CNB. Ph: 8019484384, 8019468462 [H-189400]

రెడ్డి: విడో/60y/5'5"/V.Fair/Govt(H.M) రిటైర్డ్/ సొంత ఇల్లు & రెంట్స్/25 ఎకరాల కొబ్బరి తోట / 2L PM/ పిల్లలులేని ఒంటరి వధువుకు, వరుడు కావలెను. కుల, ఆస్తిప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-793353]

FC: విడో/ 60y/ తెల్లని ఛాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ 2 చిన్న ఇళ్ళు కల ఒంటరి వధువుకు కులప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9550629225 [H-793353]

కుల ఆస్తిప్రసక్తిలేదు: /55y/ శెట్టిబలిజ/ Govt Employee/ సొంత ఇల్లు /వ్యవసాయ భూమి అన్ని విధాల స్థిరపడ్డ వధువుకు, FC/BC వరుడు కావలెను. ఇల్లరికం OK. Ph: 9542817551 [H-793353]

రెడ్డి: విడో/58y/5'4"/ V.Fair / పెన్షనర్ /సొంతఇల్లు / 5ఎకరాల పొలం/ సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ వధువుకు, మంచి స్నేహస్వభావం కల వరుడు కావలెను. కులప్రసక్తిలేదు. Ph: 7702151499 [H-793353]

కుల, ఆస్తి పట్టింపు లేదు/జాబ్/బిజినెస్/ 5 కోట్లు ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ, వరుడు కావలెను. ఖచ్చితంగా వివాహ సంబంధం కుదుర్చబడును. ఇల్లరికం OK. Ph: 9704477206 [H-793451]

కాపు/కుల పట్టింపు లేదు/రెండవ పెళ్ళి/50y/విడో/ సొంత ఇల్లులు/రెంట్స్/పిల్లలు లేరు/సొంత ప్రాపర్టీ / ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. అర్జెంట్. ఇల్లరికం OK, నో బ్రోకర్స్, Ph: 7799083500, 7386660643 [H-793451]

రెండో పెళ్ళి/విడో/55y/గుంటూరు/Lecturer, Own House (రెంట్స్) కోట్ల ప్రాపర్టీ గల పిల్లలులేని ఏ బాదరబందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (పిల్లలున్నా OK) Ph: 8519803423 [H-793451]

ఆర్యవైశ్య/22y&24y&25y&26y&27y&29y&31y& 32y&34y&36y&38y&40y&42y&44y&46y&48y&49y &51y&52y&54y&55y&56y&58y&59y/జి.సుప్రజా గుప్తా "మా సేవ" (Since 1998) : PH/WA: 9291503949 [H-793451]

కుల పట్టింపు లేదు/35years, 2వ పెళ్లి Govt. ఎంప్లాయ్, 2,50,000/- (pm), కోట్ల ప్రాపర్టీ కలిగి & బాగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను (ఇల్లరికం & పిల్లలు ఉన్నా OK) సంప్ర : 7386550413 [H-788685]

వయసు: 37 yrs/ఎత్తు 5'8"/గవర్నమెంటు జాబ్, 1 Lakh జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. పిల్లలున్నా OK. Ph: 8019954482 [H-788685]

Widow : మహిళలు /46, 48, 51Years/ 'డైవర్స్/45, Govt. జాబ్. *క్రిస్టియన్ 58. తగిన/పార్ట్‌నర్ కావాలి. Caste/ Age No.Bar. Confidential సర్వీస్‌తో Match చూడబడును. వాట్సప్ చేయండి మీ వివరాలను Ph: 6304826162 [HA-11778]

రెడ్డి: / విడో/ కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ A:30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను.(ఇల్లరికం OK) Ph: 8143011223 [HA-11778]

బ్రాహ్మణ: 30yrs/ 5'4"/ ఆత్రేయసా గోత్రం/ B.Sc., B.Ed/ Pvt టీచర్ / రిక్వైర్‌మెంట్/ వెల్ సెటిల్ ఫ్యామిలీ /Pvt, Govt జాబ్ & పురోహితం అయిన Ok. Ph: 9110723130 [HA-11778]

SC మాల: B.Tech/ C.Govt.Asst. మేనేజర్/ కెనరాబ్యాంక్/60,000/- pm/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [H-14765]

క్రిస్టియన్ మాదిగ: M.Sc/Agri/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept / 45,000/- pm/5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [H-14765]

ముదిరాజ్: B.Tech/ Govt. Asst ఇంజనీర్ /R&B/ 50,000/- pm/5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [H-14765]

SC హిందూమాల : ఏకైక కుమార్తె /B.Tech/ Govt ల్యాండ్ సర్వేయర్/రెవెన్యూ Dept/ 38,000/- pm/5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9966760501 [H-14765]

వడ్డెర: /B.Tech/ C.Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్/ BHEL/ 55,000/- pm/ 5'6" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [H-14765]

1వ పెళ్లి/26, 1L.PM & 2వ పెళ్లి/32Y/కుల పట్టింపులేదు/2.5L.PM, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర:8520829819, 7386429819 [HA-13699]

కాపు(మున్నూరు కాపు): డైవర్సీ 24y/ B.Tech/SWE/Hyd/ 9 Lakhs P/A/ KPHBలో Own ప్లాటు గల ఏకైక వధువుకు Business/ Job వరుడు కావలెను. Ph: 9848226983, 9640667754 [H-788549]

కాపునాయుడు: డైవర్సీ/ 29y/M.Sc/ Group-2 ఆఫీసర్/60K P/M Own House/ Agri Lands గల పిల్లలులేని వధువుకు తగిన బిజినెస్/జాబ్ వరుడు కావలెను. Ph: 6309344166, 9640667754 [H-788549]

కులపట్టింపు లేదు: విడో/46y/Dept of Fishers/ Animal Husbandery 1.5L P/M/ Own Villa/ 25ఎకరాల Lands. కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515330584 [H-788549]

రెడ్డి: డైవర్సీ/31y/5'4"/ M.Tech/SWE. 27L P/A/ 4yrs Baby. రెడ్డి/ విడో 26y/V.Fair/B.Tech/ SWE/18L P/A పిల్లలు లేరు. కోట్ల ప్రాపర్టీగల వధువులకు వరులు కావలెను. Ph: 9553652167, 9640667754 [H-788549]

హిందూ మాల: 25/5'4"/B.Tech/ C.Govt. బ్యాంక్ డిప్యూటీ మేనేజర్/ SBI/60,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [H-14767]

SC మాల & క్రిస్టియన్ B.Tech(EEE) C.Govt. డిప్యూటీ మేనేజర్ /SBI/ 65,000/- pm/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9676995093 [H-14767]

SC మాదిగ & క్రిస్టియన్: B.Tech (సివిల్)/ Govt.A.E/55,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [H-14767]

క్రిస్టియన్ మాల: B.Tech(EEE)/ 30/5'4"/ Govt. మేనేజర్/ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 60,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [H-14767]

క్రిస్టియన్ మాల : 2వ పెళ్ళి/ B.Tech (EEE) /32/ 5'4"/SWE/TCS/80,000/- PM పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395. [H-14767]

SC మాల: ఏకైక కుమార్తె /B.Tech/ C.Govt. సీనియర్ ఆడిటర్ /60,000/- pm/ 5'4" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [H-14767]

బ్రాహ్మణ: 24/ 5'3"/B.Sc *27/5'4"/MBA *30/5'3"/B.Sc *32/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్/ పురోహితులకు త్వరగా కుదుర్చబడును. వాట్సప్: Ph: 7842635086. [H-14767]

★

హిందూ/SC/ఆది ఆంధ్ర/ఇంటర్/ 43y/ 5'3"/ లేట్ మ్యారేజ్ వధువుకు Hydలో 40K పైన జీతం జాబ్ ఉన్న అప్పర్‌క్లాస్ 1st మ్యారేజ్ వరుడు కావలెను. Ph: 9502172967 [H-189524]

SC MALA: Christian Parents seek alliances for their daughter working as Grp-I Officer in Nationalised bank. The boy should be employed in MNCs/ Category-I Central/State aged 27 to 30 years. No brokers Pl. Contact: 8106903423 [HA-05606]

★★

గౌడ్/30/5'5"/MBBS/ENT 1st year*31/5'3"/ MBBS/MS/M.CH/Surgical oncology *28/ 5'3"/BE Sr. Associate/15L/BLR *29/5'1"/ B.Tech/ BLR అమ్మాయిలకు తగిన వరులు కావలెను. సంప్ర : శుభమస్తు DSNR, Hyd. S.రాములు గౌడ్ Ph: 8790690309 [H-793355]

పద్మశాలి, క్రిస్టియన్, డైవర్సీ (BPT, MIAP) 30 yrs, 5'.1", Good Look, ఇస్లాం, 35,000/- (PM), Property : 50 Lakhs, Girl. 5 Yrs, No Caste, No Brokers, VJA ✆ 94946 50753 [B-1210228]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీ, విడోస్, విడోయర్స్, పెన్షనర్స్, అన్ని కులాలవారికి త్వరగా కుదుర్చ బడును స్త్రీలకు ఫ్రీ. Ph: 7702526428 [H-788549]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189422]

రెడ్డి: NRI, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, హై Profiles ఫస్ట్, సెకండ్ లేట్ పెళ్లి సంబంధాలు. మంచి సర్వీస్‌తో Match సెట్ చేసే మీ రెడ్డి Marriages. రిజిస్ట్రేషన్ కోసం Whatsapp Ph: 9392023911 చేయండి. [HA-11778]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP, TS 15 సం॥ Exp. Ph: 8712384555 [H-30503]

గంగపుత్రుల పెళ్లి సంబంధాలకై బెస్త, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & ఇతరత్రా. శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు. అంబర్‌పేట్, Hyd. Ph: 9000541008 [H-189411]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd లేట్/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.నారదాగౌడ్, Ph: 8790690309 [H-788919]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

కాపు, బలిజ, మున్నూరుకాపు, ఇంజనీర్స్, డాక్టర్స్, గ్రూప్స్, IM, IIT, బిట్స్, బిజినెస్, హైప్రొఫైల్స్, ప్రత్యేక శ్రద్ధతో చూడబడును. Since: 23yrs, శ్రీ ప్రియదర్శిని మ్యాట్రిమోని. Ph: 9346344474. [H-14767]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704655103, 9533608887 (Whatsapp). [HA-500]

హిందూ, క్రైస్తవ, మాలల వివాహ పరిచయ వేదిక కళ్యాణ మాల 14-10-2023 శనివారం ఉ. 10 గం. నుండి 2 గం. వరకు సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి, రామారావుపేట, కాకినాడ. ✆ 9440545049 [B-788195]

అణిచివేస్తే.. విద్యార్థులు ఆయుధాలు పట్టుకునే పరిస్థితి వస్తుంది

సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి



కేయూ క్యాంపస్: యూనివర్సిటీలో విద్యార్థులు వివిధ సమస్యలపై ఆందోళన చేస్తారని, అణిచివేసే ధోరణితో కొట్టి ఇబ్బందులకు గురిచేస్తే వారు కూడా ఆయుధాలు (తుపాకులు) పట్టుకొనే పరిస్థితులు నెలకొంటాయని సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో కొనసాగుతున్న విద్యార్థి జేఏసీ నిరసన దీక్షాశిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమాలపై ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించారు. విద్యావ్యాపారి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కనుసన్నల్లోనే యూనివర్సిటీ వీసీ పాలన కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయని పేర్కొన్నారు. 1970లో యూనివర్సిటీల వీసీలకు ఫోన్లు చేయాలంటే సీఎం లాంటివారు కూడా ఆలోచించే వారని, ఇప్పుడు ఒక ఎమ్మెల్యే పిలిస్తే అతని వద్దకు వీసీ వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

అధికార లాంఛనాలతో హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలు





హరీశ్వర్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి మహేశ్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేటీఆర్, చిత్రంలో రంజిత్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, హరీశ్, అంతిమ యాత్రలో భారీగా జనం

పరిగి: ఉమ్మడి రాష్ట్ర ఉప సభాపతి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం పరిగిలో అధికార లాంఛనాలతో నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆయన గుండెపోటుతో కన్నుమూసిన విషయం తెలిసిందే. హరీశ్వర్‌రెడ్డి భౌతికాయాన్ని ప్రజల సందర్శనార్థం పట్టణంలోని ఆయన నివాసంలో ఉంచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రముఖులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి నివాళులర్పించారు. అనంతరం పల్లవి డిగ్రీ కళాశాలలోని మైదానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన పెద్ద కుమారుడు, ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి.. తండ్రి చితికి నిప్పంటించారు.

ప్రముఖుల నివాళి

శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డి, మహేందర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, రోహిత్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, బీజేపీ నేత ప్రహ్లాద్‌రావు, టీడీపీ నేత కాసాని వీరేశ్ తదితరులు హరీశ్వర్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కాగా హరీశ్వర్‌రెడ్డి మరణ వార్త తెలుసుకున్న హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఒక ప్రకటనలో తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

గన్ మిస్ ఫైర్

అంత్యక్రియల సందర్భంగా గాలిలో కాల్పులు చేసే క్రమంలో ఒకరి చేతిలోని గన్ అకస్మాత్తుగా పేలింది. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

సాగునీటిని విడుదల చేయాలని ధర్నా

సాగర్ ఎడమ కాలువలోకి దిగి నిరసన



మునగాల వద్ద సాగర్ ఎడమ కాలువలో రైతులతో కలిసి ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మునగాల (కోదాడ): నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమకాలువ పరిధిలోని మొదటి జోన్‌కు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా మునగాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా జరిగింది. సాగర్ ఎడమకాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ధర్నా, నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి పాల్గొని మాట్లాడారు. సాగర్ ప్రాజెక్ట్‌లో తగినంత నీరు ఉన్నప్పటికీ సాగునీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆమె ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇంతకన్నా తక్కువ లెవల్‌లో ప్రాజెక్టులో నీటిమట్టం ఉన్నా.. రైతుల అవసరాల దృష్ట్యా సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకున్నట్లు గుర్తుచేశారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాల్లో ప్రస్తుత సీజన్‌లో సాగుచేసిన వరిపైర్లు నీరు అందక ఎండిపోతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సాగునీటి విడుదల విషయంలో నోరెత్తడం లేదని విమర్శించారు. అనంతరం పద్మావతి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సాగర్ ఎడమ కాలువలోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ కమిటీ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

చేవెళ్ల: వ్యవసాయం కోసం అప్పులు చేసి.. అవి తీర్చే దారి కనిపించక మనస్తాపం చెందిన ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వికారాబాద్ జిల్లా రామన్నగూడకు చెందిన పెద్దోళ్ల మల్లేశ్ (45) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. తనకున్న నాలుగెకరాల పొలంలో చేమంతి, పత్తి పంటలు సాగు చేస్తున్నాడు. అతివృష్టి, అనావృష్టితో మూడేళ్లుగా పంటలు సరిగ్గా పండటం లేదు. ఈ క్రమంలో సుమారు రూ.12 లక్షలు అప్పు చేశాడు. ఈసారి ఎలాగైనా అప్పులు తీర్చాలని భావించినప్పటికీ... సకాలంలో వర్షాలు కురవక, భారీ వర్షాల కారణంగా మళ్లీ నష్టపోయాడు. ఇదే విషయమై తరచూ బాధపడేవాడు. శుక్రవారం రాత్రి భోజనం చేసిన అనంతరం కుటుంబ సభ్యులు నిద్రకు ఉపక్రమించారు. అనంతరం పొలానికి వెళ్లిన మల్లేశ్ అక్కడే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయాన్నే నిద్ర లేచిన భార్య మల్లేశ్ లేకపోవడంతో చుట్టుపక్కల వెతికింది. చివరకు పొలం వద్దకు వెళ్లగా.. విగత జీవిగా చింతచెట్టుకు వేలాడుతూ కనిపించాడు.

ప్రముఖ హోమియో వైద్యుడు సోహన్‌సింగ్ కన్నుమూత



సాక్షి, హైదరాబాద్: ప్రముఖ హోమియో వైద్య నిపుణుడు డాక్టర్ సోహన్‌సింగ్ (76) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన సీపీఐ కుటుంబానికి చెందిన వారు. హైదరాబాద్ హోమియో కాలేజీలో సుదీర్ఘకాలం లెక్చరర్‌గా పనిచేసిన ఆయన... వామపక్ష ఉద్యమానికి సన్నిహితంగా ఉండేవారు. ఆయన భార్య విమల ప్రముఖ రచయిత తాపీ ధర్మారావు మనవరాలు. ఆమె తండ్రి తాపీ మోహనరావు సుదీర్ఘకాలం విశాలాంధ్రలో సంపాదకుడిగా పనిచేశారు. డాక్టర్ సోహన్‌సింగ్ కుమారుడు ధర్మకిరణ్ గతంలో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. దీంతో కొడుకు పేరిట ధర్మకిరణ్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసిన సోహన్‌సింగ్ ఉచితంగా వైద్య సేవలు అందించేవారు. అలాగే రామాంతపూర్‌లోని ప్రభుత్వ హోమియో కళాశాలకు రూ.కోట్ల విలువైన భవనాన్ని నిర్మించి ఇచ్చారు. ఆ భవనాన్ని నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. అలాగే చికెన్‌గున్యా, డెంగ్యూ, కరోనా లాంటి వ్యాధుల నివారణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు కూడా అందించేవారు. సోహన్‌సింగ్ కుమార్తె నీలిమ విదేశాల్లో ఉంటున్నారు. కాగా, డాక్టర్ సోహన్‌సింగ్ మృతిపట్ల సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె. నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, తెలంగాణ అమరవీరుల సార్మక ట్రస్టు కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు కందిమళ్ల ప్రతాపరెడ్డి సంతాపం తెలిపారు.

అప్రమత్తతే లక్ష్యంగా...

గణేష్ మండపాల వద్ద అగ్నిమాపక శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

సాక్షి, హైదరాబాద్: అగ్నిప్రమాదాల నియంత్రణలో భాగంగా రాష్ట్ర అగ్నిమాపకశాఖ అధికారులు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అగ్నిమాపకశాఖ ఈ ఏడాది వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఫైర్ స్టేషన్ల పరిధిలోని మిస్ట్ బుల్లెట్ బృందాల సిబ్బంది గణేశ్ మండపాల వద్దకు వెళ్లి ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. మండపాలవద్ద షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు వహించాలి..ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలపై వివరిస్తున్నారు. ఈనెల 18న నవరాత్రులు ప్రారంభమైనప్పటి నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,980 మండపాల వద్ద మిస్ట్ బుల్లెట్ బృందాలు అవగాహన కల్పించినట్టు అగ్నిమాపకశాఖ డీజీ నాగిరెడ్డి తెలిపారు. అదేవిధంగా ఈనెల 15 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా 69 ఫైర్‌సేఫ్టీ అవగాహన డ్రిల్‌లు నిర్వహించినట్టు తెలిపారు.

మంత్రాల నెపంతో దాడి

మనస్తాపంతో బాధితుడి ఆత్మహత్య

రామారెడ్డి (ఎల్లారెడ్డి): మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో ఓ వ్యక్తిని కొందరు తీవ్రంగా కొట్టడంతో మనస్తాపం చెందిన బాధితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. శుక్రవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో ఎర్ర పావని ఇంటి ఎదుట గ్రామానికి చెందిన ఎడ్ల బాలరాజు(75) పసుపు, కుంకుమ పెట్టాడు. దీనిని గమనించిన పావని తన భర్త నవీన్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులకు తెలిపింది. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు ఎర్రరాజు, ఎర్ర రాము, ఎర్ర నరసయ్య కలసి ఎడ్ల బాలరాజును చితక బాదారు. దీంతో మనస్తాపానికి గురైన బాలరాజు శనివారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ స్కూల్ రోడ్డు వద్ద పురుగు మందు తాగాడు. గమనించిన స్థానికులు 108లో బాలరాజును కామారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో బాలరాజు మృతి చెందాడు. మృతుడి భార్య బాల్‌రాజవ్వ ఫిర్యాదు మేరకు బాలరాజుపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రామారెడ్డి ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

మావోయిస్టుల తలలకు వెల

ఫొటోలతో పోస్టర్లు వేస్తున్న పోలీసులు



చర్ల: భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శనివారం పోలీసులు మావోయిస్టుల ఫొటోలతో కూడిన పోస్టర్లను వేయించారు. మావోయిస్టు పార్టీలోని తొమ్మిదిమంది నేతల ఫొటోలు, వారి గురించి సమాచారం ఇచ్చినా.. పట్టించినా రూ.4 లక్షలు మొదలు రూ.20 లక్షల వరకు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. 'నక్సలైట్ల వ్యవస్థను నిర్మూలిద్దాం- బంగారు భవితను నిర్మిద్దాం'శీర్షికతో ఈ పోస్టర్లను ముద్రించారు. ఇందులో కొయ్యాడ సాంబయ్య అలియాస్ గోపన్న అలియాస్ ఆజాద్ (రూ.20లక్షలు), గజేందర్ అలియాస్ మధు (రూ.8 లక్షలు), కురసం మంగు అలియాస్ భద్రు (రూ.8 లక్షలు), కుంజీ వీరయ్య అలియాస్ లచ్చన్న (రూ.8 లక్షలు), పొట్టం సంకి అలియాస్ అరుణ (రూ.4 లక్షలు), మంగ్తు (రూ.4 లక్షలు), దీపక్ (రూ.4 లక్షలు), చిలక (రూ.4 లక్షలు), వెట్టి దేవ అలియాస్ బాలు (రూ.4 లక్షలు) గురించి చెప్పిన వారికి నగదు బహుమతిని ఇస్తామంటూ ప్రకటించారు. మావోయిస్టు నేతల సమాచారం తెలిసినవారు సమీప పోలీస్ స్టేషన్లలో తెలియచేయాలని కోరారు.

మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నా..

హిమాయత్‌నగర్: మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నానని... ఇటీవల కాలంలో ఎప్పుడూ వాటి జోలికి పోలేదని నటుడు నవదీప్ తెలంగాణ స్టేట్ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) అధికారులకు తెలిపాడు. ఇటీవల హైదరాబాద్ మాదాపూర్‌లోని విఠల్‌నగర్ ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో డ్రగ్స్ వ్యవహారంలో మరోమారు నవదీప్ పేరు తెరపైకి రావడం, అతడు సైతం డ్రగ్స్ కేసులో నిందితుడిగా ఉన్నట్లు సీపీ, టీఎస్ఎన్ఏబీ డైరెక్టర్ సీవీ ఆనంద్ ప్రకటించిన నేపథ్యంలో టీఎస్ఎన్ఏబీ నుంచి నోటీసులు అందుకున్న హీరో నవదీప్ శనివారం ఉదయం 11 గంటలకు టీఎస్ఎన్ఏబీ కార్యాలయానికి విచారణ నిమిత్తం హాజరయ్యాడు. ఏసీపీ కె.నర్సింగరావుతో కలసి టీఎస్ఎన్ఏబీ (వెస్ట్) ఎస్పీ సునీతారెడ్డి నవదీప్‌ను దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించారు. విచారణ అనంతరం నవదీప్ మీడియాతో మాట్లాడుతూ నార్కోటిక్ బ్యూరో అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పానన్నాడు. మళ్లీ ఎప్పుడు పిలిచినా తాను వచ్చేందుకు సిద్ధమని తెలియజేశాడు.

ఈమధ్య కాలంలో మాదకద్రవ్యాలు తీసుకోలేదు

- డ్రగ్స్ తీసుకున్నట్లు రామ్‌చంద్ నా పేరు ఎందుకు చెప్పాడో తెలీదు
- తెలంగాణ నార్కోటిక్ బ్యూరో విచారణలో హీరో నవదీప్ వెల్లడి
- మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఆరోపణలపై దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన అధికారులు
- మొబైల్‌ఫోన్ స్వాధీనం, బ్యాంకు ఖాతా వివరాల సేకరణ
- ఈ నెలాఖరు లేదా వచ్చే నెల తొలి వారంలో మళ్లీ విచారణ!


నార్కోటిక్ ఆఫీస్ వద్ద నవదీప్

ఈమధ్య కాలంలో డ్రగ్స్ తీసుకోలేదు...
డ్రగ్స్ వ్యవహారంలో రామ్‌చంద్ అనే వ్యక్తిని టీఎస్ఎన్ఏబీ పోలీసులు విచారించగా తన పేరు చెప్పాడని... అతనిచ్చిన వాంగ్మూలం మేరకు నార్కోటిక్ పోలీసులు ప్రశ్నించారని హీరో నవదీప్ వివరించాడు. తాను మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నానే తప్ప ఇటీవల కాలంలో తీసుకోలేదన్నాడు. 15 ఏళ్లుగా పరిచయమున్న రామ్‌చంద్ ఏ కారణంతో తన పేరు చెప్పాడో తెలియదని పేర్కొన్నాడు. డ్రగ్ పెడ్లర్లు వెంకటరమణారెడ్డి, బాలాజీలతో ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలంటూ నార్కోటిక్ పోలీసులు ప్రశ్నించగా 2017 నాటి డ్రగ్స్ కేసు విషయం, ఆనాటి పెడ్లర్ల ద్వారా వారు పరిచయమయ్యారని అతను చెప్పినట్లు తెలిసింది. 2017లో ఎక్సైజ్ అధికారులు విచారణకు పిలిచినప్పుడు వారు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పానని నవదీప్ ఈ సందర్భంగా గుర్తుచేశాడు.

ఆ 81 మందిపై ఆరా...
హీరో నవదీప్ మొబైల్‌ను స్వాధీనం చేసుకున్న నార్కోటిక్ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రధానంగా 81 ఫోన్ నంబర్లపై పోలీసులు దృష్టి సారించారు. అందులో డ్రగ్ పెడ్లర్లు, వినియోగదారుల పేర్లు ఉన్నట్లు నార్కోటిక్ పోలీసులు అభిప్రాయానికి వచ్చారు. దీంతో వారి గురించి ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. నవదీప్‌కు చెందిన ఎస్‌బీఐ ఖాతాను పరిశీలిస్తున్న పోలీసులు... ఎవరెవరితో లావాదేవీలు జరిగాయనే కోణంలో విచారిస్తున్నారు. అదేవిధంగా అతని మొబైల్‌లోని స్నాప్‌చాట్, వాట్సాప్, టెలిగ్రామ్ చాట్‌లను పరిశీలిస్తున్నారు. డ్రగ్స్ కొనుగోలు, విక్రయాలు, అతను ఎవరెవరితో కలసి డ్రగ్స్ తీసుకున్నాడనే విషయాలన్నీ స్నాప్‌చాట్, టెలిగ్రామ్‌ల చాటింగ్‌లో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈ నెలాఖరు లేదా అక్టోబర్ మొదటి వారంలో నవదీప్‌ను విచారణ నిమిత్తం పిలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

భయం వేసి పారిపోయా..
డ్రగ్స్ తీసుకోకుంటే పారిపోవాల్సిన అవసరం ఏముందని ఎస్పీ సునీతారెడ్డి నవదీప్‌ను ప్రశ్నించగా మీడియాలో తాను డ్రగ్స్ తీసుకున్నట్లు పదేపదే వార్తలు రావడం వల్ల భయానికి గురయ్యానని హీరో నవదీప్ పేర్కొన్నట్లు తెలిసింది. మీడియా ఒత్తిడి వల్ల తనను నార్కోటిక్ బ్యూరో అరెస్టు చేసే అవకాశం ఉందని భావించి పారిపోయినట్లు విచారణలో అతను చెప్పాడని సమాచారం.

45 మందికి తరచూ ఫోన్లు..
డ్రగ్స్ వ్యవహారంలో హీరో నవదీప్‌ను విచారించాం. మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నానని చెప్పాడు. విచారణకు వచ్చే సమయంలో మొబైల్‌లోని డేటా అంతా తొలగించి.. తల్లికి చెందిన మొబైల్ ఫోన్‌తో వచ్చాడు. అతని మొబైల్ ఫోన్ గురించి ప్రశ్నించగా.. మరమ్మతుల్లో ఉందన్నాడు. దీనిపై క్రాస్ చెక్ చేయగా మొబైల్ షాప్ వ్యక్తి కూడా అదే సమాధానం ఇచ్చాడు. పాత, కొత్త మొబైల్‌తో పాటు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఇప్పటివరకు 81 లింకులను గుర్తించాం. వాటిలో ప్రధానంగా 45 మందికి నవదీప్ తరచూ ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు చేసేవాడు. వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం – ఎస్పీ సునీతారెడ్డి

స్వర్ణ రథంపై శ్రీనివాసుడు



తిరుమల: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శనివారం నాడు స్వర్ణరథోత్సవం వైభవంగా సాగింది. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి స్వర్ణరథంపై ఊరేగుతూ భక్తకోటికి సాక్షాత్కరించారు. సాయంత్రం 4–6 గంటల వరకు స్వర్ణరథోత్సవం అశేష భక్త జన గోవింద నామస్మరణల నడుమ వేడుకగా సాగింది. మంగళ వాయిద్యాలు, వేద పండితుల గోష్ఠి, జానపద కళా బృందాల సంగీత, గాన కచేరీల మధ్య ఉత్సవం ఆద్యంతం కనులపండువగా సాగింది. శ్రీవారి స్వర్ణరథం 32 అడుగుల ఎత్తు, 30 టన్నుల బరువు ఉంటుంది. అతిపెద్దదైన ఇటువంటి స్వర్ణరథం మన దేశంలో మరెక్కడా లేకపోవడం విశేషం. 74 కిలోల మేలిమి బంగారంతో 18 అంగుళాల మందంతో కూడిన 2,900 కిలోల రాగిపై 9 సార్లు తాపడం చేశారు. అంతకుముందు ఉదయం శ్రీరామచంద్రుని రూపంలో హనుమంతుడిని వాహనంగా మలుచుకుని శ్రీవారు ఊరేగారు. రాత్రి గజ వాహనంపై ఆసీనుడై రాజసంగా మాడ వీధుల్లో భక్తులను కనువిందు చేశారు.

చిట్టి బుర్రలు.. గట్టి ఆలోచనలు

- సాంకేతిక పరిజ్ఞానంతో రోబోల తయారీ
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన విద్యార్థుల ప్రతిభ


తయారుచేసిన రోబోలను ప్రదర్శించిన రాజవొమ్మంగి ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు

రాజవొమ్మంగి (అల్లూరి సీతారామరాజు): చిట్టి బుర్రల్లో ఆధునిక ఆలోచనలు మొలకెత్తాయి. స్పీడ్‌గా వెళ్తున్న ట్రైన్‌కు ట్రాక్‌పై ఏదైనా అడ్డంకి ఏర్పడితే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి సడన్‌గా ఆగిపోయే ఇంటెలిజెంట్ ట్రైన్ ఇంజిన్.. చిన్న బటన్ సహాయంతో నడిచేలా దివ్యాంగుల కోసం రూపొందించిన స్మార్ట్ వీల్ చైర్.. మనిషికి అవసరమైన వివిధ పనులు చేసి పెట్టే ఎనిమిది రకాల రోబోలు ఆవిష్కృతమయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభకు అద్దంపడుతున్నాయి. పలువురి అభినందనలు అందుకున్నాయి. కాగా, ఇటీవల ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో నిర్వహించిన రోబోటిక్ వర్క్‌షాప్‌లో మూడు రోజుల పాటు 7, 8, 9, పది తరగతుల విద్యార్థులు శిక్షణ పొందారు. అనంతరం వారు రూపొందించిన వివిధ రకాల రోబోలను శనివారం ప్రదర్శించారు. వీటిలో స్మార్ట్ వీల్ చైర్, స్మార్ట్ షాపింగ్ ట్రాలీ, కెమెరాతో పనిచేసే స్పై రోబో, సెర్వింగ్ (ఆహార పదార్థాలు వడ్డించే) రోబో, అగ్రికల్చర్‌కు సంబంధించి హార్వెస్టింగ్ రోబో, ఇంటెలిజెంట్ ట్రైన్ ఇంజన్ తదితర ఎనిమిది రకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

8 సెకన్లలో 2 భవనాల కూల్చివేత!

- మాదాపూర్ 'మైండ్‌స్పేస్'లో ఇంప్లోషన్ సాంకేతికతతో నేలమట్టం
- ధూళి, దుమ్ము నియంత్రణకు స్మోక్ గన్‌లు, వాటర్ జెట్‌ల వినియోగం
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన కూల్చివేత దృశ్యాలు




గచ్చిబౌలి: మాదాపూర్‌లోని ఐటీ కారిడార్‌లో ఉన్న కె రహేజా మైండ్ స్పేస్‌లో 18 ఏళ్ల నాటి రెండు ఐదంతస్తుల భవనాలను నియంత్రిత పద్ధతిలో క్షణాల్లో కూల్చేశారు. శనివారం ఐటీ సంస్థలకు సెలవు కావడంతో ఉదయం 8:30 గంటల సమయంలో పేలుడు పదార్థాలను వినియోగించి, పక్కనున్న భవనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కేవలం 6–8 సెకన్లలో వాటిని నేలమట్టం చేశారు. ఇందుకోసం ఇంప్లోషన్ (ఉన్న చోటే కుప్పకూలేలా చేయడం) సాంకేతికతను వినియోగించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఎడిఫిస్ ఇంజనీరింగ్, దక్షిణాఫ్రికాకు చెందిన జెట్ డెమోలిషన్ సంస్థలు ఈ కూల్చివేత పనులు చేపట్టాయి. కూల్చివేత వీడియోలు వైరల్‌గా మారాయి.

పర్యావరణహితంగా...
ఈ భవనాలను క్షణాల్లో నేలమట్టం చేసేందుకు పర్యావరణ అనుకూల విధానాన్ని అవలంబించారు. కూల్చివేత సమయంలో ఉత్పన్నమయ్యే అధిక శబ్దాన్ని తగ్గించడంతోపాటు పేలుడు పదార్థాలతో కూల్చిన సమయంలో వెలువడే ధూళి మేఘాలు ఎక్కువ దూరం వ్యాపించకుండా స్మోగ్ గన్‌లు, వాటర్ జెట్‌లను ఉపయోగించారు. చుట్టుపక్కల నిర్మాణాలు, భవనాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా జియో–టెక్స్‌టైల్ ఫ్యాబ్రిక్‌ను వినియోగించారు. ఇలాంటి వినూత్న ప్రయోగం రాష్ట్రంలో ఇదే మొదటిదని మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ ప్రతినిధులు పేర్కొన్నారు.

నాలుగేళ్లలో కొత్త భవనం...
మైండ్‌స్పేస్‌లోని 7, 8 నంబర్ భవనాలను రహేజా గ్రూపు 18 ఏళ్ల క్రితం సెల్లార్, జీ ప్లస్ 5 అంతస్తుల్లో నిర్మించింది. అయితే వాటి స్థానంలో అత్యాధునిక సాంకేతికతతో పర్యావరణహితమైన భవనాన్ని నిర్మించాలని నిర్ణయించి కూల్చివేత పనులు చేపట్టింది. భవనాలను కూల్చేందుకు టీఎస్ఐఐసీ, అగ్నిమాపక, పోలీసు విభాగాల నుంచి అనుమతి తీసుకున్నట్లు తెలిపింది. 2027 మూడో త్రైమాసికానికి 16 లక్షల చదరపు అడుగుల్లో నూతన భవనం అందుబాటులోకి వస్తుందని పేర్కొంది.



క్రీరా దోస.. మనలో చాలా మంది తిని ఉంటారు.. ఎంతుంటుంది.. మన చేతిలో పట్టేటట్లు ఉంటుంది. అదే ఇలా చేతితో పట్టుకునేటట్లు ఉంటే.. తినడానికి బదులు తిన్నగా గిన్నిస్ బుక్‌లోకి ఎక్కి కూర్చుంటుంది. విన్స్ అనే రైతు దీన్ని పండించారు. ఏకంగా 4 అడుగుల పొడవుతో 13.6 కిలోలుంది. బ్రిటన్‌లోని మాల్వెర్న్‌లో జరిగిన నేషనల్ జెయింట్ వెజిటబుల్ చాంపియన్‌షిప్‌లో దీన్ని ప్రదర్శిస్తే అందరూ నోరెళ్లబెట్టారు. భారీ కీరా దోస గత రికార్డు 10.4 కిలోలు ఉండగా.. ఇది ఆ రికార్డును బద్దలుకొట్టింది.

బెంగళూరు ఎకానమీ చైర్‌కార్ చార్జి రూ.1,600



ఎగ్జిక్యూటివ్ కోచ్ ధర రూ. 2,915

- నేడు వందేభారత్ రైలు ప్రారంభం
- రేపటి నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి..

సాక్షి, హైదరాబాద్: కాచిగూడ–యశ్వంతపూర్ (బెంగళూరు) వందేభారత్ రైలు (నం.20703) టికెట్ చార్జీలను దక్షిణ మధ్య రైల్వే శనివారం ప్రకటించింది. కాచిగూడ నుంచి యశ్వంతపూర్ స్టేషన్‌కు ఎకానమీ చైర్ కార్‌లో క్యాటరింగ్ రుసుముతో కలుపుకొని రూ.1,600గా నిర్ణయించారు. క్యాటరింగ్ చార్జీ లేకుండా సాధారణ ప్రయాణానికి రూ.1,255, ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ కోచ్‌లో ప్రయాణానికి క్యాటరింగ్ చార్జీతో కలుపుకొని రూ. 2,915గా, కేటరింగ్ చార్జీ లేకుండా 2,515గా నిర్ధారించారు. యశ్వంతపూర్ నుంచి కాచిగూడ (నం.20704)కు ఈ ధరల్లో స్వల్ప తేడా ఉంది. ఎకానమీ చైర్ కార్‌లో కేటరింగ్ చార్జీలతో కలిపి రూ.1,540, కేటరింగ్ చార్జీ లేకుండా రూ.1,255, ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ కోచ్‌లో కేటరింగ్ చార్జీతో కలిపి రూ.2,865, కేటరింగ్ చార్జీ లేకుండా రూ.2,515గా నిర్ణయించారు.

రైల్లో అల్పాహారం, లంచ్: ఉదయం 5.30 గంటలకు కాచిగూడలో ప్రారంభమయ్యే వందేభారత్ రైలు మధ్యాహ్నం 2 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. కేటరింగ్ చార్జీతో కలిపి టికెట్ బుక్ చేసుకున్నవారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం లంచ్‌ను రైల్లో అందిస్తారు. కేటరింగ్ రుసుము చెల్లించని వారికి అవి అందవు. ఇంటి నుంచి తెచ్చుకునే భోజనాన్ని రైల్లోకి అనుమతిస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ కొత్త వందేభారత్ రైలును ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఆదివారం సాధారణ ప్రయాణికులను అనుమతించరు. సోమవారం నుంచి సాధారణ ప్రయాణికులకు అందుబాటులో ఉండనుంది. ఆన్‌లైన్‌లో టికెట్ల బుకింగ్‌ను ఐఆర్‌సీటీసీ ప్రారంభించింది.

రాష్ట్రంలో 'సింటెక్స్' పెట్టుబడి రూ.350 కోట్లు

ఈనెల 28న శంకుస్థాపనకు కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: వెల్‌స్పన్ గ్రూపు కంపెనీల్లో భాగస్వామిగా ఉన్న 'సింటెక్స్' హైదరాబాద్‌లో రూ.350 కోట్ల పెట్టుబడితో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. వాటర్ ట్యాంకులు, ప్లాస్టిక్ పైపులు, ఆటో కాంపొనెంట్స్, ఇతర పరికరాలను తయారుచేసే ఈ యూనిట్ ద్వారా వేయి మందికి ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వెల్‌స్పన్ ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న చందన్‌వెల్లిలోనే సింటెక్స్ తయారీ యూనిట్ ఏర్పాటవుతుంది. ఈ నెల 28న జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీ రామారావుతో పాటు వెల్‌స్పన్ కంపెనీ చైర్మన్ బీకే గోయెంకా హాజరవుతారు. కాగా, ఇప్పటికే తెలంగాణలో భారీగా పెట్టుబడులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వెల్‌స్పన్ గ్రూప్ రాష్ట్రంలో మరింత విస్తరించనుండటం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో అందుబాటులోని మౌలిక వసతుల వలన అనేక నూతన పెట్టుబడులు రాష్ట్రానికి తరలివస్తున్నాయని కేటీఆర్ అన్నారు.

తెలంగాణ వర్సిటీ అధ్యాపకుల సమస్యల్ని పరిష్కరిస్తాం: వినోద్‌కుమార్

విద్యార్థుల్ని రాజకీయాలకు దూరంగా ఉంచడంలో కుట్ర దాగుంది



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న అధ్యాపకుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్‌యూటీఏ) 3వ కన్వెన్షన్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా 'తెలంగాణలో ఉన్నత విద్య– సమకాలీన సమస్యలు – సాధ్యమైన చర్యలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్సిటీ నిర్మాణాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. వివిధ భావజాలాలతో సంబంధం లేకుండా విద్యార్థులను రాజకీయ భాగస్వామ్యానికి దూరంగా ఉంచడంలో కుట్ర దాగుందని, దీని పర్యవసానాలు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ..పెండింగ్‌లో ఉన్న వర్సిటీ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని కోరారు.

రేపటి నుంచి ప్రపంచ పర్యాటక దినోత్సవాలు

సాక్షి, హైదరాబాద్: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25 నుంచి మూడు రోజులపాటు మాదాపూర్ శిల్పకళా వేదికలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాసగౌడ్ పేర్కొన్నారు. శనివారం టూరిజం ప్లాజా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాసయాద్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని శిల్పారామంతోపాటు అన్ని జిల్లాల కలెక్టరేట్‌లలో కూడా పర్యాటక దినోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇక ఆతిథ్యరంగానికి కృషి చేస్తున్న వివిధ సంస్థలు, వ్యక్తులకు 37 విభాగాలలో పురస్కారాలను కూడా ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

అవి డొల్ల కమిటీలేనా?

- బీజేపీ నాయకత్వానికి షాకిచ్చిన బూత్‌కమిటీల వ్యవహారం
- చాలా చోట్ల బూత్‌కమిటీ అధ్యక్షులే లేని వైనం
- కమిటీ సభ్యుల్లో చాలా మంది చురుకుగా లేరని పరిశీలనలో వెల్లడి
- బీజేపీ ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల పర్యటనల్లో బయట పడిన వాస్తవం
- అర్జంట్‌గా పరిస్థితిని చక్కదిద్దేందుకు సిద్ధమైన నాయకత్వం

సాక్షి, హైదరాబాద్: సంస్థాగతంగా పార్టీ పటిష్టతకు, ఎన్నికల్లో బూత్‌ల వారీగా పైచేయి సాధనకు పోలింగ్‌బూత్ కమిటీలే కీలకమని బీజేపీ గట్టిగా విశ్వసిస్తోంది. అయితే పార్టీకి పోలింగ్‌బూత్ కమిటీలే బలమనుకుంటే.. చాలా చోట్ల బూత్‌కమిటీ అధ్యక్షులే లేరని, కమిటీ సభ్యుల్లో చాలా మంది చురుకుగా పనిచేయడం లేదని ముఖ్యనేతల పరిశీలనలో వెల్లడైనట్లు తెలుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల 119 నియోజకవర్గాల్లో ఇతర రాష్ట్రాల బీజేపీ ఎమ్మెల్యేలు పర్యటించిన సందర్భంగా వారు రూపొందించిన నివేదికల్లోనూ ఇదే విషయం బయట పడిందని వెల్లడైంది. ఈ నివేదికలు, ఇతరత్రా అందిన సమాచారం మేరకు.. క్షేత్రస్థాయిలో పరిస్థితి, పోలింగ్ బూత్ కమిటీల తీరు గురించి క్రాస్ చెక్ చేసినపుడు కూడా ఇదే విషయం తేలడంతో పార్టీ ముఖ్యనేతలకు కలవరం మొదలైందని సమాచారం. బూత్ కమిటీల్లో చాలాచోట్ల పోలింగ్ బూత్ అధ్యక్షులే లేరని, ఈ జాబితాల్లో పేర్లు ఉన్న వారిలో చాలామంది ప్రస్తుతం చురుకుగా పనిచేయకపోవడం, పలుచోట్ల బూత్ కమిటీ సభ్యులు కూడా మొక్కుబడిగా పనిచేయడం, పార్టీలో లేనివారి పేర్లు కమిటీల్లో చోటుచేసుకోవడం వంటివి బయటపడడంతో అర్జంట్‌గా ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు నాయకత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది.



క్షేత్రస్థాయి పరిశీలనకు 450 మంది..
రాష్ట్రంలో బూత్‌కమిటీల నియామకానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, సంస్థాగత ఇన్‌చార్జి సునీల్ బన్సల్ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నట్టు సమాచారం. ఈ నెల 26 నుంచి 19 రోజులపాటు రాష్ట్రంలో మూడుచోట్ల నుంచి బస్సు (రథ)యాత్రలు ప్రారంభించి, అక్టోబర్ 14న హైదరాబాద్‌లో ముగింపు సందర్భంగా ప్రధాని మోదీని ఆహ్వానించి బహిరంగసభ నిర్వహించాలని ముఖ్యనేతలు నిర్ణయించారు. అయితే ఈ నిర్ణయం రద్దు చేసుకున్నారు. ఇదిలా ఉండగా పోలింగ్ బూత్‌కమిటీలు సరిగా లేకపోవడమే దీనికి కారణమని విశ్వసనీయ సమాచారం. బూత్ కమిటీలు సక్రమంగా లేకుండా బస్సు యాత్రలు ఎలా విజయవంతం అవుతాయని బన్సల్ రాష్ట్రనేతలను నిలదీసినట్టు తెలిసింది. దీనిని సీరియస్ తీసుకున్న బన్సల్.. ఈ నెల 26 నుంచి వచ్చేనెల 2 దాకా రెండేసి మండలాల చొప్పున పరిశీలించి నివేదికల సమర్పణకు 450 మందిని క్షేత్రస్థాయి పర్యటనలకు సిద్ధం చేసినట్టు పార్టీవర్గాల సమాచారం. వారికి అప్పగించిన మండలాలలో బూత్ కమిటీ అధ్యక్షుడు ఉన్నాడా, కమిటీలు ఉన్నాయా, శక్తి కేంద్ర ఇన్‌చార్జి ఉన్నాడా, మండల కమిటీ ఉందా, ఎంత మందితో ఉంది.. వంటి అంశాలను వారు లోతుగా పరిశీలించనున్నారు. రాష్ట్ర పార్టీ సిద్ధం చేసిన నమూనాకు అనుగుణంగా పోలింగ్‌బూత్ అధ్యక్షులు, కమిటీలపై వీరు నివేదికను ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జిలతో మాట్లాడిన బన్సల్.. రాజకీయ కార్యక్రమాలను తగ్గించి సంస్థాగత విషయాలపై దృష్టి పెట్టాలని ఆదేశించినట్టు తెలిసింది. చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని పక్షంలో పార్టీ మండలాధ్యక్షులను కూడా మార్చాలని, బూత్‌కమిటీలకు కొత్త అధ్యక్షులను నియమించాలని ఆయన సూచించినట్టు తెలిసింది.

40మంది ప్రాణాలకు తప్పిన ముప్పు

- వికారాబాద్ జిల్లా సుల్తాన్‌పూర్‌లో చెరువులోకి దూసుకెళ్లిన స్కూలు బస్సు
- భయాందోళనకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు


బస్సు నుంచి విద్యార్థులను బయటకు తీస్తున్న స్థానికులు

పరిగి: ఆటోను ఓవర్ టేక్ చేసే క్రమంలో అదుపు తప్పిన స్కూల్ బస్సు చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. పరిగిలోని న్యూబ్రిలియంట్ స్కూల్‌కు చెందిన బస్సు ఉదయం దోమ మండలం నుంచి విద్యార్థులను తీసుకొని స్కూల్‌కు బయలుదేరింది. స్కూల్ సమీపంలో ఓ ఆటోను దాటేసే క్రమంలో బస్సు ఎక్సల్ రాడ్డు విరిగిపోవడంతో అదుపుతప్పింది. బస్సు రోడ్డు పక్కకు దూసుకెళ్లడంతో దాని ముందు భాగం చెరువులో వాలిపోయింది. వెనకభాగం సైడ్‌బెర్మ్‌కు ఆనడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ సమయంలో బస్సులో 40 మంది విద్యార్థులున్నారు. బస్సు మరో మీటర్ దూరం ముందుకు వెళ్లి ఉంటే ఒక్కరి ప్రాణాలు కూడా దక్కేవి కావని తల్లిదండ్రులు వాపోయారు. బస్సు ఆగిపోయిన కొద్ది దూరంలోనే చెరువులోతు సుమారు 25 నుంచి 30 అడుగుల వరకు ఉంటుందని తెలిపారు. ఫిట్‌నెస్ లేని వాహనాలతో ఎవరి ప్రాణాలు తీస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు క్రేన్ సాయంతో బస్సును బయటకు తీశారు. ఈ విషయమై ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

బీజేపీ తరపున పోటీకి అవకాశం ఇవ్వండి

సాక్షి, న్యూఢిల్లీ: త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు తమకు అవకాశం ఇవ్వాలని బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం సాయిప్రసాద్ కోరారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో భారతీయ జనతా యువమోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తేజస్వీ సూర్యను కలిసిన సాయిప్రసాద్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో దీటుగా ఎదుర్కొంటున్న బీజేవైఎం నేతలను గుర్తించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అందులో భాగంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసేందుకు సామర్థ్యం ఉన్న కొందరు బీజేవైఎం నేతలకైనా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

'ప్లాస్టిక్ అడవి'లో ఏనుగులు

ఎటు చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారం మధ్య ఏనుగుల గుంపు కనిపిస్తోందా? అంతటి కలుషిత, ప్రమాదకర పదార్థాల మధ్య ఆ ఏనుగులు ఆహారాన్ని వెతుక్కుంటున్నాయి. అభివృద్ధితోపాటు వస్తున్న కాలుష్య ప్రమాదానికి ఇదో సంకేతమని పర్యావరణ నిపుణులు అంటున్నారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తీసుకెళ్లి అడవుల సమీపంలో డంపింగ్ చేస్తుండటం కేవలం పర్యావరణానికి మాత్రమేకాదు వన్య ప్రాణులకు ఎంతో చేటు చేస్తున్న దారుణ పరిస్థితిని ఇది కళ్లకు కడుతోంది. శ్రీలంకలోని తూర్పు ప్రావిన్స్‌లో లలిత్ ఏకనాయకే అనే ఫొటోగ్రాఫర్ ఈ చిత్రాన్ని తీశారు. నేచర్ ఇన్‌ఫోకస్ సంస్థ ఇచ్చే ఫొటోగ్రఫీ అవార్డుల్లో 'కన్సర్వేషన్ ఫోకస్' విభాగంలో ఇది ఉత్తమ చిత్రంగా నిలిచింది.

–సాక్షి సెంట్రల్ డెస్క్



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.